WWW.SAKSHYAM.COM

ప్రజాహితమే మా అభిమతం

# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

Telangana

హైదరాబాద్
గురువారం, 13 ఫిబ్రవరి 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 33
పేజీలు: 08 | వెల: రూ.2:00




## మాఘపూర్ణిమతో కుంభమేళాకు పోటెత్తిన భక్తులు

**కోటిన్నరకు పైగా భక్తులు వచ్చినట్లు వెల్లడ**

ప్రయాగ్‌రాజ్,ఫిబ్రవరి12(సాక్ష్యం): ప్రయాగ్‌రాజ్‌లో ఆధ్యాత్మిక వేడుక మహా కుంభమేళా కన్నుల పండువగా కొనసాగుతోంది. దేశ, విదేశాల నుంచి ప్రతిరోజూ లక్షలాది మంది భక్తులు తరలివస్తున్నారు.

మిగతా 2 లో..



## కోళ్ల బర్డ్‌ఫ్లూపై అధికారుల అలర్టు

**చికెన్ తక్కువగా తినాలని సూచనలు**

**ఆంధ్రప్రదేశ్ నుంచి వచ్చే వాహనాల తనిఖీలు**

హైదరాబాద్,ఫిబ్రవరి12(సాక్ష్యం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కోళ్ళకు బర్డ్ ఫ్లూ వ్యాధి సోకి మరణిస్తుండటంతో తెలంగాణ అధికారులు అలెర్ట్ అయ్యారు. తెలంగాణా ప్రజలు చికెన్ తక్కువగా తినాలని,

మిగతా 2 లో..

## భారత్‌కు శాశ్వత సభ్యత్వం ఇవ్వాల్సిందే

**భద్రతామండలిలో సభ్యత్వంపై ఫ్రాన్స్!**

- శాశ్వత సభ్యత్వంపై భారత్‌కు ఫ్రాన్స్ మద్దతు
- వాణిజ్య, పెట్టుబడి భాగస్వామ్యాన్ని పెంచుకుంటాం
- భారత ప్రధానమంత్రి మోదీ, ఫ్రాన్స్ అధ్యక్షుడు వెల్లడి
- అంతర్జాతీయ వేదికల్లో కలిసికట్టుగా ముందుకు..
- ఫ్రాన్స్‌లో యుద్ధవీరులకు మోడీ నివాళి
- మార్సెయిల్‌లో భారత కాన్సులేట్ కార్యాలయం ప్రారంభం

న్యూఢిల్లీ,ఫిబ్రవరి12(సాక్ష్యం): ఇరుదేశాల మధ్య వాణిజ్య, పెట్టుబడి భాగస్వామ్యాన్ని పెంచుకోవాలని భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమాన్యుయేల్ మక్రాన్ నిర్ణయించారు. ఇండో–పసిఫిక్ సహా వివిధ అంతర్జాతీయ వేదికల్లో కలిసికట్టుగా ముందుకు సాగాలనే అవగాహనకు వచ్చారు. మోదీ, మెక్రాన్ కలిసి రాజధాని పారిస్ నుంచి మార్సెయిల్ నగరానికి ఫ్రాన్స్ అధ్యక్షుడి ప్రత్యేక విమానంలో వెళ్లారు. మార్సెయిల్ నగరానికి ఈ ఇద్దరు నేతలు చేరుకున్న అనంతరం భారత్, ఫ్రాన్స్ విదేశాంగ శాఖల ప్రతినిధుల మధ్య చర్చలు జరిగాయి. అనంతరం మోదీ, మెక్రాన్ సమావేశమై ద్వైపాక్షిక అంశాలపై చర్చించారు. వారిద్దరు కలిసి మార్సెయిల్‌లో భారత కాన్సులేట్‌ను ప్రారంభించారు. 'భారత్ – మిడిల్ ఈస్ట్ – ఐరోపా కారిడార్ ప్రాజెక్టును అమలు చేయించాలని నిర్ణయించారు. మధ్యధరా

మిగతా 2 లో..



# శాస్త్రీయంగానే తెలంగాణ కులగణన

**సర్వేలో పాల్గొనని వారి కోసం మరో అవకాశం**

- 16నుంచి 28 వరకు మరోసారి సర్వే
- ఎన్యూమరేటర్లకు సమాచారం ఇవ్వాలి
- 42శాతం బీసీ రిజర్వేషన్ కోసం కేబినేట్ తీర్మానం
- చట్టబద్ధత కోసం కులగణన బిల్లు కేంద్రానికి పంపుతాం

**మీడియాకు వివరించిన డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క**

హైదరాబాద్,ఫిబ్రవరి12(సాక్ష్యం) తెలంగాణలో కులగణన సర్వే శాస్త్రీయంగా జరిగిందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. వివిధ కారణాల వల్ల కులగణన సర్వేలో పాల్గొనని వారి కోసం మరో అవకాశం కల్పిస్తున్నట్టు చెప్పారు. ఈనెల 16 నుంచి 28 వరకు సర్వే సిబ్బందికి వివరాలు అందజేయాలని సూచించారు. రాష్ట్ర జనాభా లెక్కల్లోకి వచ్చే విధంగా అందరూ చూసుకోవాలని కోరారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన

2 లో

మిగతా 2 లో..



బంజారాల ఆరాధ్యదైవం మహావీర్ సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా ఈ నెల 15 న నిర్వహించే ఉత్సవాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ఆహ్వానించారు. మంత్రి ధనసరి సీతక్క , గిరిజన సంఘాల ముఖ్య నాయకులు ముఖ్యమంత్రి ని కలిసి ఆహ్వానం అందించగా, ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి , పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఉన్నారు.

## స్థానిక ఎన్నికలు మరింత ఆలస్యం

- న్యాయపరమైన చిక్కులు రాకుండా చర్యలు
- రిజర్వేషన్లపై ప్రభుత్వం మల్లగుల్లాలు
- అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష
- మిగిలిన వారి కోసం మరోమారు కులగణనన



## తెలంగాణ కుంభమేళ మినీ మేడారం జాతర ప్రారంభం

- హాజరుకానున్న 20 లక్షల మంది భక్తులు
- నాలుగు రోజులపాటు మినీ మేడారం జాతర నిర్వహణ
- పొలిమేర దేవతలకు పూజలు
- ఉపవాస జాగరణ గుడి మిలిగే పండుగ తొ ప్రారంభమైన మినీ మేడారం జాతర
- ప్రత్యేక బస్సులు ఏర్పాటు
- 1000 మంది పోలీసులతో ప్రతిష్ట భద్రత ఏర్పాటు
- ఐలాపూర్ లో సారలమ్మ జాతర ఉత్సవాలు

ములుగు ప్రతినిధి ఫిబ్రవరి 12 (సాక్ష్యం) : ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో సమ్మక్క సారలమ్మ ల మినీ జాతర నేడు మండ మెలిగ పండుగను ఆదివాసీలు వారి సాంప్రదాయాలతో ఘనంగా జరుపుకున్నారు.మేడారంలోని సమ్మక్క పూజా సామాగ్రి బద్ర పరిచే గుడిని, పూజా సామాగ్రిని శుద్ధి చేసి ఆడపడుచులు ఉపవాసాలు ఆచరించి గుడిని ముగ్గులతో అలంకరించారు. అనంతరం రహస్య పూజలు నిర్వహించి పూజారులంతా వనదేవతల6 గద్దెలను దర్శించుకుంటారు.

నేటి నుండి నాలుగు రోజుల పాటు కొనసాగే వనదేవతల జాతరకు సుదూర ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై చీర, సారె, నిలువెత్తు బెల్లంతో మొక్కులు చెల్లించి వనబోజనలు చేసి తిరుగు ప్రయాణం అవుతారు.ఉమ్మడి వరంగల్ జిల్లాలోని మేడారం లో జరిగే

మిగతా 3 లో..

## వారంలో పోస్టింగులు!

- 2008 డీఎస్సీ అభ్యర్థులకు కొలువులు
- ఎస్‌జీటీలుగా రెండు, మూడు రోజుల్లో నియామకం
- నెలకు రూ.31,030 చొప్పున చెల్లించనున్న సర్కారు

హైదరాబాద్,ఫిబ్రవరి12(సాక్ష్యం): తెలంగాణ రాష్ట్రంలో ఉన్న డీఎస్సీ 2008లో నష్టపోయిన బాధితులకు మరోవారంలో కొలువులు దక్కనున్నాయి. గతంలోనే ఈ మేరకు ప్రకటన ఇచ్చనప్పటికీ దానిని రేవంత్ సర్కార్ నిలబెట్టుకోలేదు. దీంతో మరోమారు డీఎస్సీ బాధితులకు న్యాయం చేసేందుకు ప్రభుత్వం ముందుకొచ్చింది. అయితే ఈసారైనా ప్రభుత్వం మాటమీద నిలబడుతుందో.. లేదో.. అన్నది వేచిచూడాల్సిందే. అసలు సంగతేమంటే.. డీఎస్సీ-2008లో నష్టపోయిన మొత్తం 1399 మంది అభ్యర్థులకు విద్యాశాఖ వారం రోజుల్లో కాంట్రాక్టు విధానంలో ఉపాధ్యాయ ఉద్యోగాలు ఇవ్వనున్నట్లు ప్రకటించింది. వారందరినీ సెకండరీ గ్రేడ్ టీచర్లు (ఎస్‌జీటీ)లుగా నియమిస్తూ ఒకట్రెండు రోజుల్లో ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయనుంది. ఉమ్మడి ఏపీలో అప్పట్లో చివరి నిమిషంలో

మిగతా 3 లో..

దేశ సర్వోన్నత న్యాయస్థానం సంచలన వ్యాఖ్యలు చేసింది. ఎన్నికల్లో ఉచిత హామీలు ఇవ్వడంపై సుప్రీంకోర్టు తప్పుబట్టింది. పట్టణాల్లో నివసించే ప్రజలకు ఆశ్రయం కల్పించాలని పేర్కొంది. దీనిపై దాఖలైన పిటిషన్ పై బుధవారం సుప్రీం కోర్టు విచారణ జరిపింది. విచారణ సందర్భంగా జస్టిస్ అగస్టీన్ జార్జ్, జస్టిస్ బీఆర్ గవాయి లతో కూడిన ధర్మాసనం తీవ్ర వ్యాఖ్యలు చేసింది. ఫ్రీగా అకౌంట్లలో డబ్బులు, ఉచిత రేషన్ అందజేస్తే ప్రజలు పని చేయడనాకి ఇష్టం చూపరని ధర్మాసనం హెచ్చరించింది. రాజకీయ నాయకులు, పార్టీలు ఉచిత వాగ్ధానాలు అమలు చేయడం వల్ల ఏ పని చేయకుండానే ఆహారం, డబ్బు సంపాదిస్తున్నారని పేర్కొంది. ఈ ఉచితాలు అమలు చేయడంతో ప్రజలను సమాజంలో ప్రధాన స్రవంతిలో కలపకుండా పరాన్న జీవులులగా మారుస్తున్నారని జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టీన్ జార్జ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## సోమరులను తయారు చేస్తున్న ఉచిత పథకాలు

**కష్టపడకుండానే డబ్బులు వస్తే.. పనిచేస్తారా?**

**రాజకీయ పార్టీల ఉచిత హామీలపై సుప్రీం వ్యాఖ్యలు**

న్యూఢిల్లీ,ఫిబ్రవరి12(సాక్ష్యం): ఉచిత పథకాలతో ప్రజల్లో కష్టపడే తత్వం పోతోందని, వారు పనులకు దూరంగా ఉంటున్నారని, రాజకీయ పార్టీల ఉచిత పథకాలను ఉద్దేశిస్తూ సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఎన్నికల సమయంలో ఆయా రాజకీయ పార్టీలు ఉచితాలను ప్రకటించే పద్ధతి మంచి కాదని వ్యాఖ్యానించింది. పట్టణ ప్రాంతాల్లో

మిగతా 2 లో..



## కనీస డబ్బు కూడా లేని వాళ్లకే కారుణ్య నియామకాలు

- కుటుంబ పోషణ కష్టమనుకునే వాళ్లకే ఈ ఉద్యోగాలు
- కారుణ్య నియామకాలపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి12(సాక్ష్యం): కారుణ్య నియామకాలపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఉద్యోగం లేకపోతే కుటుంబం గడవడం కష్టమనుకునే వాళ్లకే కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగాలు ఇవ్వాలని వ్యాఖ్యానించింది. అవసరాలకు కనీస డబ్బు కూడా లేని వాళ్లకే ఈ ఉద్యోగాలు ఇవ్వాలని తెలిపింది. అంతేకానీ..

మిగతా 3 లో..

## నోటాను కల్పిత అభ్యర్థిగా ప్రతిపాదించిన ఈసీ

- తీవ్రంగా వ్యతిరేకించిన రాజకీయ పార్టీలు
- ఏకగ్రీవాల పేరుతో దందాలను అరికట్టాలన్న ఈసీ
- రాజకీయ పార్టీలతో భేటీలో కుదరని ఏకాభిప్రాయం
- పోలింగ్ డేటా అత్యంత భద్రం
- ఎక్కడా పొరపాట్లు లేవు: రాజీవ్ కుమార్

హైదరాబాద్,ఫిబ్రవరి12(సాక్ష్యం): స్థానిక సంస్థల ఎన్నికల్లో నోటాను కల్పిత అభ్యర్థిగా పెట్టాలా వద్ద అనే అంశం రాజకీయ పార్టీల్లో మిశ్రమ స్పందన వ్యక్తం అయింది. కాంగ్రెస్ పార్టీ ఈ పద్ధతిని వ్యతిరేకించగా బిఆర్ఎస్ పార్టీ స్వాగతించింది. బీజేపీ

మిగతా 2 లో..

# స్థానిక సంస్థలకు రేవంత్ కసరత్తు

**సీనియర్లకు కట్టబెట్టేందుకు ప్రాధాన్యం**

## వీహెచ్‌కు కీలక పదవి..?

సీఎం రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో మొదటి నుంచి ఉన్న సీనియర్లకు గౌరవం ఇస్తూనే తగిన పదవులు కట్టబెట్టేందుకు కసరత్తు చేస్తున్నారు. అందున స్థానిక సంస్థల ఎన్నికలు కూడా సమీపిస్తున్నందున సీనియర్లతో కలిసి ప్రయాణం చేసేందుకు సిద్ధమవుతున్నారు. అందుకే మంత్రివర్గ విస్తరణ.. నామినేటెడ్ పోస్టుల పైన కాంగ్రెస్ అధి నాయకత్వం ఆచి తూచి వ్యవహరిస్తోంది.



హైదరాబాద్,ఫిబ్రవరి12(సాక్ష్యం): ఈ నెలాఖరులో తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. పార్టీలో సీనియర్లకు ప్రాధాన్యత పైన రాహుల్ గాంధీ ఇప్పటికే సీఎం రేవంత్‌కు స్పష్టత ఇచ్చినట్లు తెలుస్తోంది. అందులో భాగంగా వీహెచ్ కు కీలక పదవి ప్రకటనకు ముఖ్యమంత్రి సిద్దం అవుతున్నట్లు సమాచారం. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 14 నెలలు పూర్తయింది. పార్టీ సీనియర్లు ఇంకా కొందరికి ప్రాధాన్యత దక్కటం లేదు. ఈ అంశం పైన ఢిల్లీకి లేఖలు వెళ్లాయి. దీంతో, రాహుల్‌గాంధీ పార్టీ సీనియర్లకు తగిన గుర్తింపు ఇవ్వాలని రేవంత్ కు స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. అందులో భాగంగా వారికి పదవుల పైన రేవంత్ కసరత్తు చేస్తున్నారు. పార్టీ సీనియర్ నేత వీహెచ్ కు

మిగతా 2 లో..

## వనపర్తి జిల్లాకు ఐటి టవర్ మంజూరు

హైదరాబాద్,ఫిబ్రవరి12(సాక్ష్యం): వనపర్తి జిల్లాకు ఐటి టవర్ మంజూరు అయిందని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డి తెలిపారు. బుధవారం బిఆర్ అంబేద్కర్ సచివాలయ మీడియా సెంటర్‌లో విలేకరుల సమావేశంలో జి. చిన్నారెడ్డి ఐ.టి టవర్ మంజూరు అంశాలను వెల్లడించారు. వనపర్తి లో ఐటీ టవర్ నిర్మాణం కోసం రూ 22 కోట్లు విడుదల చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ ఐ టీ శాఖ ఉత్తర్వులు జారీ చేసిందని చిన్నారెడ్డి తెలిపారు. వనపర్తి పట్టణ శివారులోని నాగవరం గ్రామంలోని రెండు ఎకరాల స్థలంలో

మిగతా 3 లో..

## ఇమ్మిగ్రేషన్ అండ్ ఫారినర్స్ బిల్లుకు కేబినెట్ ఆమోద ముద్ర

**వలసవాద చట్టాల స్థానంలో కొత్త చట్టం!**

న్యూఢిల్లీ,ఫిబ్రవరి12(సాక్ష్యం): భారత్‌లో ఇప్పటికీ బ్రిటీష్ కాలం నాటి ఇమ్మిగ్రేషన్ చట్టాలు అమల్లో ఉన్నాయి. వాటిలోని లోపాలు దేశ భద్రతకు ముప్పుగా మారుతున్నాయి. గత కొన్నాళ్లుగా దేశంలోకి అక్రమ వలసలు పెరిగిపోతున్నాయి. జార్ఖండ్, వెస్ట్ బెంగాల్ వంటి రాష్ట్రాల్లోకి బంగ్లాదేశీయులు అక్రమంగా వలస వస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం గుర్తించింది.

మిగతా 2 లో..

# సంపాదకీయం

## కులాల కుంపట్లో చలికాచుకుంటున్న రాజకీయ పార్టీలు !

ఏరోజుకు ఏది అవసరమో అది మాట్లాడడం..ఆయా వర్గాలను ఆకట్టుకునేలా చెప్పడం రాజకీయ పార్టీలకు షరా మామూలు అయ్యింది. దేశంలో బడుగు,బలహీన వర్గాలతో పాటు, నిమ్న వర్గాలను దువ్వడంలో రాజకీయ పార్టీలు ఆరితేరాయి. తాజాగా ఇప్పుడు ఎస్సీవర్గీకరణ, బిసి కులగణన వ్యవహారం నడుస్తోంది. ఈ రెండు వర్గాలను ఆకట్టుకునేందుకు ఆయా పార్టీలు జెండాలెత్తుకున్నాయి. తామే వారికి రక్షణ కవచమని, వారి అభ్యున్నతే తమ రాజకీయం అని చెబుతున్నాయి. తెలంగాణలో బిసి కులగణన సరిగా జరగలేదని బిజెపి, బిఆర్ఎస్ వాదిస్తున్నాయి. పక్కా ప్రణాళికతో చేపట్టామని కాంగ్రెస్ చెబుతోంది. ఎవరు కరెక్ట్..ఎవరు రాంగ్ అన్నది ఆయా వర్గాల ప్రజలు విశ్లేషించుకుంటున్నారు. నిజానికి ఏ పార్టీ కూడా ఈ కులాలకు పెద్దపీట వేయడంలేదు. కాంగ్రెస్ అధ్యక్షుడుగా దళితుడైన మల్లికార్జున ఖర్గే ఎన్నికైనా అది పేరుకు మాత్రమే. పెత్తనం, వ్యవహారమంతా రాహుల్, సోనియా, ప్రియాంకల గుప్పిట్లో ఉంది. అదో కుటుంబ పార్టీగా మారింది. బిఆర్ఎస్‌లో అయితే పక్కా కుటుంబ పార్టీయే. టిడిపి కూడా మరీ కుటుంబ పార్టీ అనక తప్పదు. వీరంతా ఇప్పుడు కులాల ఉద్దరణకు వీరతాళ్లు వేసుకున్నారు. బిసిలపై కాంగ్రెస్‌కు ప్రేమలేదని, వారిని మోసం చేశారని తెలంగాణలో బిజెపి, బిఆర్ఎస్‌లు అంటున్నాయి. అందుకే ఇప్పుడు బిజెపి కూడా బిసి అధ్యక్షుడిని చేస్తుందన్న ప్రచారం ఉంది. కాంగ్రెస్ ఇప్పటికే బిసిని అధ్యక్షుడిగా చేసేసింది. బిఆర్ఎస్‌లో ఆ ఛాన్స్ లేదు. అక్కడ వెలమదొరలు తప్ప మరొకరికి ఛాన్స్ లేదు. టిడిపిలో చంద్రబాబు కుటుంబం తప్ప మరొకరికి ఛాన్స్ లేదు. ఇలా పార్టీల్లోనే న్యాయంచేయలేని వారు ఎస్సీ, బిసిలకు న్యాయం చేస్తామంటే నమ్మడం ఎలా అన్నదే సమస్య. దేశంలో రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, కార్మిక సమాఖ్యలు అన్నీ అగ్రవర్ణాల నాయకత్వంలోనే నడుస్తున్నాయి. కమ్యూనిస్టుల్లో కూడా అగ్రకులాలదే పెత్తనం అని వేరుగా చెప్పనక్కరలేదు. తమ గుప్పిట్లో అధికారం ఉండాలి...కానీ తము మాత్రం కింది కులాల వారికి అండగా ఉన్నామని చెప్పుకోవాలన్న తలబిరుసుతనంతో ఆయా పార్టీల నేతలు ఉన్నారు. అందుకే పార్టీ నాయకత్వ మైనా, అధికార పెద్దరికమైనా చేజారిపోకుండా జాగ్రత్త పడుతూనే ఉంటారు. ఇప్పటికీ తక్కువ కులాల్లో జాతి వివక్ష కొనసాగుతోంది. దీనిని తొలగించి వారిని సమాజాంలో అందరితో సమానంగా చేయడానికి ప్రయత్నాలు సాగడం లేదు. అంతెందుకు కులవ్యవస్థ నిర్మూలనకు ఎవ్వరూ పోరాడడం లేదు. కులాల పేరు చెప్పి రాజకీయ పబ్బం గడుపుకునేందుకు అలవాటు పడ్డ వీరు కలుఆలను సజీవంగా కొనసాగించేలా చేస్తున్నారు. బడుగువర్గాల, శ్రమజీవుల ప్రతినిధులమని చెప్పుకొనే పార్టీల్లో కూడా ఈ జాడ్యం కొనసాగడం దారుణం. మరోవైపు అగ్రకుల అధిపత్యానికి విరుద్ధంగా..పాలనలో తమ వాటా, భాగస్వామ్యం కోసం దేశం లోని బిసిలు, దళితులు గట్టిగా పోరాడలేక పోతున్నాయి. కాన్షీరామ్ బిఎస్పి స్థాపించి సంచలనం సృష్టించినా, అధికార యావలో ఆ పార్టీ కొట్టుకుపోయింది. అంతెందుకు తెలంగాణలో దళిత ఉద్దరణ అంటూ బయలుదేరి బిఎస్పిలో చేరిన ఐపిఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కూడా అధికార యావలో బిఆర్ఎస్‌లో చేరారు. బిఆర్ఎస్ పాలనకు వ్యతిరేకంగా గళం విప్పిన ఆయన చివరకు అదేపార్టీ చంకనెక్కారు. అంటే ఏదో ఒక డబ్బున్న పార్టీలో చేరితే తప్ప మనుగడ లేదని ఆయన గుర్తించివుంటారు. నిజానికి బిసిలు సమగ్ర కులగణన కోరుతున్నారు. మాదిగలు ఎస్సి రిజర్వేషన్లలో తమ వాటా తేల్చమంటున్నారు. తాజాగా ఎబిసిడి వర్గీకరణ జరగాలని మందకృష్ణమాదిగ కోరుతున్నారు. వీరి డిమాండ్లు క్రమంగా రాజకీయ ప్రాధాన్యతను పొందాయి. గత పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీలు వీటి ప్రస్తావన తేక తప్పలేదు. తాజాగా ఇప్పుడు పంచాయితీ ఎన్నికలు రావడంతో అన్నిరాజకీయ పార్టీలు బిసిలకు తామే ప్రతినిధులం అన్నట్లుగా బయలుదేరాయి. తొమ్మిదన్నరేళ్లు అన్ని వర్గాలను అణగదొక్కి, తెలంగాణ పేరు చెప్పి దోచకున్న బిఆర్ఎస్ నేతలుకూడా బిసిలపట్ల ఎక్కడ లేని ప్రేమను ఒలకబోస్తున్నారు. కాంగ్రెస్ పార్టీని కేంద్రంలో గెలిపిస్తే దేశంలో బిసిల కులగణన చేపడతామని రాహుల్ గాంధీ చెబుతూ వచ్చారు. ఎస్సి రిజర్వేషన్లలో మాదిగలకు న్యాయం చేస్తామని భరోసా ఇస్తూ ప్రధాని మోడీ ఎన్నికల ప్రచార వేదికపై మందకృష్ణ మాదిగ కన్నీళ్లు తుడిచారు. నిజం ఏమిటంటే ఈ రెండు సమస్యలు రాజకీయ క్షేత్రంలో పావులుగా వాడుకోవడానికి అన్ని పార్టీలకు ఉపయోగపడుతున్నాయి. ఏ ప్రధాన రాజకీయ పార్టీకి వీరి డిమాండ్ల పట్ల చిత్తశుద్ధి లేదనడంలో సందేహం లేదు. తమ రాజకీయ నిచ్చెనను ఎక్కడానికి వీరు మెట్లుగా ఉపయోగపడతారు కాబట్టి వారి గురించి మాట్లాడుతున్నారు. వారి సమస్యలను అధ్యయనం చేసి, వారి ఆకాంక్షలను నెరవేర్చి ఆయా వర్గాల అభ్యున్నతికి పాటుపడాలన్న ఆసక్తి ఏ రాజకీయపార్టీకి లేదనే చెప్పాలి. పైగా వారిని ఎదగకుండా చేసి, ఉన్నచోటనే ఉంచి అవసరానుగుణంగా వాడుకోవాలన్న రాజకీయ దురుద్దేశం కూడా ఆయా పార్టీ నేతలకుంది. దేశంలోని బిసిలు, మాదిగలు కోరుకుంటున్న విధంగా విధాన కల్పన చేయాలనీ ఏ ప్రభుత్వానికి లేదు. కింది కులాలు ఎదిగి తమ పీఠాలు కదిలించకుండా సకల జాగ్రత్తలు ఆ నాయకులు తీసుకుంటారు. నిజానికి దేశం అభివృద్దిలో పయనించాలంటే పేద, ధనిక వర్గాలను గుర్తించి వారికి పథకాలు అందచేయాలి. దళిత,బిసి వర్గాలను గుర్తించి వారి ఆర్థిక స్థోమత ఆధారంగా పతకాలు రచించాలి. విద్య,ఉద్యోగ రంగాల్లో వారికి ప్రాధాన్యం ఇవ్వాలి. రాజకీయంగా వారిని భాగస్వాముల ను చేయాలి. కులనిర్మూలన చేసి భారతజాతిని ఏకంచేయాలి. అలాచేసే ధైర్యం ఉందా అన్నది చెప్పాలి. కులాల కుంపట్లు రాజేసి రాజకీయ లబ్ది పొందే రాజకీయ స్వార్థ పరుల పట్ల ఆయా కులాల వారు జాగ్రత్తగా ఉండడం ఎప్పటికీ అవసరం.

## నోటాను కల్పిత అభ్యర్థిగా ప్రతిపాదించిన ఈసీ

మొదటిపేజీ తరువాయి..

మాత్రం రాష్ట్ర ఎన్నికల సంఘంకి ఆ అధికారం లేదని.. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉందని చెప్పింది. సిపిఎం నోటా ఉండాలని.. కానీ అభ్యర్థిగా గుర్తించొద్దని స్పష్టం చేసింది. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ లతో రాష్ట్ర ఎన్నికల సంఘం భేటీ అయింది. ట్రయల్ ప్రాతిపదికన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో నోటా ను కూడా ఒక కల్పిత అభ్యర్థిగా పెట్టాల వద్దా అనే అంశం రాజకీయ పార్టీ ల అభిప్రాయం తీసుకుంది. రాజకీయ పార్టీ ల ముందు రాష్ట్ర ఎన్నికల కమిషన్ ప్రతిపాదనలు పెట్టింది. ఎన్నికల ఫలితాలను ప్రకటించేటప్పుడు నోటాను 'కల్పిత ఎన్నికల అభ్యర్థి'గా పరిగణించడం, పోటీ చేస్తున్న అభ్యర్థి , 'కల్పిత ఎన్నికల అభ్యర్థి' అంటే నోటా అత్యధిక సంఖ్యలో సమాన ఓట్లను పొందినట్లయితే, పోటీ చేస్తున్న అభ్యర్థి ఎన్నికైనట్లు ప్రకటించడం. ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులందరూ వ్యక్తిగతంగా 'కల్పిత ఎన్నికల అభ్యర్థి' అంటే నోటా కంటే తక్కువ ఓట్లు పొందినట్లయితే, పోటీ చేస్తున్న అభ్యర్థులలో ఎవరూ ఎన్నికైనట్లు ప్రకటించబడరు. ఎవరు ఎన్నిక కానట్లు అయితే, ఆ స్థానానికి తిరిగి ఎన్నిక నిర్వహించబడుతుంది. నోటా కంటే తక్కువ ఓట్లు పొందిన పోటీ చేస్తున్న అభ్యర్థులందరూ తిరిగి ఎన్నికల్లో పోటీ చేయడానికి అర్హులు కారు? తిరిగి ఎన్నికలో, నోటాకు మళ్లీ అత్యధిక ఓట్లు వస్తే, తదుపరి ఎన్నికలు నిర్వహించబడవు, అత్యధిక ఓట్లు ఉన్న పోటీ చేస్తున్న అభ్యర్థి ఎన్నికైనట్లు ప్రకటించబడుతుంది. ఈ ప్రతిపాదనలు పై రాజకీయ పార్టీ లు భిన్న అభిప్రాయాలను వెలిబుచ్చాయి. కాంగ్రెస్ పార్టీ కల్పిత అభ్యర్థిగా పరిగణించడాన్ని వ్యతిరేకించింది? నోటా ఎక్కువ ఓట్లు వచ్చి ఎన్నికలు మళ్ళీ నిర్వహించాలని అంటే అటు ప్రభుత్వానికి, ఇటు అభ్యర్థులకు ఖర్చు పెరుగుతుందని ఆ పార్టీ నేతలు అన్నారు. ఏకగ్రీవానికి బెదిరింపులు, బలప్రదర్శన చేసే అవకాశం ఉందనీ ఆ పార్టీ పేర్కొంది. సుప్రీంకోర్టు లో కేసు ఉందని మా అభిప్రాయం ఇప్పడే చెప్పలేమని బీజేపీ అంది. స్టేట్ ఎలక్షన్ కమిషన్ కు ఈ విషయంపై నిర్ణయం తీసుకునే అవకాశం లేదనీ పంచాయతీ ఎన్నికలు ఎలా నిర్వహించాలనే నిర్ణయం తీసుకోవాల్సింది ప్రభుత్వం అని స్పష్టం చేసింది. నోటా తో ఎన్నిక ఉండాలని సుప్రీంకోర్టు ఇప్పటికే చెప్పింది. నోట ఉండాలని అయితే అభ్యర్థి కంటే నోటాకు ఎక్కువ ఓట్లు వస్తె రీ ఎలక్షన్ కరెక్ట్ కాదనీ సిపిఎం చెప్పింది?.తమ అభిప్రాయాన్ని రెండు రోజుల్లో చెప్తామని టిటీడీపీ చెప్పగా సింగల్ కాండిడేట్ ఉన్నా నోటా ఉండాలన్న జనసేన పార్టీ.. చెప్పింది. రాష్ట్రంలో సర్పంచ్ పదవుల వేలంను అరికట్టడానికి కల్పిత అభ్యర్థి నిర్ణయం అని రాష్ట్ర ఎన్నికల సంఘం అంటుంది. ఇప్పటికే మహారాష్ట్ర, హర్యానా రాష్ట్రాలు కల్పిత అభ్యర్థి విధానం ను అవలంభిస్తున్నాయని ఎన్నికల సంఘం రాజకీయ పార్టీ ల ముందు పెట్టింది. లోకసభతో పాటు ఆయా అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ డేటా తారుమారు అయ్యిందంటూ కొంతకాలంగా ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. దీనిపై కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ రాజీవ్ కుమార్ స్పందించారు. ప్రతిపక్షాల ఆరోపణలను ఖండించారు. 'పోలింగ్ బూత్ స్థాయి అధికారులతో సహా లక్షలాది మంది సిబ్బంది పోలింగ్ డేటాలో పాలు పంచుకుంటారు. కాబట్టి, పొరబాటు జరగడానికి ఆస్కారం ఉండదు.

## భారత్‌కు శాశ్వత సభ్యత్వం ఇవ్వాల్సిందే

మొదటిపేజీ తరువాయి..

సముద్ర ప్రాంతంలో మార్సెయిల్‌కు ఎంతో ప్రాధాన్యం ఉందని ఈ సందర్భంగా వారు అభిప్రాయపడ్డారు. 2026లో 'భారత్-ఫ్రాన్స్ ఇయర్ ఆఫ్ ఇన్నోవేషన్'ను నిర్వహించనున్నట్లు మోదీ, మెక్రాన్ ప్రకటించారు. దీనికి సంబంధించిన లోగోను విడుదల చేశారు. ఫ్రాన్స్ ఆర్మీకి ఆసక్తిగా ఉంటే భారత్‌కు వచ్చి పినాక రాకెట్ లాంచర్ల వ్యవస్థను ప్రత్యక్షంగా పరిశీలించవచ్చని ప్రధాని మోదీ అన్నారు. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో అత్యవసరంగా సంస్కరణలు జరగాల్సిన అవసరం ఉందని ఇద్దరు నేతలు అభిప్రాయపడ్డారు. ఈ విషయంలో పరస్పర సహకారంతో ముందుకు సాగాలని నిర్ణయించుకున్నారు. ఐరాస భద్రతా మండలిలో భారత్ శాశ్వత సభ్యత్వానికి ఫ్రాన్స్ మద్దతు ఉంటుందని మెక్రాన్ ప్రకటించారు. 2026లో 'భారత్-ఫ్రాన్స్ ఇయర్ ఆఫ్ ఇన్నోవేషన్'ను నిర్వహించనున్నట్లు మోదీ, మెక్రాన్ ప్రకటించారు. దీనికి సంబంధించిన లోగోను విడుదల చేశారు. ఫ్రాన్స్ ఆర్మీకి ఆసక్తిగా ఉంటే భారత్‌కు వచ్చి పినాక రాకెట్ లాంచర్ల వ్యవస్థను ప్రత్యక్షంగా పరిశీలించవచ్చని ప్రధాని మోదీ అన్నారు. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో అత్యవసరంగా సంస్కరణలు జరగాల్సిన అవసరం ఉందని ఇద్దరు నేతలు అభిప్రాయపడ్డారు. ఈ విషయంలో పరస్పర సహకారంతో ముందుకు సాగాలని నిర్ణయించుకున్నారు. ఐరాస భద్రతా మండలిలో భారత్ శాశ్వత సభ్యత్వానికి ఫ్రాన్స్ మద్దతు ఉంటుందని మెక్రాన్ ప్రకటించారు. పలు అంతర్జాతీయ, ప్రాంతీయ అంశాలపైనా మోదీ, మెక్రాన్ మధ్య చర్చ జరిగింది. భారత్-ఐరోపా దేశాల సంబంధాల బలోపేతానికి అత్యంత ప్రాధాన్యం ఉందని, త్వరలో దిల్లీలో జరగనున్న భారత్-ఈయూ సదస్సులో దీనిపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఆస్ట్రేలియా, యూఏఈ దేశాలతో భారత్, ఫ్రాన్స్ త్రైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసుకోవడంపై శ్రద్ధ పెట్టడాన్ని వారు సంతృప్తి వ్యక్తం చేశారు. పశ్చిమాసియా సంక్షోభం, ఉక్రెయిన్-రష్యా యుద్ధంపై చర్చించారు. మార్సెయిల్ నగరం సమీపంలోని కాసిస్ పట్టణంలో భారత ప్రధాని మోదీకి ఫ్రాన్స్ అధ్యక్షుడు మెక్రాన్ విందు ఇచ్చారు. ఫ్రాన్స్‌లో ప్రధాని నరేంద్ర మోదీ మూడు రోజుల అధికారిక పర్యటన కొనసాగుతోంది. ఇందులో భాగంగా బుధవారంనాడు పలు కార్యక్రమాల్లో మోదీ పాల్గొన్నారు. దక్షిణ మార్సెయిల్‌లోని మజార్గ్యూస్ యుద్ధ శ్మశానవాటికను సందర్శించి మొదటి, రెండవ ప్రపంచ యుద్ధంలో అమరులైన భారత జవాన్లకు శ్రద్ధాంజలి ఘటించారు. ప్రధాని వెంట ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయెల్ మాక్రాన్ కూడా హాజరయ్యారు. మార్సెయిల్‌లో భారత కాన్సులేట్ కార్యాలయాన్ని కూడా మోదీ, మాక్రాన్ సంయుక్తంగా ప్రారంభించారు. కాంటినెంటల్ ఫ్రాన్స్‌లో తొలి భారత రాయబార కార్యాలయం ప్రారంభించడం ద్వారా ఇరుదేశాల మధ్య మరింత లోతైన సంబంధాలు ఏర్పడటంతో పాటు ఇరుదేశాల ప్రజల మధ్య సంబంధాలు, మల్టీ డైమన్షయల్ రిలేషన్‌షిప్‌కు బలం చేకూరిందని భారత విదేశాంగ శాఖ ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ తెలిపారు. దీనికి ముందు పారిస్‌లో జరిగిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సమ్మిట్‌లో మాక్రాన్‌తో కలిసి సదస్సుకు మోద అధ్యక్షత వహించారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇచ్చిన విందులో పాల్గొన్నారు. ఫ్రాన్స్ పర్యటన అనంతరం ప్రధాని అమెరికా పర్యటనకు బయలుదేరుతున్నారు. రెండో దఫా అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ పగ్గాలు చేపట్టిన తర్వాత ఆదేశంలో మోదీ పర్యటించనుండటం ఇదే ప్రథమం.

## శాస్త్రీయంగానే తెలంగాణ కులగణన



మొదటిపేజీ తరువాయి..

మాట్లాడుతూ... 'బీసీలకు 42శాతం రిజర్వేషన్లపై మార్చి మొదటి వారంలో కేబినెట్ తీర్మానం చేయనుంది. శాసనసభలో బిల్లు ఆమోదం చేసి చట్టబద్ధం చేయాలని నిర్ణయించాం. కులగణన బిల్లును కేంద్ర ప్రభుత్వానికి పంపుతాం. కేంద్రంపై ఒత్తిడి తెచ్చి పార్లమెంట్‌లో ఆమోదానికి కృషి చేస్తాం. ఓబీసీల రిజర్వేషన్ల కోసం వివిధ పార్టీల నాయకులను కలుస్తాం. దశాబ్దాల ఓబీసీల కలలను నిజం చేసేందుకు కృషి చేస్తాం. రిజర్వేషన్లపై రాజకీయపరంగా కుట్రలు చేస్తే తిప్పి కొడతాం. రాజకీయ లబ్ది పక్కన పెట్టి మద్దతు పలకాలని కోరుతున్నాం' అని భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన సర్వే సహేతుకంగా, స్పష్టంగా చేశామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. సమగ్ర కుటుంబ సర్వే పై అసెంబ్లీలో లెక్కలతో సహా సీఎం సభ దృష్టికి తెచ్చారని, అసెంబ్లీలో చర్చ సందర్భంగా అనేక రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు సలహాలు సూచనలు చేశారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన సర్వే సహేతుకంగా, స్పష్టంగా చేశామని ఆయన పేర్కొన్నారు. 3.1శాతం మంది మాత్రమే ఇంటి యజమానులు సర్వేలో పాల్గొనలేదన్నారు. కొద్దిమంది ఇంటికి తాళాలు వేసి వెళ్లారని ఆయన తెలిపారు. కేసీఆర్, కేటీఆర్, పల్లా రాజేశ్వర్ రెడ్డి లాంటి వాళ్ళు ఉద్దేశపూర్వకంగా సర్వేకు రాలేదని, సర్వేలో పాల్గొని వారి కోసం మరోసారి కుటుంబ సర్వేకు ఫిబ్రవరి 16 నుంచి 28 వరకు మరో అవకాశం కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు ఆయన పేర్కొన్నారు. టోల్ ఫ్రీ ద్వారా కూడా సమాచారాన్ని ఇస్తే ఎన్యుమరేటర్లు వచ్చి వివరాలు నమోదు చేసుకుంటారని భట్టి విక్రమార్క తెలిపారు. మండల కేంద్రాల్లో రాష్ట్ర జనాభా లెక్కల్లోకి రావాలని అందర్నీ కోరుతున్నామన్నారు. అంతేకాకుండా.. 'లెక్కలోకి వచ్చి జన జీవన స్రవంతిలో కలవాలని కేసీఆర్ లాంటి వాళ్లను కోరుతున్నాను. ఫిబ్రవరి 16 నుంచి 28 వరకు వివరాల నమోదు పూర్తి చేసి? లెక్కలన్నీ క్యాబినెట్ లో పెట్టి బీసీలకీ 42 శాతం రిజర్వేషన్లు ఇస్తాం. మార్చి మొదటి వారంలో క్యాబినెట్ లో పెట్టి తర్వాత అసెంబ్లీలో బిల్లు పెట్టి పాస్ చేస్తాం. .ఈ బిల్లును కేంద్రానికి పంపి కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తెస్తాం. పార్లమెంటు లో కూడా ఈ బిల్ పెట్టి ఆమోదించేలా రాహుల్ గాంధీని, ప్రధానిని, అన్ని రాజకీయ పార్టీల నాయకులను కలిసి వారి మద్దతు కూడా గడతాం. దశాబ్దాల బిసిల కల నెరవేర్చుతాం. కలసి వచ్చే అన్ని రాజకీయ పార్టీలను తీసుకుని ఢిల్లీ వెళతాం. స్థానిక సంస్థల్లో 42 శాతం బిసి రిజర్వేషన్లు అమలు చేస్తాం. సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం మేం చేసే కార్యక్రమానికి మద్దతు పలకాలని కోరుతున్నాం. ప్రగతిశీల భావజాలలు ఉన్న అందరు కలిసి రావాలి.' అని భట్టి విక్రమార్క అన్నారు.

## స్థానిక ఎన్నికలు మరింత ఆలస్యం

- న్యాయపరమైన చిక్కులు రాకుండా చర్యలు
- రిజర్వేషన్లపై ప్రభుత్వం మల్లగుల్లాలు
- అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష
- మిగిలిన వారి కోసం మరోమారు కులగణనన

హైదరాబాద్,ఫిబ్రవరి12(సాక్ష్యం):

తెలంగాణలో స్థానిక ఎన్నికల నిర్వహణపై స్పష్టత కానరావడం లేదు. ఓ వైపు సమీక్షలు చేస్తుంటే..మరోవైపు మళ్లీ కులగణకు అవకాశం ఇవ్వండతో అనుమానాలు తలెత్తుతున్నాయి. దీంతో ఆసల్యం తప్పదన్న భావన కూడా ఉంది. ఈనెల 15వ తేదీలోపు స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ వెలువడుతుందని భావించారు. కానీ, స్థానిక ఎన్నికలు మరింత ఆలస్యమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. మరోసారి కులగణన సర్వే చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. సర్వేలో పాల్గొనని వారికి ఈనెల 16 నుంచి 28 వరకు అవకాశం కల్పించింది. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని స్పష్టం చేసింది. దీంతో రిజర్వేషన్ల బిల్లు ఆమోదం పొందాకే ఎన్నికలు నిర్వహించే అవకాశముంది. తెలంగాణ ప్రభుత్వం ఇటీవల ప్రతిష్మాత్మకంగా నిర్వహించిన సామాజిక కులగణన సర్వేలో 1,03,889 మంది ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు. 96.9శాతం అంటే3.50 కోట్ల మంది సర్వేలో పాల్గొని వివరాలు అందించారు. 3.1శాతం అంటే 16లక్షల మంది వివిధ కారణాల వల్ల వివరాలు అందించలేదు. అయితే ఈ లెక్కల ఆధారంగానే పంచాయతీ ఎన్నికలకు వేగంగా అడుగులు పడుతున్నాయి. సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికలను వెంట వెంటనే నిర్వహించనుందని సమాచారం. ఎన్నికలకు సన్నద్ధతపై ఇటు ప్రభుత్వం, అటు ఎన్నికల కమిషన్ అధికారులతో సమీక్షలు నిర్వహిస్తోంది. ఓటర్ల జాబితాను సైతం ఈసీ ఇటీవలే ప్రకటించింది. ముందుగా సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలని భావిస్తోంది. ఆ తర్వాత ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎలక్షన్స్ పెట్టే అవకాశం ఉంది. తాజాగా బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కమాండ్ కంట్రోల్ సెంటర్ లో పంచాయతీ ఎన్నికలపై సీఎస్ శాంతి కుమారి, పంచాయతీరాజ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ మేరకు బీసీ రిజర్వేషన్లపై క్లారిటీ వచ్చిన వెంటనే షెడ్యూల్ రిలీజయ్యే అవకాశం ఉంది. 42శాతం సీట్లు ఇవ్వడానికి సుప్రీంకోర్టు తీర్పులు అడ్డొస్తున్న నేపథ్యంలో పాత పద్ధతినే అమలు చేస్తారని తెలుస్తోంది. ఎస్సీ, ఎస్టీ, బీసీల రిజర్వేషన్లు యాభైశాతం ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్టు సమాచారం. అంతకన్నా ఎక్కువ సీట్లు కేటాయించాలంటే రాజ్యాంగ సవరణ జరగాల్సి ఉంటుంది. కేంద్ర ప్రభుత్వం ఉభయ సభలను సమావేశపర్చి రాజ్యాంగ సవరణ బిల్లును ప్రవేశపెట్టాల్సి ఉంటుంది. ఈ తరుణంలో అది సాధ్యం కాదని భావిస్తున్న కాంగ్రెస్ పార్టీ.. ఒక అడుగు ముందుకు వేసింది. తమ పార్టీ 42శాతం సీట్లను బీసీలకు కేటాయిస్తుందని సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ప్రకటించారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధమవుతున్న కాంగ్రెస్ ఇటీవలే రైతు భరోసా మొత్తాన్ని కర్షకుల ఖాతాల్లో జమ చేసింది. బీసీ కులగణన చేపట్టి 56 శాతం వెనుకబడిన వర్గాల వారున్నారని తేల్చింది. వారికి రాజ్యాంగబద్ధంగా రిజర్వేషన్లు కల్పించేందుకు అడ్డంకులున్న దృష్ట్యా పార్టీగా ప్రకటిస్తామని వివరించింది. ముందుగా పార్టీ గుర్తుతో సంబంధం లేకుండా జరిగే సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలని భావిస్తోంది.

ఏక గ్రీవాలు అధికంగా చేయడం ద్వారా మెజార్టీ పంచాయతీలను హస్తగతం చేసుకోవాలని భావించింది. ఈసీ నోటా అంశాన్ని తెరమీదకు తేవడంతో కొంత ఇబ్బంది పడ్డ కాంగ్రెస్.. ఇవాళ నిర్వహించిన ఆల్ పార్టీ మీటింగ్ లో ఒకే అభ్యర్థి బరిలో ఉంటే నోటాతో పోటీ పెట్టే అంశాన్ని వ్యతిరేకించింది. గెలిచిన సర్పంచులు.. అభివృద్ధి కోసం తమ పార్టీలో చేరుతారని భావిస్తోంది. వారిని చేర్చుకొని వాళ్ల అండతో ఎంపీటీసీ ఎన్నికలకు వెళ్లేందుకు సిద్ధమయ్యే అవకాశ ఉంది. ఇలా చేయడం ద్వారా మెజార్టీ మండలాల్లో పాగా వేయొచ్చన్నది కాంగ్రెస్ వ్యూహంగా కనిపిస్తోంది. సుప్రీంకోర్టు తీర్పులు అడ్డొస్తున్న నేపథ్యంలో న్యాయపరమైన చిక్కులు రాకుండా షెడ్యూల్ విడుదల చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకోసం బీసీలకు కొంచం తక్కువ 23 శాతం సీట్లను కేటాయించనుంది. అదే విధంగా ఎస్సీ, ఎస్టీలకు 28శాతం స్థానాలను కేటాయించే అవకాశం ఉందని సమాచారం. దీనిపై న్యాయ సమీక్ష జరిగిన తర్వాత ఎలాంటి ఆటంకాలు రావని నిర్ధారించుకున్న మీదటే షెడ్యూల్ విడుదల చేసే అవకాశం ఉంది.

## సోమరులను తయారు చేస్తున్న ఉచిత పథకాలు

మొదటిపేజీ తరువాయి..

నిరాశ్రయులకు ఆశ్రయం కల్పించాలని దాఖలైన పిటిషన్‌పై విచారణ చేపట్టిన న్యాయస్థానం.. ఉచితాలపై ఈ వ్యాఖ్యలు చేసింది. 'ఉచిత పథకాలు మంచివి కావు. దురదృష్ట వశాత్తూ.. వీటి కారణంగా ప్రజలు కష్టపడి పని చేసేందుకు ఇష్టపడడం లేదు. ఉచితంగా రేషన్, డబ్బులు అందుతున్నాయి. ఎలాంటి పని చేయకుండానే డబ్బులు వస్తుండటంతోనే ఇలా జరుగుతోంది. ప్రజలకు సౌకర్యాలు అందించాలన్న ప్రభుత్వాల ఉద్దేశం మంచిదే. కానీ, వారిని దేశ అభివృద్ధిలో భాగం చేయాలి. ఉచితాల ద్వారా అలా జరుగుతోందా..?ఎన్నికల్లో ఉచిత పథకాలు ప్రకటించే పద్ధతి సరైనది కాదు' అని జస్టిస్ బీఆర్.గవాయ్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మాసిహ్‌తో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. కేంద్రప్రభుత్వం పట్టణ పేదరిక నిర్మూలన మిషన్‌ను పూర్తి చేసే పనిలో ఉందని.. నిరాశ్రయులకు ఆశ్రయం కల్పించడంతో పాటు పలు సమస్యలను పరిష్కరించేందుకు యోచిస్తున్నట్లు అటార్నీ జనరల్ ఆర్.వెంకటరమణి ఈసందర్భంగా ధర్మాసనానికి తెలిపారు. దీనిపై న్యాయస్థానం స్పందిస్తూ.. ఈ నిర్మూలన మిషన్ ఎంతకాలం పాటు పని చేస్తుందో తెలియజేయాలని కేంద్రాన్ని ఆదేశించింది.

## స్థానిక సంస్థలకు రేవంత్ కసరత్తు

మొదటిపేజీ తరువాయి..

కీలక పదవి దక్కే అవకాశం కనిపిస్తోంది. వీహెచ్ పార్టీ అధికారంలోకి వచ్చిన రాజ్యసభ సీటు ఆశించారు. అవకాశం వస్తే ఖమ్మం నుంచి పార్లమెంట్ కు పోటీ చేయాలని భావించారు. కానీ, సామాజిక - క్షేత్ర స్థాయి పరిస్థితుల్లో ఆయనకు అవకాశం దక్కలేదు. ఇప్పుడు వీహెచ్ కు కొత్త పదవి పైన కసరత్తు కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. శాసనమండలి ఛైర్మన్ పదవి వీహెచ్ కు ఇవ్వటం పైన ప్రతిపాదన తెర మీదకు వచ్చింది. రెండు నెలల్లో ఖాళీ కానున్న ఎమ్మెల్యే కోటా నుంచి వీహెచ్ ను ఎమ్మెల్సీగా ఎంపిక చేయనున్నారు. గతంలోనే వీహెచ్ కు బీసీ కమిషన్ ఛైర్మన్ గా నియమించాలని రేవంత్ భావించారు. అందుకు వీహెచ్ అంగీకరించలేదు. దీంతో, నిరంజన్ కు ఆ పదవి ఖాయమైంది. ఇప్పుడు అసెంబ్లీ స్పీకర్ గా ఎస్సీ వర్గానికి చెందిన ప్రసాద్ కుమార్ ఉన్నారు. మండలి ఛైర్మన్ గా వీహెచ్ కు ఇవ్వాలనేది తాజాగా నిర్ణయం తీసుకున్నారు. ఈ అంశం పైన ఢిల్లీ స్పష్టత ఇచ్చినట్లు తెలుస్తోంది.

## కోళ్ల బర్డ్‌ఫ్లూపై అధికారుల అలర్టు

మొదటిపేజీ తరువాయి..

అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. అయితే తెలంగాణాలో బర్డ్ ఫ్లూ లేదని, ఒక్క కేసు కూడా నమోదు కాలేదని అధికారులు సైతం చెప్తున్నారు. అయినప్పటికీ పలు జాగ్రత్తలు తీసుకుంటున్న తెలంగాణా ప్రభుత్వం అప్రమత్తం అయ్యింది. ఆంధ్ర నుండి తెలంగాణకు వచ్చే సరిహద్దుల్లో తనిఖీలు పెంచింది. కోదాడ మండలం రామాపురం చెక్ పోస్ట్ వద్ద వాహనాల తనిఖీ కొనసాగుతుంది. ఈ నెల 7తారీకు నుండి రాష్ట్ర బార్డర్ చెక్ పోస్టుల వద్ద నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఎలాంటి బర్డ్ ఫ్లూ లేకపోయినప్పటికీ ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. వ్యాధి వ్యాప్తించకుండ చర్యలు తీసుకుంటున్నారు. పశు సంవర్ధక శాఖ అధికారులు కోళ్ళ ఫారాలను సందర్శించి రైతులకు సూచనలు చేస్తున్నారు. దాణా తెచ్చే వాహనాలు సైతం శానిటైజ్ చేసి కోళ్ళ ఫారాలకు అనుమతించాలని, శానిటైజ్ చెయ్యకుంటే ఇబ్బంది వస్తుందని అంటున్నారు.ఇదిలా ఉంటే తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటివరకు బర్డ్ ఫ్లూ కేసులు నమోదు కాలేదని పశు సంవర్ధక శాఖ డైరెక్టర్ గోపి వెల్లడించారు. ఇప్పటివరకు అందిన వివరాల ప్రకారం ఇతర కారణాలతో కోళ్లు మరణించినట్టు ఆయన పేర్కొన్నారు. చికెన్ తినొచ్చా? అధికారులు చెప్తుందిదే తెలంగాణ రాష్ట్రంలో చికెన్ తినడం వల్ల ఎటువంటి ఇబ్బంది లేదని ఆయన తెలిపారు. సోషల్ మీడియాలో చికెన్ తినకూడదని తప్పుడు ప్రచారం జరుగుతుందని, ఆ ప్రచారాన్ని నమ్మవద్దని వెల్లడించారు.వరంగల్, ఖమ్మం జిల్లాలో కోళ్ల మృతి పైన రక్త నమూనాలను ల్యాబ్ కు పంపించామని, అవి ఇతర కారణాలతో మృతి చెందినట్లు తేలిందని ఆయన అన్నారు బర్డ్ ఫ్లూ పై పౌల్ట్రీ రైతులతో సమావేశాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తున్నామని వెల్లడించారు.

## మాఘపూర్ణిమతో కుంభమేళాకు పోటెత్తిన భక్తులు

మొదటిపేజీ తరువాయి..

కుంభమేళాలో మరో పుణ్య ఘట్టమైన మాఘ పూర్ణిమ వేళ బుధవారం మధ్యాహ్నం 12గంటల వరకే త్రివేణీ సంగమం, ఇతర ఘాట్‌ల వద్ద దాదాపు 1.60 కోట్ల మందికి పైగా భక్తులు పుణ్యస్నానాలు ఆచరించినట్లు ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం వెల్లడించింది. బుధవారం మాఘ పూర్ణిమ వేళ భక్తుల తాకిడి అధికంగా ఉండటంతో మరింత కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేసినట్లు కుంభ్ మేళా డీఐజీ వైభవ్ కృష్ణ తెలిపారు.

ఈ మాఘ పూర్ణిమ స్నానంతో తమ నెల రోజుల కల్పవాసీ దీక్ష ముగించుకొని దాదాపు 10లక్షల మంది మహా కుంభమేళా నుంచి తిరుగు ప్రయాణం కానున్నారు. దీంతో వారంతా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, పార్కింగ్ స్థలాలను మాత్రమే వినియోగించాలని అధికారులు కల్పవాసీలకు విజ్ఞప్తి చేశారు. మరోవైపు, భక్తులపై హెలికాప్టర్ నుంచి పూల వర్షం కురిపించారు.

లఖ్‌నవూలోని తన అధికారిక నివాసం నుంచి సీఎం యోగి ఆదిత్యనాథ్ పరిస్థితిని సమీక్షిస్తున్నారు. వార్‌రూమ్‌లో సీఎంతో పాటు డీజీపీ ప్రశాంత్ కుమార్, హోంశాఖ ముఖ్య కార్యదర్శి సంజయ్ ప్రసాద్, సీఎం కార్యాలయం అధికారులు ఉన్నారు. మాజీ క్రికెటర్ అనిల్ కుంబ్లే తన సతీమణితో కలిసి త్రివేణి సంగమం వద్ద పుణ్యస్నానం ఆచరించారు. ప్రయాగ్‌రాజ్‌కు మంగళవారమే చేరుకున్నారు. సాధారణ యాత్రకుడిగా పడవపై సంగమం వద్దకు చేరుకొని పూజలు నిర్వహించారు. మరోవైపు, ఫిబ్రవరి 11వ తేదీ వరకు మొత్తంగా 46.25 కోట్ల మంది భక్తులు మహా కుంభ్‌కు విచ్చేసి పుణ్యస్నానాలు ఆచరించినట్లు అధికారులు వెల్లడించారు.



## ఇమ్మిగ్రేషన్ అండ్ ఫారినర్స్ బిల్లుకు కేబినెట్ ఆమోద ముద్ర

మొదటిపేజీ తరువాయి..

ఈ సమస్యను పరిష్కరించడమే లక్ష్యంగా కేంద్రం 'ఇమ్మిగ్రేషన్ అండ్ ఫారినర్స్ బిల్లు 2025'నుతీసుకొస్తోంది. దీనికి తాజాగా కేంద్ర కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. ఈ బడ్జెట్ సమావేశాల్లోనే ఈ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికే ఉన్న వలసవాద చట్టాల స్థానంలో 'ఇమ్మిగ్రేషన్ అండ్ ఫారినర్స్ బిల్లు, 2025'ను తీసుకురానున్నారు. పాస్‌పోర్ట్ (ఎంట్రీ ఇన్‌టూ ఇండియా) యాక్ట్, 1920బీ రిజిస్ట్రేషన్ ఆఫ్ ఫారినర్స్ యాక్ట్, 1939బీ ఫారినర్స్ యాక్ట్, 1946బీ ది ఇమ్మిగ్రేషన్ (క్యారియర్స్ లయబిలిటీ) యాక్ట్, 2000 వంటి చట్టాల స్థానంలో కొత్తదాన్ని తీసుకొస్తున్నారు. వీటిని స్వాతంత్ర్యానికి ముందు అమల్లోకి తెచ్చారు. ప్రపంచ యుద్ధాలు, అప్పటి పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని వీటిని రూపొందించారు. వీటిలోని నిబంధనలు ఒకదానికి ఒకటి విరుద్ధంగా ఉన్నాయి. దీంతో చట్టపరంగా అనేక సమస్యలు ఎదురవుతున్నాయి. ఈ నేపథ్యంలోనే లోపాలను సవరించి ఒక సమగ్రమైన చట్టాన్ని తీసుకురావాలని యోచిస్తున్నారు.

# వారంలో పోస్టింగులు!

**మొదటిపేజీ తరువాయి..**

గతంలోనే ఈ మేరకు ప్రకటన ఇచ్చనప్పటికీ దానిని రేవంత్ సర్కార్ నిలబెట్టుకోలేదు. దీంతో మరోమారు డీఎస్సీ బాధితులకు న్యాయం చేసేందుకు ప్రభుత్వం ముందుకొచ్చింది. అయితే ఈసారైనా ప్రభుత్వం మాటమీద నిలబడుతుందో.. లేదో.. అన్నది వేచిచూడాల్సిందే. అసలు సంగతేమంటే.. డీఎస్సీ–2008లో నష్టపోయిన మొత్తం 1399 మంది అభ్యర్థులకు విద్యాశాఖ వారం రోజుల్లో కాంట్రాక్టు విధానంలో ఉపాధ్యాయ ఉద్యోగాలు ఇవ్వనున్నట్లు ప్రకటించింది. వారందరినీ సెకండరీ గ్రేడ్ టీచర్లు (ఎస్‌జీటీ)లుగా నియమిస్తూ ఒకట్రెండు రోజుల్లో ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయనుంది. ఉమ్మడి ఏపీలో అప్పట్లో చివరి నిమిషంలో తీసుకున్న నిర్ణయంతో ఉత్తమ మార్కులు సాధించినా.. మెరిట్ జాబితాలో ఉన్నప్పటికీ బీఈడీ అభ్యర్థులు ఉద్యోగాలకు దూరమయ్యారు. దీంతో అప్పటి నుంచి తమకు న్యాయం చేయాలని వారంతా సర్కార్‌తో పోరాడుతూనే ఉన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే న్యాయం చేస్తామని అసెంబ్లీ ఎన్నికలకు ముందు రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం వారందరికీ కాంట్రాక్టు విధానంలో ఎస్జీటీ ఉద్యోగాలను మినిమం టైమ్ స్కేల్ కింద ఇవ్వాలని 2024 సెప్టెంబరు 24న నిర్ణయం తీసుకుంది. 2008 డీఎస్సీలో నష్టపోయిన వారిలో 2,367 మంది అభ్యర్థులు ఉన్నట్లు పాఠశాల విద్యాశాఖ లెక్కలు తీసింది. ఆ మేరకు వారందరికీ ధ్రువపత్రాల పరిశీలన కూడా చేశారు. రేవంత్ సర్కార్ ఆదేశాల మేరకు వీరందరికి కాంట్రాక్టు విధానంలో ఉపాధ్యాయ ఉద్యోగాలిచ్చేందుకు అధికారులు కూడా ఏర్పాట్లు చేశారు. మరో వారం రోజుల్లో వారికి నియామకపత్రాలు అందజేస్తామని పాఠశాల విద్యాశాఖ సంచాలకుడు గత ఏడాది నవంబర్‌లో ఈవీ నరసింహారెడ్డి ప్రకటించారు కూడా. వీరికి వేతనం కింద నెలకు రూ.31,030 చొప్పున చెల్లించనున్నట్లు తెలిపారు. కానీ ఆ తర్వాత అతీగతీ లేకుండా పోయింది. మళ్లీ దాదాపు రెండు నెలల తర్వాత ఆ ప్రస్తావన మళ్లీ తెరపైకి వచ్చింది. తాజాగా డీఎస్సీ బాధితులందరి ధ్రువపత్రాలను అప్‌లోడ్ చేయాలని, కాంట్రాక్టు విధానంలో సెకండరీ గ్రేడ్ టీచర్ (ఎస్‌జీటీ)గా పని చేస్తామంటూ ధ్రువీకరించాలని విద్యాశాఖ కోరింది. ఇందుకు 1382 మంది అంగీకరించారు. నియామక పత్రాల అందజేతకు సీఎం రేవంత్‌రెడ్డి నెల రోజుల క్రితమే ఆమోదం తెలిపారు. అయితే కొందరు హైకోర్టును ఆశ్రయించగా.. ఉద్యోగాలు ఇవ్వడంపై జాప్యం నెలకొంది. తాజాగా హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేయడంతో ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చేందుకు ఎట్టకేలకు సిద్ధమైంది.

## కులగణన సర్వే తప్పని ఒప్పుకున్నట్లే

హైదరాబాద్,ఫిబ్రవరి12(సాక్ష్యం): కులగణన సర్వే తప్పుల తడక అని తేలిందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్ స్పందించారు. మరోమారు సర్వేలో అయినా ఖచ్చితంగా నిర్వహించాలని అన్నారు. సర్వేలో పాల్గొనని వారికి మరో అవకాశం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం పట్ల కేటీఆర్ స్పందించారు. కులగణన సర్వే తప్పుల తడకని ప్రభుత్వం ఒప్పుకోవడాన్ని స్వాగతిస్తున్నట్టు చెప్పారు. అసంపూర్తి లెక్కలతో అసెంబ్లీలో తీర్మానం తప్పేనని అంగీకరించాలని, మనో వేదనకు గురిచేసినందుకు బీసీలకు సీఎం రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రెండోసారి అయినా సర్వే సమగ్రంగా చేయాలని సూచించారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాకే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని, రిజర్వేషన్ల అంశాన్ని కేంద్ర పరిధిలోకి నెడితే అంగీకరించే ప్రసక్తే లేదని కేటీఆర్ అన్నారు.

### తెలంగాణ కుంభమేళ మినీ మేడారం
# జాతర ప్రారంభం

**మొదటిపేజీ తరువాయి..**

సమ్మక్క సారలమ్మ జాతరకు అంతర్జాతీయ ఖ్యాతి లభించింది. ఎస్ ఎస్ తాడ్వాయి మండలంలోని ఓ చిన్న కుగ్రామంలో కొండకోనల్లో జరుగే ఈ జాతరకు తండోప తండాలుగా భక్తులు తరలి వస్తారు. తెలంగాణ కుంభమేళాగా అభివ ర్ణించే ఈ సమ్మక్క సారలమ్మ జాతరకు ప్రతీ సారి కోటి న్నర మందికి పైగా భక్తులు హాజరవుతారు. ఈ ఫిబ్రవరి 12 నుంచి 15 వరకు మేడారం మినీ జాతర ఘనంగా జరుగ నుంది. ఈ నేపథ్యంలో మేడారం జాతరకు కారణమైన సమ్మక్కసారలమ్మ ల చరిత్ర, వారి పోరాట పటిమ ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల్సిందే. జాతరకు నేపథ్యాన్ని పరిశీ లిస్తే కాకతీయుల కాలంలో ప్రజల నుండి కప్పం(పన్ను)వసూలు చేసేందుకు అప్పటి రాజు ప్రతాపరుద్రుడు ప్రయ త్నించగా ఒక సారి కరువుకాటకాలు రావడంతో మేడారం ప్రాంతంలో సామంతులుగా ఉన్న సమ్మక్క నిరాకరించి నట్లు%ఆ% దీంతో కాకతీయులు యుద్ధం ప్రకటించినట్లు చెబుతారు. కాకతీయ సైన్యం లక్నవరం సరస్సు దగ్గర స్థావరం ఏర్పాటుచేసుకుని యుద్ధానికి దిగింది. సమ్మక్క భర్త పగిడిద్దరాజు, అతని కుమార్తెలు నాగులమ్మ, సార లమ్మ, అల్లుడు గోవిందరాజు సైన్యాన్ని మేడారం సరిహ ద్దులోని సంపెంగ వాగు వద్ద నిలువరించి, పోరాడి వీరమ రణం పొందారు. సమ్మక్క కుమారుడు జంపన్న ఆత్మాభి మానంతో సంపెంగ (ప్రస్తుత జంపన్న వాగు) వాగులో పడి ఆత్మాహుతి చేసుకున్నాడు. ఈ విషయం తెలిసి సమ్మక్క పరాశక్తి అవతారమెత్తి.కాకతీయ సైన్యంతో పోరాడింది. ఓటమి తప్పదని గ్రహించిన కాకతీయ సైనికులు దొంగచాటుగా సమ్మక్కను బల్లెంతో పొడిచారు. సమ్మక్క యుద్ధభూమి నుంచి చిలుకల గుట్టకు వెళ్లి అదృశ్యమైంది.

### విగ్రహారాధన లేదు:

యుద్ధం అనంతరం సమ్మక్క కోసం ఆదివాసీ గిరిజనులు వెతక సాగారు. సమ్మక్కు అదృశ్యమైన గుట్ల ప్రాంతంలో నాగవృక్షం దగ్గర ఒక కుంకుమ భరిడె లభించింది. భరిణనే సమ్మక్కగా భావించి రెండేండ్లకు ఒకసారి మాఘ పౌర్ణమి రోజున వేడుకగా జరుపుకొనేవాడు. అదే కాలక్రమేణా మేధారం సమ్మక్క సారలమ్మ జాతరగా రూపాంతరం చెందింది. పగిడిద్ద రాజు.. సాదలమ్మ.. నాగు అమ్మ.. జంపన్న గోవిందరాజు కూడా. దైవ స్వరూపాలు అయ్యారు. నాలుగు రోజులపాటు ఈ జాతర ఘనంగా జరుగుతుంది.



తొలిరోజున పాడలమ్మ, గోవిందరాజు, పగిడిద్దరాజు గద్దెలపైకి చేరుకుంటారు. గిరిజన సంప్రదాయంలో విగ్ర హారాధన ఎక్కడా కనిపించదు. వెదురుకర్ర, కుంకును భరిత తదితర ప్రతీకలే ఇక్కడ ఉ త్సవ మూర్తులు, అప్పట్లో నెనులినార చెట్టు ఉన్న ప్రాంతమే నేటి గద్దె అని చెబుతారు.

### కన్నెపల్లి నుండి సారలమ్మ రాక:

సమ్మక్క కూతుడైన సారలమ్మ నివాసం కన్నెపల్లి, మేడారం గద్దెలకు మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ గ్రామంలోని చిన్న దేవాలయంలో సారలమ్మ కొలువై ఉంది. ఫిబ్రవరి 12 జాతరలో మొదటి రోజు ఉదయాన్నే పూజారులు ఆలయాలు శుద్ధిచేసి గుడి మెలిగే పండుగ నిర్వహించి పూజలు నిర్వహించిన అనంతరం, జాతర ప్రారంభమవుతుంది.సారలమ్మను కన్నెపల్లి నుంచి కాక వంశస్తులు గద్దె వద్దకు తీసుకొస్తారు. సమ్మక్క భర్త పగిడిద్దరాజు పూనుగొండ్ల నుంచి బయలుదేరి వస్తాడు. పగిడిద్దరాజును పెనక వంశీయులు తీసుకొస్తారు. సారలమ్మ భర్త గోవిందరాజులను కొండాయి నుంచి మేదారం లోని గద్దెకు తీసుకొస్తారు. గోవిందరాబాలను కూడా పెనక వంశస్తులే తీసుకొ స్తారు. భక్తులు తడిబట్టలతో గుడి ఎదుట తల్లికి వందనం సమర్పిస్తారు. దేవతా రూపాన్ని చేతబట్టుకుని బయటికి వచ్చిన పూజారులు సాష్టాంగ నమస్కారాలు చేస్తున్న వారిపై నుంచి నడిచి వెళ్తారు. సారలమ్మ తమపైనుంచి వెళ్తున్న అనుభూతితో భక్తులు తరించిపోతారు. మంగళహారతులు, కొబ్బరి కాయలతో పూజలు చేసి సారలమ్మను మేడారానికి సాగనంపుతారు. అక్కడినుంచి సారలమ్మను తీసు కుని బయల్దేరిన పూజారులు జంపన్న వాగునుంచి నేరుగా మేధారంలోని సమ్మకు గద్దెల వద్దకు తీసుకొస్తారు. అంతకుమునుపే మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం పూనుగొండ్లలోని బృందం పగిడిద్దరాజుతో బయర్దేదు. తుంది, దాదాపు తొంభై కిలోమీటర్లు నడిచి జాతర నాటికి మేడారానికి వచ్చే స్తుంది. సారలమ్మ గద్దెకు చేరుకునే రోజే తండ్రి పగిడిద్దరాజు ప్రత్యక్షం అవు తాడు. సారలమ్మ భర్త గోవిందరాజులు ఏటూరు నాగారం మండలం కొండాయి గ్రామంలో కొలువై ఉంటాడు. జాతర రోజు ఉదయమే గ్రామస్తులంతా గోవింద రాజును తీసుకుని ఊరేగింపుగా మేదారానికి బయర్దేరతారు. అలా ఒకే రోజు సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజులస్వామి గద్దెలపైకి చేరుకుంటారు.

### నాలుగో రోజు తిరిగి వనంలోకి

ఉత్సవ మూర్తులంతా గద్దెలపై కొలువై మూడో రోజు అందరికీ దర్శనం ఇస్తారు. మహాజాతరలో ఈ మూడో రో జే అత్యంత కీలకం. తర్వాతి రోజు అంటే జాతరలో చివరి రోజు వన దేవత లను మళ్ళీ వనంలోకి సాగనంపుతారు. పూజారులు దేవతలను వనప్రవేశం చేయించడంతో మహాజాతర పరిపూర్ణం అవుతుంది. గద్దెలపై ఆసీనులైన సమ్మ క సారలమ్మలు మూడోరోజు అశేష జనావళికి దర్శనమిస్తారు. జంపన్నవా గులో పుణ్యస్నానాల అనంతరం భక్తు లు తల్లులను దర్శించుకుంటారు. కానుకలు, మొక్కులు సమర్పిందుకుంటారు. తలనీలాలు, తులాభారాలు జరిపిస్తారు. మహిళలు ఒడిబియ్యం పోసి కొలుచు కుంటారు. చీరసారెలు పెట్టి పూజిస్తారు. దర్శనానికి వచ్చిన లక్షలాది మంది తో గద్దెల ప్రాంగణాలు జన సముద్రమ వుతాయి. ఆస్తి, కుల, మత భేదాలు, లేకుండా అన్ని వర్గాల భక్తులు సమ్మక్క సారలమ్మలకు మొక్కులు అప్పగించుకో వాల్సిందే. వన దేవతలకు జర్యంత కుంకుమ భరిణీ సమ్మక్క దేవత



### అధికార లాంఛనాలతో..

పోలీసుల తుపాకీ కాల్పుల గౌరవ వందనం, ఎదురుకోళ్ల ఘట్టంతో భక్తులు సమ్మక్కను ఆహ్వానిస్తారు. ఉదయమే పూజారులు వనానికి వెళ్లి వెదురుకరలు తెచ్చి గద్దెలపై ప్రతిష్ఠి స్తారు. అనంతరం సమ్మక్క పూజా గృహం నుంచి వడ్డెలు పసిడి కుండలను తెచ్చి గద్దెలపై నెలకొల్పువారు. పోలీసు భద్రత మధ్య పూజారులు సమ్మక్క ఆలయా నికి చేరుకుంటారు. మేదారానికి ఈశాన్యాన చిలకల గుట్టపై నారచెట్టుకింద ఉన్న కుండును భరిణి రూపంలోని సమ్మక్కను తెచ్చేందుకు పూజారులు బయర్దేరుతారు. ఈ సమయంలో ఉద్విగ్నభరిత వాతావరణం నెలకొంటుంది. ఆనవా 3 ఉ న్న సమ్మక్క దేవతను కొక్కెర యితీలో భాగంగా మేడారంలోని చిలుకల గుట్టపై ఉన్న చందా వంశస్తులు కుంకును భరిణి రూపంలో మేడారంలోని గద్దెకు తీసుకొస్తుంటారు. జాతర మొత్తానికి ప్రధాన దేవత అయిన సమ్మక్క రాక కోసం ఎదురుచూస్తున్న లక్షలాదిమంది భక్తులు చిలకలగుట్ట సమీపంలో పోగవుతారు, తల్లిని కనులా రా చూడాలని తపిస్తారు. మహిమాన్వి తమైన కుంకుమ భరిణిను తాకేందుకు ప్రయత్నిస్తారు. చిటారుకొమ్మలెక్కి తల్లి రాకకోసం ఎదురుచూస్తారు. ప్రధాన పూజారి ఒక్కరే చిన్న కాలిబాటన నడు చుకుంటూ చిలకల గుట్టపైకి వెళ్తాడు. ప్రీతిపాత్రమైన వాటినే మొక్కులుగా సమర్పిస్తారు. భక్తులు తను ఎత్తు బెల్లాన్ని బంగారంగా అమ్మ వార్లకు సమర్పిస్తారు. సారలమ్మ రాకతో ప్రారంభమై అమ్మల వన ప్రవేశంతో జాతర ముగుస్తుంది.

### ఎదురుకోళ్లతో స్వాగతం!

చిలకల గుట్టపై రహస్య ప్రదేశంలో నిక్షిప్తమై ఉన్న సమ్మక్క దగ్గర సుమారు మూడు గంటలపాటు పూజలు నిర్వహిస్తారు. దేవత పూనిన పూజారి కుంకుమ భరిణి తీసుకుని అతివేగంగా కిందికి దిగుతాడు. గుట్ట మొదట్లో పోలీసులు రక్ష ణగా నిలబడతారు. సమ్మక్క ఆగమన సూచనగా పోలీసు అధికారులు గాలిలోకి మూడుసార్లు కాల్పులు జరిపి స్వాగతిస్తారు. అప్పటివరకు ప్రశాంతంగా ఉన్న భక్తుల్లో దేవుడు పూనిన శివసత్తులు ఊగిపోతారు. జయజయ ధ్వానాలతో మేడారం దద్దరిల్లుతుంది. గద్దెల వద్దే సమ్మక్కకు ఎదురుకోళ్లతో స్వాగతం పలు కుతారు. కోళ్లను అక్కడికక్కడే బలిస్తారు. మొదట పాముపుట్ట వద్ద, తర్వాత సమ్మక్క గుడిలో ప్రత్యేక పూజల తర్వాత దేవతను కట్టుదిట్టమైన భద్రత మధ్య గద్దెలపైకి చేర్చుతారు. మాఘ పౌర్ణమి ఘడియలు ప్రవేశించిన వెంటనే లాంఛనంగా జాతర ప్రారంభం అవుతుంది. తల్లీబిడ్డలను దర్శించుకునేందుకు దేశం నలుమూలల నుంచి లక్షలాదిమంది భక్తులు బారులు తీరుతారు.

## లైలా' అవుట్ అండ్ అవుట్ యూత్ ఫుల్ ఎంటర్‌టైనర్

**నా కెరీర్ లో మెమరబుల్ మూవీ అవుతుంది: మాస్ కా దాస్ విశ్వక్సేన్**

మాస్ కా దాస్ విశ్వక్సేన్ యూనిక్ రొమాంటిక్ యాక్షన్ ఎంటర్టైనర్ 'లైలా' ఎక్సయిటింగ్ ప్రమోషనల్ కంటెంట్‌తో స్ట్రాంగ్ బజ్ క్రియేట్ చేస్తోంది. ఈ చిత్రానికి రామ్ నారాయణ్ దర్శకత్వం వహించారు. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి నిర్మించారు. ఆకాంక్ష శర్మ హీరోయిన్ గా నటిస్తోంది. పాటలు చార్ట్ బస్టర్ హిట్ అయ్యాయి. లైలా ఫిబ్రవరి 14న బిగ్ స్క్రీన్స్ లో విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరో విశ్వక్సేన్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాల్ని పంచుకున్నారు.

**లేడీ గెటప్ చేయాలనే కోరిక మీకు ముందునుంచి ఉండదని విన్నాం?**

–ఆర్టిస్ట్ గా కొన్ని పాత్రలు చేయాలని ప్రతి నటుడికి ఉంటుంది. భామనే సత్యభామనే, మేడం, చిత్రం భళారే విచిత్రం, రెమో సినిమాలు చూసినప్పుడు ఆర్టిస్టుగా ఇలాంటి గెటప్ చేయాలని ఉండేది. అలాగే ఆడియన్స్ ఇప్పుడు కొత్త కథలని, థీమ్స్ ని కోరుకుంటున్నారు. ఇలాంటి సినిమాలురాక దాదాపుగా రెండు దశాబ్దాలు అవుతుంది. ఈ జనరేషన్ లో ఒక హీరో అమ్మాయి పాత్ర వేయడం గత 20 ఏళ్లుగా మనం చూడలేదు. ఆ లోటుని భర్తీ చేయాలని ఒక మంచి కథ రావడంతో ఈ సినిమా చేయడం జరిగింది.

**సోను మోడల్ లైలా ఈ రెండు క్యారెక్టర్స్ లో మీకు ఇష్టమైనది ?**

–డెఫినెట్ గా లైలా. కానీ సోను క్యారెక్టర్ కూడా మీరు ఫాన్స్ అయిపోతారు. ట్రైలర్లు పబ్లిసిటీలో లైలా డామినేట్ చేస్తుంది. స్క్రీన్ మీద చూస్తున్నప్పుడు మాత్రం సోను క్యారెక్టర్ ని కూడా చాలా ఇష్టపడతారు. ఫస్ట్ హాఫ్ లో సోను మోడల్ లైఫ్ స్టైల్ ని తన క్యారెక్టర్ ని చాలా ఎంజాయ్ చేస్తారు.



**అసలు సోను లైలాగా మారడానికి కారణమేమిటి ?**

–ఒకటి కాదు మొత్తం మూడు ప్రాబ్లమ్స్ వస్తాయి. ఆ మూడు ప్రాబ్లమ్స్ నుంచి బయటపడడానికి లైలా గా మారుతాడు. అది ఏంటనేది మీరు బిగ్ స్క్రీన్ మీద చూడాలి.

**లేడీ గెటప్ లోకి మారడానికి మీకు ఎంత సమయం పట్టింది?**

–దాదాపు రెండున్నర గంటలు పట్టేది. మేకప్ ఆర్టిస్ట్ నిక్కీ ఎక్కడ కూడా కాంప్రమైజ్ కాలేదు. లేడీ గెటప్ విషయంలో ఎక్కడ కూడా కాంప్రమైజ్ అయ్యేలా ఉండదు. చాలా నేచురల్ గా వచ్చింది.

**ట్రైలర్లో ఎక్కువ అడల్ట్ కంటెంట్ కనిపిస్తుంది ?**

అడల్ట్ కాదండి. ఇది యూత్ ఫుల్ కంటెంట్. అవుట్ అండ్ అవుట్ ఎంటర్ టైనర్.

**ఈ కథ విన్నప్పుడు మీ ఇనిషియల్ ఇంప్రెషన్ ఏంటి ?**

–కథ చెప్పినంత సేపు విపరీతంగా ఎంజాయ్ చేశాను. ఇలాంటి నవ్వులు జనాలకి ఎందుకు ఇవ్వకూడదని అనిపించింది. ఇప్పటివ రకు చేసిన సినిమాలన్నీ చాలా సీరియస్ గానే వింటాను. కానీ ఈ కథ విన్నప్పుడు మాత్రం చాలా ఎంజాయ్ చేశాను.

**మీరు కాంపౌండ్ కామెంట్ విషయంలో ఇచ్చిన సమాధానం గురించి చిరంజీవి గారు ప్రీ రిలీజ్ ఈవెంట్ లో ప్రస్తావించడం ఎలా అనిపించింది?**

–నాకు చాలా ముచ్చటేసింది, నేను అక్కడితో అది ఎండ్ అయిపోయింది అనుకున్నాను. కానీ నా ఉద్దేశాన్ని చిరంజీవి గారు కూడా ప్రస్తావించడం చాలా ఆనందంగా అనిపించింది. అందరం అందర్నీ సపోర్ట్ చేసుకోవాలి. అంతిమంగా మనం మంచి సినిమాల్ని ఆడియన్స్ ఇవ్వాలి. సినిమా మీద ప్రేమతోనే అందరం ప్రయాణిస్తున్నాం.

**ఈ సినిమాకి లిరిక్స్ రాయడం ఎలా అనిపించింది?**

–మొహమాటం ఏమీ లేదు. నేను రాస్తాను. బాగుంటే పెట్టుకోండి అని డైరెక్టర్ తో చెప్పాను.ఆయనకిపెట్టడం జరిగింది. నాకు రాయడం ఇష్టం.

**లైలా గెటప్ లో మిమ్మల్ని చూసి ఇంట్లో వాళ్ళు సర్పైజ్ అయ్యారని విన్నాం?**

–వాళ్లు చాలా ఎంజాయ్ చేశారు. నువ్వులు వెక్కిరింతలు అన్నీ జరిగాయి. ఇంట్లో వాళ్ళ ఎంటర్టైన్మెంట్ వేరు. (నవ్వుతూ) మా అత్త, మమ్మీ మ్యాచింగ్ చీరలు కట్టుకొని వచ్చారు.

**మీనాక్షి క్యారెక్టర్ గురించి ?**

–తనది చాలా సర్ప్రైజింగ్ రోల్. అద్భుతంగా యాక్ట్ చేసింది. అభిమన్యు సింగ్ క్యారెక్టర్ కూడా చాలా కొత్తగా ఉంటుంది. ఆయన కెరీర్ లో ఇది చాలా డిఫరెంట్ రోల్. ఇది ఈ రెండు కాకుండా ఇంకొక సర్ప్రైజింగ్ యాక్టర్ కూడా ఇందులో ఉన్నారు. గుళ్ళు దాదా క్యారెక్టర్ కూడా ఎంజాయ్ చేస్తారు.

**లైలా క్యారెక్టర్ లో ఫైట్ చేయడం ఎలా అనిపించింది?**

–చీర, హై హిల్స్ లో ఫైట్ ఎంత కష్టంగా ఉంటుందో మీరే ఊహించుకోండి. దాన్ని ఒక స్టైల్ లో చేసాము. ఆడియన్స్ చాలా ఎంజాయ్ చేస్తారు.

**మోపిదేవి సుబ్రహ్మణేశ్వర స్వామి దర్శనం ఎలా జరిగింది ?**

–బ్రహ్మాండంగా జరిగింది. ముందురోజు మిడ్ నైట్ వరకు లాండింగ్ అనుమతి లేదు. అయితే సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దయవలన మిడ్ నైట్ 6 క్లియరెన్స్ లో వచ్చాయి. సుబ్రమణ్యేశ్వర స్వామియే నన్ను అక్కడికి పిలిపించుకున్నారు. కృష్ణాజిల్లా రెస్పాన్స్ చాలా వైల్డ్ గా ఉంది. స్పీకర్లు మింగేసినట్టు అరుస్తున్నారు.

**నిర్మాత సాహు గారి గురించి ?**

–సాహు గారు సినిమా క్రాఫ్ట్ తెలిసిన నిర్మాత. నేను ఈ క్యారెక్టర్ చేయగలని ముందు నమ్మింది ఆయనే. ఫ్యూచర్ లో కూడా మా జర్నీ ఉటుంది.

–టెక్నికల్ గా సినిమా బ్రిలియంట్ గా వుంటుంది. రిచర్డ్ ప్రసాద్ అమేజింగ్ విజువల్స్ ఇచ్చారు. లియోన్ జేమ్స్ సాంగ్స్ కి వండర్ ఫుల్ రెస్పాన్స్ వచ్చింది. థియేటర్స్ లో ఇంకా ఎంజాయ్ చేస్తారు. మా టీం అంతా ఎక్కడ కాంప్రమైజ్ కాకుండా సినిమా చేశాం.

**లైలాకి వచ్చిన బెస్ట్ కాంప్లిమెంట్ ?**

–చిరంజీవి గారు స్టేజ్ మీద 'నాకే కొరకాలనిపిస్తుందని' చెప్పడం బెస్ట్ కాంప్లిమెంట్. లైలా నా కెరీర్ లో గుర్తిండిపోయే సినిమా అవుందనే నమ్మకంతో చేశాను.

**లైలా గెటప్ ప్రమోషన్స్ చేస్తే బావుండేది కదా ?**

–లైలాని బిగ్ స్క్రీన్ పైనే చూడాలి. అయితే లైలా గెటప్ మళ్ళీ వెయ్యాలనివుంది. ఇందులో సీక్వెల్ కి పనికొచ్చే మంచి క్లిప్ హ్యాంగర్ సీన్ వుంది. మంచి రెస్పాన్స్ వస్తే సెకండ్ వీక్ లో యాడ్ చేస్తాం.

**హారర్ సినిమా చేయాలనీ ఉందా ?**

–భయపడదామని చాలా సార్లు థియేటర్ కి వెళ్లాను. ఇప్పటివరకు ఒక్క సినిమా కూడా భయపెట్టలేదు. నేను హారర్ సినిమా చేయక పోవచ్చు.

**నెక్స్ట్ ప్రాజెక్ట్స్ గురించి ?..**

ఈ మంత్ ఎండ్ నటులని పరిచయం చేస్తున్నాం. ఫంకీ మూవీ ఇమ్మిడియట్ గా స్టార్ట్ చేస్తున్నాం.

## కనీస డబ్బు కూడా లేని వాళ్లకే కారుణ్య నియామకాలు

**మొదటిపేజీ తరువాయి..**

. మరణించిన ఉద్యోగి కుటుంబ జీవన ప్రమాణాలు తగ్గిపోతాయనే కారణంతో ఇంట్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాల్సిన అవసరం లేదని చెప్పింది. మరణించిన ఉ ద్యోగి సంపాదనతోనే కుటుంబం నడుస్తున్న పరిస్థితుల్లోనే కుటుంబ సభ్యుల్లోని అర్హులకు ఉద్యోగం ఇవ్వాలన్నది కారుణ్య నియామక ఉద్దేశమని తెలిపింది. ఓ పిటిషన్ పై విచారణ సందర్భంగా ఈమేరకు జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రాల ధర్మాసనం అభిప్రాయపడింది. వివరాల్లోకి వెళితే... కెనరా బ్యాంక్ లో పని చేస్తున్న ఒక ఉద్యోగి పదవీ విరమణ కంటే ముందు 2001లో మరణించారు. కారుణ్య నియామకం కింద తనకు ఉద్యోగం ఇవ్వాలంటూ ఆయన కుమారుడు అజిత్ కుమార్ దరఖాస్తు చేసుకున్నారు. అయితే బ్యాంకు ఉన్నతాధికారి దాన్ని తిరస్కరించారు. దీన్ని సవాల్ చేస్తూ ఆయన హైకోర్టును ఆశ్రయించారు. ఆయనకు 2 నెలల్లోగా ఉద్యోగం ఇవ్వాలని, రూ. 5 లక్షల పరిహారం చెల్లించాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. దీంతో బ్యాంకు అధికారులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్ పై విచారణ సమయంలో సుప్రీంకోర్టు ఆ వ్యాఖ్యలు చేసింది.

## వనపర్తి జిల్లాకు ఐటి టవర్ మంజూరు

**మొదటిపేజీ తరువాయి..**

ఐటీ టవర్ నిర్మాణం చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. 25 వేల చదరపు అడుగులలో ఐటి టవర్ భవన నిర్మాణం జరుగుతుందని ఈ భవనంలో ఏకకాలంలో 250 మంది ఐటి ప్రొఫెషనల్స్ పనిచేసుకునే సౌకర్యం ఉంటుందని చిన్నారెడ్డి వివరించారు. గ్రామీణ ప్రాంతంలో ఐటి హబ్‌లను అభివృద్ధి చేయడంలో భాగంగా వనపర్తికి ఐటి టవర్ మంజూరు అయ్యిందని, సామాజిక, ఆర్థిక అభివృద్ధితో పాటు యువతకు ఉపాధి సౌకర్యం కల్పించేందుకు ఈ ఐటి టవర్ ను వనపర్తి లో ఏర్పాటు చేస్తున్నట్లు చిన్నారెడ్డి తెలిపారు. వనపర్తి కి మంజూరైన ఐటి టవర్‌ను ఏడాదిలోగా నిర్మాణం పూర్తి చేసుకునే విధంగా లక్ష్యాన్ని నిర్ణయించుకున్నట్లు చిన్నారెడ్డి తెలిపారు. ఐటి ప్రొఫెషనల్స్‌కు ఐటి టవర్ నిర్మాణం ఎంతో ఉపయోగపడుతుందని వనపర్తి జిల్లాకు ఇది శుభవార్త అని చిన్నారెడ్డి పేర్కొన్నారు. వనపర్తి ప్రాంతంలో విద్యాభ్యాసం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ వల్ల ఐటీ టవర్ మంజూరు అయిందని, అందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు చిన్నారెడ్డి పేర్కొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బలంగా ఉన్నచోటే పోటీచేస్తాం

హైదరాబాద్,ఫిబ్రవరి12(సాక్ష్యం): స్థానిక సంస్థల ఎన్నికల్లో బలంగా ఉన్న చోట పోటీ చేస్తామని.. మిగతా చోట్ల కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీతో కలుపుకుపోతామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కలిసి వస్తే ముందుకు వెళ్తామన్నారు. ఇక పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి మద్దతు ఇస్తున్నామని.. ఉపాధ్యాయ ఎమ్మెల్సీల అభ్యర్థుల్లో ఎవరికి మద్దతు ఇవ్వాలనే దానిపై చర్చిస్తున్నట్టు తెలిపారు. ఎస్సీ వర్గీకరణ, బీసీ కులగణన చేయడాన్ని తాను స్వాగతిస్తున్నామని తెలిపిన కూనంనేని.. రాష్ట్ర ప్రభుత్వం మొండి పోకడకు వెళ్లకుండా ఆర్టీసీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మావోయిస్టులను ఎన్ కౌంటర్ పేరుతో అత్యంత దారుణంగా చంపేస్తున్నారని.. దీనిపై న్యాయ విచారణ జరిపించాలని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. ఈ క్రమంలోనే.. కాంగ్రెస్ పార్టీ కమ్యూనిస్టులను కలుపుకోవడంలో వైఫల్యం చెందిందని కూనంనేని చెప్పుకొచ్చారు. సమన్వయం చేసుకోవడంలో ఫెయిలైందని సాంబశివరావు అభిప్రాయపడ్డారు. కమ్యూనిస్టు పార్టీల కలయికతోనే విజయం సాధించిందన్న విషయాన్ని హస్తం పార్టీ మర్చిపోతుందంటూ సున్నితంగానే చురకలంటించారు. దేశవ్యాప్తంగా అనేక పరిణామాలు చూస్తున్నారు కానీ.. కలుపుకోవడం తెలియడం లేదన్నారు. కులగణన సర్వే రిపోర్టును రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంగా ప్రకటించిందని.. అందుకు సంతోషం వ్యక్తం చేశారు కూనంనేని. అయితే.. అందులో బీసీలు తగ్గారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయని.. గ్రామ సభల్లో ఈ అంశంపై చర్చ పెట్టాలన్నారు. ఎస్సీ కులగణనలో చిన్న చిన్న లోపాలున్నాయని తెలిపిన కూనంనేని.. వాటిని రీ వెరిపై చేయాలన్నారు. ఆర్టీసీ కార్మికులు సమ్మె దిశగా ఆలోచనలు చేస్తున్నారని.. వాళ్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బలం ఉన్నచోట పోటీ చేస్తామన్న కూనంనేని.. కుదిరిన చోట కాంగ్రెస్ పార్టీతో కలుపుకుపోతామని స్పష్టం చేశారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతు ఇస్తున్నామని తెలిపుతున్నామని తెలిపారు. టీచర్ ఎమ్మెల్సీలకు ఇంకా చర్చలు సాగుతున్నాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి చేసినవి చెప్పుకోవడం చేత కావడం లేదని కూనంనేని చెప్పుకొచ్చారు. రూ.22 వేల కోట్ల రుణమాఫీ చేసినా కూడా చెప్పుకోవడం లేదన్నారు. అయితే.. 2 లక్షల మేర రుణమాఫీ విషయంలో ప్రభుత్వం కొంత వైఫల్యం చెందిందని కూనంనేని అభిప్రాయపడ్డారు. కొన్ని అంశాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం మంచి చేస్తుందని తెలిపారు. అన్నదాతల అకౌంట్లలో రైతు భరోసా కూడా వేస్తున్నారని చెప్పుకొచ్చారు. మోడల్ విలేజీల్లో ఇల్లు కూడా కట్టిస్తున్నారని.. కానీ చేసినవి చెప్పుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఫెయిల్ అయింది. ప్రభుత్వంలో ఎవ్వరు ఫోన్ కాల్స్ అటెండ్ చెయ్యడం లేదని.. ప్రభుత్వం దీన్ని గమనించాలంటటూ కూనంనేని సాంబశివ రావు షాకింగ్ కామెంట్స్ చేశారు. మరోవైపు.. మావోయిస్టులను అంతం చేసేందుకు మార్చి నెలలో ముహూర్తం పెట్టారన్న విషయాన్ని గుర్తు చేసిన కూనంనేని.. ముహూర్తాలు ఎవరు పెడతారు.. ఎందుకు పెడుతారంటూ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. రాజ్యాంగాన్ని కాలరాసే విధంగా మావోయిస్టులను మట్టుపెట్టడానికి ముహూర్తాలు పెట్టడం ఏమిటని ప్రశ్నించారు. సంఘవిద్రోహులేమో అసెంబ్లీలో, పార్లమెంట్లో ఉంటారు.. ప్రజలకోసం పనిచేసే మావోయిస్టులను చంపేస్తారా అంటూ కీలక వ్యాఖ్యలు చేశారు.

MANAPPURAM HOME FINANCE LTD.

**మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**

ఇంతకుముందు మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్

CIN : U65923K12010PIC039179

**రిజిస్టర్డ్ కార్యాలయం:** IV/470A (OLD) W/638A (కొత్త) మణప్పురం హౌస్ వలపాడ్ త్రిస్సూర్, కేరళ 680567
**కార్పొరేట్ కార్యాలయం:** మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, మూడవ అంతస్తు, యూనిట్ నం. 301 నుండి 315, ఎ వింగ్, 'కనాకియ వాల్ స్ట్రీట్', అంధేరి-కుర్లా రోడ్, అంధేరి ఈస్ట్, ముంబై-400093, మహారాష్ట్ర. **ఫోన్ నంబర్:** 022-66211000, **వెబ్‌సైట్:** www.manappuramhomefin.com

**స్వాధీనతా ప్రకటన** (స్థిరాస్తి కోసం)

అయితే, దిగువ సంతకందారు **మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (MAHOFIN)** యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ *[యాక్ట్], 2002 (54 ఆఫ్ 2002) మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని సెక్షన్ 13(12) మరియు రూల్ 9 కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుంటూ, నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు నోటీసు మరియు దానిపై వడ్డీలో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలను కోరుతూ **డిమాండ్ నోటీసు** జారీ చేశారు. రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, కింద సంతకందారు పైన పేర్కొన్న *[యాక్ట్] నియమాలలోని నిబంధన 9తో చదవబడిన సెక్షన్ 13(4) కింద అతనికి/ఆమెకు ఇవ్వబడిన అధికారాలను వినియోగించి, ఇక్కడ వివరించిన ఆస్తిని **సింబాలిక్** స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతకు మరియు ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడుతోంది. ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలు ఆస్తితో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నాము మరియు ఆస్తితో జరిగే ఏవైనా లావాదేవీలు క్రింద పేర్కొన్న విధంగా సంబంధిత ఆస్తులకు మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క ఛార్జ్‌కి లోబడి ఉంటాయి:

| క్ర. సం. | రుణగ్రహీత మరియు సహ రుణగ్రహీత పేరు/ లోన్ అకౌంట్ నంబర్ / బ్రాంచ్ | ఇంట్రెస్ట్ క్రియేట్ చేయబడిన సెక్యూర్డ్ అసెట్‌కు సంబంధించి వివరణ | డిమాండ్ నోటీసు పంపిన తేదీ & బకాయి మొత్తం | స్వాధీనత తేదీ |
|---|---|---|---|---|
| 1 | బుర్ర అనూష<br>బుర్ర శ్రీనివాస్<br>/MHL01090013783/<br>కరీంనగర్ | రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ అర్బన్ మండలం, సంకెపల్లి రెవెన్యూ విలేజ్, కరీంనగర్, పి.ఓ. వేములవాడ సంకెపల్లి, కరీంనగర్, తెలంగాణ, పిన్: 505302 లోని సర్వే నం. 398, ప్లాట్ నం. 308, మొత్తం ఏరియా 242 చ.గజాలు లేదా 202.34. చ.మీటర్లు. తూర్పు-రోడ్డు, పడమర-ప్లాట్ నం. 376, దక్షిణం-ప్లాట్ నం. 309, ఉత్తరం - ప్లాట్ నం. 307 | 17-10-2024 & రూ.738441/- | 08-02-2025 |
| 2 | చంద్రకంటి లావణ్య<br>చంద్రకంటి గంగాశంకర్<br>/MLAP0109013603/<br>కరీంనగర్ | కరీంనగర్ జిల్లా, కొత్తపల్లి మండలం, ఆసిఫ్‌నగర్ బావ్‌పేట విలేజ్, హనుమాన్ టెంపుల్ దగ్గర, కరీంనగర్, పి.ఓ. ఆసిఫ్‌నగర్, కరీంనగర్, తెలంగాణ, పిన్: 505401. జి పి హెచ్ నం. 2 99, మొత్తం 281.32 యార్డ్స్. తూర్పు- బూరల వెంకన్న ఇల్లు, పడమర-రోడ్డు, దక్షిణం- మామిడాల రాంగోపాల్ ఇల్లు, ఉత్తరం- రోడ్డు | 17-10-2024 & రూ.725227/- | 08-02-2025 |

తేది : 13 ఫిబ్రవరి 2025
ప్రదేశం : తెలంగాణ

సం/-
అధీకృత అధికారి
మనప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

# డ్రగ్స్‌తో భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు

★వరంగల్ సిటీ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ జా.... ★వరంగల్లో ఉత్సాహంగా 2కె రన్



**వరంగల్ (సాక్ష్యం న్యూస్) ఫిబ్రవరి 12 :** యువత సరదా కోసం డ్రగ్స్ అలవాటు చేసుకొని బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని వరంగల్ సిటీ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ జా అన్నారు. బుధవారం తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టిఎస్ జెయు) వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వరంగల్ పోచమ్మ మైదాన్ జంక్షన్ నుంచి కాకతీయ మెడికల్ కళాశాల వరకు 2కే రన్ నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్జా మరియు బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే హాజరయ్యారు. ఈసందర్భంగా అతిథులచే రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం నారగౌని, ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, ఎన్ యు జె (ఐ) జాతీయ కార్యదర్శి మెరుగు చంద్ర మోహన్, జిల్లా కమిటీ భాద్యులతో లతో కలిసి జెండా ఊపి 2కే రన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ డ్రగ్స్ మహమ్మారికి బానిసలై యువత నీరు గారిపోతున్నారని అన్నారు. సరదాగా కిక్ కోసమో, థ్రిల్ కోసమో మొదలయ్యే మత్తు మందుల అలవాట్లు యువత పాలిట శాపాలుగా మారుతున్నాయన్నారు. డ్రగ్స్ విషవలయంలోచిక్కుకుంటున్న యువత కెరీర్ సర్వనాశనంఅవుతోందన్నారు. డ్రగ్స్ వ్యసనాల్ని వదులుకోలేని కొందరు బలవన్మరణాలకు పాల్పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి వారిని బయట పడేసేందుకు సామాజిక సంస్థలు తమవంతుగా కృషి చేయాలని సూచించారు. ఇందులో భాగంగా టీఎస్ జెయు చేస్తున్న కృషిని ఆయన ప్రశంసించారు. వరంగల్ నగర పాలక సంస్థ కమిషనర్ అశ్విని తానాజీ మాట్లాడుతూ డ్రగ్స్ మహమ్మారి యువత భవితవ్యాన్ని ఛిన్నాభిన్నం చేస్తోందన్నారు. దేశ అభివృద్ధికి తోడ్పడాల్సిన విద్యార్థులు మత్తు పదార్థాలకు అలవాటు పడి వారి జీవితాలను చిత్తు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని జన్మలకంటే మానవజన్మ ఎత్తడం అదృష్టమని ఆమె అన్నారు. ప్రతి ఒక్కరూ జీవితంలో ఉన్నత స్థానాలకు రావాలని కలలు కనాలి, వాటిని నిజంచేసుకోవాలన్నారు. కానీ కొందరు డ్రగ్స్ మహమ్మారి ఊబిలో చిక్కుకోవడం తీవ్రంగా కలిచి వేసిందన్నారు. ప్రభుత్వం డ్రగ్స్ సరఫరా, వినియోగంపై కఠిన చర్యలు తీసుకుంటుందని ఆమె గుర్తు చేశారు.టీఎస్ జెయు రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం నారగౌని మాట్లాడుతూ డ్రగ్స్ మహమ్మారి మన రాష్ట్రంతో పాటు ప్రపంచాన్ని గడగడలాడిస్తోందని అన్నారు. మాదక ద్రవ్యాల బారిన పడి ఎన్నో కుటుంబాలు నాశనం అవుతున్నాయని పేర్కొన్నారు. డ్రగ్స్ మత్తులో విచక్షణ కోల్పోయి బాలికల పైఅత్యాచారాలకుపాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మాదక ద్రవ్యాలు వినియోగించడం వల్ల మన మానసికంగా, శారీరకంగా కుంగుబాటుకు లోనవుతామని తెలిపారు. డ్రగ్స్ వల్ల జీవితాలు రోడ్డున పడతాయని అన్నారు.డ్రగ్స్ అలవాటు పడిన వారు మాత్రమే కాకుండా వారి కుటుంబ సభ్యుల జీవితాలు సైతం రోడ్డు పడతాయని అన్నారు. విద్యార్థులు జీవితంలో ఎదిగి మంచి కుటుంబంతో సంతోషంగా బతకాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న డ్రగ్స్ నిర్మూలన కోసం తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ ఆధ్వర్యంలో కోటి మందిని చైతన్యవంతం చేయాలని లక్ష్యంతో కృషి చేస్తున్నామని తెలిపారు.ఇందులో భాగంగా వరంగల్ ప్రారంభించిన ఈ ఉద్యమాన్ని రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు విస్తరిస్తామని చెప్పారు. దశలవారీగా అన్ని జిల్లాలలో ప్రజలను చైతన్యవంతం చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. టీఎస్ జేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టులుగా కేవలం వార్తలు రాసేందుకే పరిమితం కాకుండా సామాజిక బాధ్యతగా ప్రభుత్వానికి మద్దతుగా డ్రగ్స్ వినియోగంపై టిఎస్ జెయు ఆధ్వర్యంలో ప్రజల్లో చైతన్యం తెస్తున్నామన్నారు. ఇందుకు సహకరించిన ప్రభుత్వ సంస్థల అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా అధ్యక్షుడు కందికొండ మోహన్, ప్రధాన కార్యదర్శి ఆవునూరి కుమారస్వామి అతిథులను స్వాగతించి శాలువా మెమొంటోతో సత్కరించడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా ఉన్నతాధికారులు వరంగల్ ఏసిపి మందిరం నాయక్ ఎమ్మార్వో ఎండి ఇక్బాల్ కెఎంసి ప్రిన్సిపల్ రామ్ కుమార్ రెడ్డి సిఐలు గోపి షుగర్ వెంకటరత్నం రమేష్ ట్రాఫిక్ సిఐ రామకృష్ణ నార్కోటిక్ సీఐ రవీందర్ డిపిఆర్ఓ, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ హరి సింగ్ జూనియర్ జూడ అసోసియేషన్ బాధ్యులు ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు ఎన్సిసి కర్నాల్ కమాండెంట్ టీఎస్జీవోస్ బాధ్యులు రాజేష్ లైన్స్ క్లబ్ సభ్యులు రాజగోపాల్ మరియు యువజన సంఘాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు. ఇంత పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అన్ని వర్గాల వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే ములుగు భూపాలపల్లి జనగామ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల టిఎస్ జేయు యూనియన్ బాధ్యులు పాల్గొన్నారు.

రాష్ట్ర కమిటీ బాధ్యతలు తోకల అనిల్ కుమార్ నాగపురి నాగరాజు రావుల నరేష్ వరంగల్ జిల్లా కమిటీ బాధ్యులు కందికొండ మోహన్ ఆవునూరి కుమారస్వామి లిం గ భక్తిని కృష్ణ కందికొండ గంగరాజు ఈద శ్రీనాథ్ బత్తుల సత్యం నీరుటి శ్రీహరి కొడగాని మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.




## జాతీయస్థాయిలో ర్యాంకులు సాధించిన రేస్ ఐఐటి అకాడమీ

* రేస్ ఐఐటి అకాడమీ చైర్మన్ బాణాల వసంత వెంకటరెడ్డి

**కోదాడ ఫిబ్రవరి 12 (సాక్ష్యం)** దేశవ్యాప్తంగా ఇంజనీరింగ్ ప్రవేశాల కొరకై నిర్వహించిన జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో తమ కళాశాల విద్యార్థులు జాతీయస్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించినట్టు కోదాడ రేస్ ఐఐటి అకాడమీ చైర్మన్ బాణాల వసంత వెంకటరెడ్డి తెలిపారు. బుధవారం కళాశాలలో అత్యధిక పర్సంటైల్ సాధించిన విద్యార్థులు ఎస్. దీక్షిత 98.79, సూర్య ప్రకాష్ 98.43, ఎస్.డి హుజాఫా 98.34, పి రోహిత్ రెడ్డి 98.02, సిహెచ్ కేవిస్ స్వరూప్ రెడ్డి 96.14, కే మణికంఠ 96.12, పి వంశీ 96.11 పర్సంటైల్ సాధించిన విద్యార్థులను తల్లిదండ్రులు, అధ్యాపకులతో కలిసి అభినందించి విలేకరుల సమావేశంలో మాట్లాడారు స్వర్గీయ బాణాల వెంకట్ రెడ్డి ఆశయాల సాధన మేరకు ప్రతిభ కలిగిన పేద విద్యార్థులు విద్యకు దూరంకాకుండా ఉండాలని పేద,మధ్యతరగతి విద్యార్థులకు అందుబాటు ఫీజులతో కోదాడలోనే రేస్ కళాశాల స్థాపించి కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కృష్ణారావు, త్రివేణి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సిరికొండ శ్రీనివాసరావు విద్యార్థుల తల్లిదండ్రులు అధ్యాపకులు పాల్గొన్నారు.

## చేతకాకపోతే రాజీనామా చేయండి




*మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి..
*మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో రోడ్ల కోసం రాస్తారోకో నిర్వహించిన గ్రామ ప్రజలు

నారాయణఖేడ్ మండలంలోని అనంతసాగర్, సత్యగామ, అంత్వర్, జుక్కల్, చందాపూర్ గ్రామాలకు చెందిన ప్రజలు వారి గ్రామాలకు సంబంధించిన రోడ్లను నిర్మించాలని గౌరవ నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ..గత టీఆర్ఎస్ ప్రభుత్వంలో నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు గౌరవ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ ఆధ్వ ర్యంలో మాజీ మంత్రి హరీష్ రావు కృషి వల్ల నారాయ ణఖేడ్ నియోజకవర్గానికి అనేక నిధులు రాబట్టి అభివృ ద్ధి చేశారని గుర్తు చేశారు.అలాగే ఈ గ్రామాలకు సంబంధించిన రోడ్ల కోసం జీవో కూడా తీసుకువచ్చి నప్పుడు ప్రారంభించే లోపం ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చి నిర్లక్ష్యం అయినందువలన పనులు జరగలేదు అని నేను ఎమ్మెల్యేగా గెలుపొంది ఉంటే ఈపాటికి ఈ గ్రామాలకు సంబంధించిన రోడ్లు పనులు పూర్తి అయ్యేవని తెలిపారు.ఈ చేతకాని దద్దమ్మ ఎమ్మెల్యే మరియు ఎంపీ గెలుపొందిన సంవత్సరం గడిచిపోయిన ఇంకా వీటి పనులు ప్రారంభించక గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.మీకు దమ్ముంటే అభివృద్ధి చేయండి లేదంటే రాజీనామా చేయండి అని సవాలు చేశారు..

ఈ కార్యక్రమంలో తాజా మాజీ జెడ్పిటిసి లక్ష్మీ బాయి రవీందర్ నాయక్, మండల పార్టీ అధ్యక్షులు పర మేష్, ఉపాధ్యక్షులు నర్సింలు యాదవ్, తాజా మాజీ సర్పంచులు వెంకటేశం, రాజు, సల్మాన్, కృష్ణ,మాజీ ఎం పీటీసీ ముజామిల్, నాయకులు లక్ష్మణ్ రావు అడ్వకే ట్, రాజిరెడ్డి, రాములు, మహేష్, శ్రీను, సురేష్, రాములు, రవి, షమీం పటేల్, యూసుబ్, గోపాల్, బీరుగొండ, సంజీవరెడ్డి, లక్ష్మణ్, మల్లయ్య, అంజ య్య, రాజు, రాజేందర్రావు, వినయ్, నర్సింలు, సాయి లు, అంజ య్య, తదితరులు ఉన్నారు.

## అభయ ఆంజనేయ దేవాలయ నూతన కమిటీ ఎన్నిక



**కోదాడ ఫిబ్రవరి 12;** సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలోని శ్రీరంగాపురం జంక్షన్ వద్ద ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం నూతన కమిటీ ఎన్నికల్లో భాగంగా కుర్రి గోపయ్య యాదవ్ ను కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్నేని వెంకటరత్నం బాబు.కందుల కోటేశ్వరరావు.. చిత్తలూరి శివయ్య.మరియు గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఈనెల ఫిబ్రవరి 22. 23 తేదీన జరగబోయే వార్షికోత్సవం సందర్భంగా ఎర్నేని వెంకటరత్నం బాబు అన్నదాన కార్యక్రమం చేస్తానని వాగ్దానం చేయడం జరిగింది. అనంతరం కొర్రి గోపయ్య యాదవ్ మాట్లాడుతూ.. నా మీద నమ్మకంతో కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి శ్రీ అభయాంజనేయ దేవాలయం చైర్మన్ నియమించడానికి కృతజ్ఞతలు తెలిపారు. గుడి బలోపేతానికి నా శ్రేయ శక్తుల కృషి చేస్తానని అన్నారు.

## నిర్దేశిత లక్ష్యాలను చేరుకోకుంటే చర్యలు తప్పవు




* బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే
* పన్ను వసూళ్లపై అధికారులతో సమీక్షా సమావేశం

**వరంగల్, 12ఫిబ్రవరి(సాక్ష్యం న్యూస్ ):** నిర్దేశిత పన్ను వసూళ్ల లక్ష్యాలను చేరుకోకుంటే చర్యలు తప్పవని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. బుధవారం పన్ను వసూళ్ల పురోగతి పై ప్రధాన కార్యాలయం లో రెవెన్యూ అధికారులతో జరిగిన సమావేశం లో కమిషనర్ సమీక్షించి సమర్థవంతంగా వసూళ్లు జరపడానికి తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ గత వారం నిర్వహించిన పన్ను వసూళ్ల సమావేశ అనంతరం పన్నుల వసూళ్ల తీరు ఆశాజనకం గా లేదని అసంతృప్తి వ్యక్తం చేస్తూ వచ్చే వారం లోగా పన్ను వసూళ్ల లో పురోగతి లేకుంటే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ప్రతి రోజు పన్ను వసూళ్ల తీరును డిప్యూటీ కమిషనర్ లు క్షేత్ర స్థాయి లో పర్యటించి పన్ను వసూళ్లు పై దృష్టి సారించాలని, ఆర్ ఓ లు డిప్యూటీ కమిషనర్ లు బాధ్యతాయుతంగా పన్ను వసూళ్లు జరిపేలా చూడాలని కమిషనర్ అన్నారు. ప్రాపర్టీ టాక్స్ వసూళ్ల లక్ష్యం 117. 34 కోట్లు కాగా ఇప్పటివరకు 48.27 కోట్లు అనగా 41.4% జరిగినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా, డిప్యూటీ కమిషనర్లు రవీందర్, ప్రసన్న రాణి, రాజేశ్వర్ లతో పాటు పన్నుల అధికారి రామకృష్ణ ఆర్ ఓ లు షేహజాది బేగం శ్రీని వాస్ యూసుఫొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బంగారు పథకాలు,వెండి పథకాలు



**హయత్ నగర్. లక్ష్మారెడ్డి పాలెం సాక్ష్యం న్యూస్12:** లక్ష్మారెడ్డి పాలెం నేషనల్ హైవే పై ఉన్న క్యాండర్ సైన్ ఐ సీనియర్ సెకండరీ స్కూల్ సీబీఎస్ఈ. కి పథకాల పంట 2024 2025 గాను విద్యార్థిని విద్యార్థులు ఒలంపియాడ్స్ లో బంగారు మరియు వెండి సాధించారు పథకాలను సాధించారు ఇట్టి పథకాలలో స్పెల్ బి. ఏ ఆర్ ఓ. ఐ జి కే ఓ. మరియు నాసా లోని పథకాలు అలాగే క్యాష్ ప్రైస్ కూడా సాధించారు. 239. బంగారు పథకాలు.125. వెండి పథకాలు .122. కాంస్యం పథకాలు ఫస్ట్ క్లాస్ నుండి. టెన్త్ క్లాస్ వరకు. ఇట్టి పథకాలను సాధించారు అదేవిధంగా స్కూల్ చైర్మన్ ఈ మల్లారెడ్డి మాట్లాడుతూ మా విద్యార్థిని విద్యార్థులకు చదువు క్రమశిక్షణతో పాటు ఇలాంటి. కాంపిటీషన్ ఎగ్జామ్స్ నిర్వహించడంలో మా స్కూల్ టీచర్స్ ఎంతగానో శ్రద్ధ వహించారు ప్రతి విద్యార్థిని విద్యార్థులకు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఇలాంటి ఎగ్జామ్స్ నిర్వహించారు వారి శ్రద్ధకు బహుమానంగా ఇలాంటి పథకాలని క్యాష్ ప్రైస్ ని మా విద్యార్థిని విద్యార్థులు సాధించారని వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఇట్టి కార్యక్రమంలో. వైస్ చైర్మన్. కేసీ రామయ్య. ప్రిన్సిపల్. లక్ష్మయ్య. టీచర్స్. సులోచన. విజయలక్ష్మి. మంజుల. శ్రీ కల. సరిత. శ్వేత. వెంకట్ రెడ్డి. బాలరాజ్. శ్రీపతి. పి టి రాజు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల కళ్ళలో ఆనందం చూడడమే ప్రభుత్వ లక్ష్యం



* ప్రభుత్వంపై ప్రతిపక్షాలు దుష్ప్రచారం చేయడం సిగ్గుచేటు
* సొంత ఖర్చులతో కాల్వలో బండ తొలగించి సాగునీరు అందిస్తున్నాం
*పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి

**సాక్ష్యంన్యూస్ ఫిబ్రవరి12 దంతాలపల్లి(తొర్రూరు)** ప్రతినిధిరైతుల కళ్ళల్లో ఆనందం చూడడమే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ ప్రధానలక్ష్యమని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. మండలంలోని కర్కాల గ్రామంలో ఇటీవల సాగునీటి కొరత సమస్య ఉండడంతో ఉన్నత అధికారులతో మాట్లాడి బయన్న వాగు రిజర్వాయర్ నుండి పాలేరు వాగుకు నీటివిడుదల చేయించారు. బుధవారం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కర్కాల చెక్ డ్యామ్ పరిశీలించి పసుపు,కుంకుమ,పూలు చల్లి పూజలు నిర్వహించారు. వెలికట్ట శివారు పెద్దమంగ్య తండా పరిధిలోని ఎస్సారెస్పీ కాలువ మధ్యలో పెద్ద బండ ఉండడంతో సాగునీటి ప్రవాహానికి అంతరాయం ఏర్పడడం వల్ల రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో తన సొంత ఖర్చుతో బండలు తొలగించి పూడికతీత పనులు చేయించి రైతులకు సాగునీరు అందేలా పనులు చేపట్టారు.పనులు పూర్తి కావడంతో రైతులతో కలిసి ఎమ్మెల్యే సాగునీటి కాలువలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ రైతుల సంక్షేమమే తమ ప్రజాప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు.సాగునీటి సమస్య రాకుండా అధికారులతో మాట్లాడి బయన్న రిజర్వాయర్ ద్వారా నీటిని విడుదల చేయిస్తే బిఆర్ఎస్ నాయకులు తాము సాగునీరు అందించామని ప్రచారం చేయడం సిగ్గుచేటన్నారు. రైతులకు అందుబాటులో ఉండి కష్టపడేది ప్రజా ప్రభుత్వమైతే తాము చేశామని ప్రతిపక్షాలు ప్రచారం చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు.సాగునీరు అందించేందుకు అధికారులతో మాట్లాడి మైలారం రిజర్వాయర్ ద్వారా 8 చెక్ డ్యామ్ లను నింపడం జరిగిందన్నారు.పెద్ద మంగ్య తండ పరిధిలో కెనాల్ కాలువలో గత ప్రభుత్వ కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం వల్ల మధ్యలో బండ ఉండడంతో వదిలిపోయారని, దీంతో రైతులు నష్టపోకుండా తన సొంత ఖర్చుతో బండను తొలగించి సాగు నీటిని అందించామన్నారు. మా ప్రభుత్వం చేసిన పనులను బిఆర్ఎస్ నాయకులు చేస్తున్నట్లు గొప్పలు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు.ఇప్పటికైనా మతిభ్రమించి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంపై దుష్ప్రచారాలు చేయడం మానుకోవాలని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తొర్రూర్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి,టిపిసిసి మాజీ సభ్యుడు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి,కాంగ్రెస్ జిల్లా నాయకులు గంజి విజయపాల్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, తొర్రూర్ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్య, కాంగ్రెస్ నాయకులు చిత్తలూరి శ్రీనివాస్ గౌడ్, అనుమాండ్ల నరేందర్ రెడ్డి, ధరావత్ సోమన్న, మాలోత్ సునీత రాజేందర్, కిషన్ యాదవ్, గౌతమ్ రెడ్డి, ప్రసాద్,ఎర్ర వెంకటరెడ్డి, వెంకన్న యాదవ్,అలువాల సోమయ్య, ఎర్ర మల్లారెడ్డి, జాటోత్ రవి నాయక్, జాటోత్ రాం లాల్, జాటోత్ సంతోష్,జాటోత్ శీను, యూత్ నాయకులు రాజేష్ యాదవ్, మహేష్ యాదవ్, ప్రవీణ్ నాయక్, పరశురాములు, రమేష్ నాయక్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఐఐటి జేఈఈమెయిన్స్ లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన ఎన్ఆర్ఎస్ కాలేజ్



**కోదాడ ఫిబ్రవరి 12 (సాక్ష్యం)** జాతీయస్థాయి ప్రవేశ పరీక్ష ఐఐటి మెయిన్స్ ఫలితాలను మంగళవారం ప్రకటించారు. ఈ ఫలితాలలో కోదాడ పట్టణానికి చెందిన ఎన్ఆర్ఎస్ ఐఐటి అండ్ మెడికల్ అకాడమికి చెందిన విద్యార్థి కొలిశెట్టి వంశీ 95.37 పర్సంటేయల్ తో అత్యుత్తమ ప్రతిభ కనబరిచాడు. వంశీతోపాటు కళాశాల చెందిన పలువురు విద్యార్థులు 90 పర్సంటైల్ తో మంచి ఫలితాలు సాధించారు. సాధారణ స్థాయిలో వున్న విద్యార్థులతో ఈ విధంగా అత్యుత్తమ ఫలితాలు సాధించినట్లు కళాశాల చైర్మన్ వడ్డే రాజేష్ చౌదరి, డైరెక్టర్ మనోహర్ రెడ్డి, కరస్పాండెంట్ వేణు గోపాల్ లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలేజ్ స్థాపించిన మొదటి బ్యాచ్ లోనే తమ కళాశాల విద్యార్థులు మంచి ఫలితాలు సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులతో జాతీయస్థాయిలో ర్యాంకులు సాధించాలనే తమ ఆశయ సాధనకు ఈ ఫలితాలు ప్రోత్సాహం అందించాయని తెలిపారు. మంచి విద్యాబోధన, అంకితభావం కల అధ్యాపకులతో తాము సాధారణ స్థాయిలో వున్న విద్యార్థులతో ఈ ఫలితాలు సాధించినట్లు వారు తెలిపారు. ఇందుకు సహకరించిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీరంగాపురం అభయాంజనేయ స్వామి దేవాలయ కమిటీ నూతన అధ్యక్షునిగా కుర్రి గోపయ్య యాదవ్

* ఎమ్మెల్యే పద్మావతి ఆదేశాల మేరకు నూతన కమిటీని నియామకం చేసిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎర్నేని, మునిసిపల్ మాజీ వైస్ చైర్మన్ కందుల
* ఎమ్మెల్యే సహకారంతో ఆలయ అభివృద్ధికి కృషి చేస్తాం.

**కోదాడ ఫిబ్రవరి 12 (సాక్షం)** కోదాడ పట్టణ పరిధిలోని శ్రీరంగాపురం అభయాంజనేయ స్వామి ఆలయ నూతన కమిటీని కోదాడ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్నేని వెంకటరత్నం బాబు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, నాయకులు చిత్తలూరు శివయ్య గ్రామ పెద్దల సమక్షంలో ఎమ్మెల్యే పద్మావతి ఆదేశాల మేరకు నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. చైర్మన్గా గ్రామానికి చెందిన కుర్రి గోపయ్య యాదవ్ ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్ కుర్రి గోపయ్య యాదవ్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే పద్మావతి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎర్నేని వెంకటరత్నం బాబు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు గ్రామ పెద్దలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు నాయకుల అందరి సహకారంతో ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు అనంతరం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్నేని బాబు మాట్లాడుతూ నూతన పాలక వర్గానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ఈనెల 22 23 తేదీల్లో జరగబోయే వార్షికోత్సవానికి అన్నదానం చేస్తానని ఆయన హామీ ఇచ్చారు నూతన కమిటీకి అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు ఉన్నారు.



## ఎమ్మార్పిఎస్ అధినేత, పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగను కలిసిన అలిగే జీవన్



**సాక్ష్యం న్యూస్ నారాయణఖేడ్...ఫిబ్రవరి 12:** పద్మ శ్రీ, ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగను నారాయణఖేడ్ నియోజకవర్గ కన్వీనర్, న్యాయవాది అలిగే జీవన్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అలిగే జీవన్ మాట్లాడుతూ ముప్పై ఏండ్ల సుదీర్ఘ పోరాటం, వర్గీకరణ సాధన, పద్మ శ్రీ అవార్డు, సామాజిక ఉద్యమాల సారధి మంద కృష్ణ మాదిగ ను నారాయణఖేడ్ నియోజకవర్గంకు రావాలని కోరడం జరిగింది. త్వరలో భారీ భహిరంగ సభ తహసీల్దార్ గ్రౌండ్ లో నిర్వహిస్తామని అలిగే జీవన్ తెలిపారు. ఈ కార్యక్రమం లో నియోజకవర్గ నాయకులు కిష్టాపూర్ సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులలో సైన్స్ ఎగ్జిబిట్స్ మరియు సాంకేతిక అంశాల అవగాహన



**సాక్ష్యంన్యూస్ ఫిబ్రవరి12 (దంతాలపల్లి ప్రతినిధి)** పీఎం శ్రీ పథకంలో భాగస్వామ్యమైన పాఠశాలలో భాగంగా జడ్.పి.హెచ్.ఎస్ దంతాలపల్లి విద్యార్థిని విద్యార్థులను తొర్రూర్ పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ నందు అటల్ టింకరింగ్ ల్యాబ్ ను సందర్శింప చేశారు. అక్కడ విద్యార్థులు సైన్స్ ఎగ్జిబిట్స్ మరియు సాంకేతిక అంశాల గురించి తెలుసుకున్నారు.ఇటువంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులలో విద్యతోపాటు శాస్త్రీయ దృక్పథవైఖరి మరియు సృజనాత్మకత అలవడి వారు సాంకేతిక పరిజ్ఞానం వైపు వెళ్తారని దంతాలపల్లి ప్రధానోపాధ్యాయులు పి.వేణుమాధవ్ రెడ్డి తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ కరస్పాండెంట్ దేవేందర్ రెడ్డి,ప్రిన్సిపల్ నాగేశ్వర్ రావు మరియు దంతాలపల్లి హై స్కూల్ ఉపాధ్యాయులు మంజుల,వేణుగోపాల్, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పారామిలటరీలో ఎస్‌బీఐ ఫౌండేషన్ శిక్షణ

**నారాయణఖేడ్, ఫిబ్రవరి 12(సాక్ష్యం న్యూస్ ):** భవిష్య భారత్ స్వచ్ఛంద సంస్థ ఎస్ బి ఐ ఫౌండేషన్ సహకారంతో ఆర్మీ, పారామిలటరీలో చేరాలి అనుకునే యువతకు 2 నెలల వసతితో కూడిన ఉచిత శిక్షణ ఇస్తున్నారు. 8 బ్యాచ్‌లు పూర్తి చేసుకొని త్వరలో ప్రారంభమయ్యే 9వ బ్యాచ్ కొరకు ఆన్లైన్ దరఖాస్తులు కోరుతోంది. అగ్నివీర్, ఎస్ఎస్సి జీడి, ఆర్పిఎఫ్ , బిఎస్ఎఫ్, సిఆర్పిఎఫ్ వంటి పారామిలటరీ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు మంచి అవకాశాలు ఎస్ బీఐ ఫౌండేషన్ కల్పిస్తుంది. మరిన్ని వివరాలకు 86883-81401, 86882-06449, 63028-21327 ఈ నెంబర్లకి సంప్రదించవచ్చు.

## ముఖ్యమంత్రి,మంత్రి,ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం



**చిట్యాల ఫిబ్రవరి 12(సాక్ష్యం);** చిట్యాల పట్టణంలో బేడ బుడగ జంగాల కాలనీలో ఎస్సీ ఉపకులాల ఏబిసిడి వర్గీకరణ చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం చిత్రపటాలకు పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి,నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు,కోనేటి కృష్ణ, ఏర్పుల పరమేష్ ,ఎద్దులకృష్ణ కోసనపు అశోక్,ఎస్ కే ఇబ్రహీం, బేడ బుడగ జంగాల నాయకులు కళ్లెం నరసింహ,సల్ల రాజు,సిరిశాల లింగస్వామి,కళ్లెం వెంకటేష్,సిరిశాల నరసింహ,కళ్లెం అశోక్, రామచంద్రం, కళ్లెం కృష్ణ సల్ల యాదగిరికళ్లెం మారయ్య కళ్లెం రామలింగం తదితరులుపాల్గొనడం జరిగింది.

## అభయ ఆంజనేయ స్వామి ఆశీస్సులు మండల ప్రజలందరికీ ఉండాలి



కాంగ్రెస్ మండల కమిటీ చిటమట రఘు

**ములుగు ప్రతినిధి ఫిబ్రవరి 12(సాక్ష్యం)** ములుగు జిల్లా ఏటూరు నాగారం ఓడవాడ అభయాంజనేయ స్వామి హనుమాన్ గుడి మూడుసంవత్సరాలు పూర్తి చేసుకుని ఆంజనేయస్వామి వారోత్సవాలు నిర్వహిస్తున్న సందర్భంగా ఏటూరు నాగారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరై పూజలలో పాల్గొని ప్రజలు ఎల్లవేళలా ఆయురారో గ్యాలతో వ్యాపార వృద్ధిలో అందరూ కూడా సుఖసంతోషాలతో ఉండాలని హోమం పూజలలో పాల్గొనడం జరిగింది. ఆంజనేయ స్వామి గుడి నిర్మాణానికి ఎల్లవేళలా కృషి చేయడానికి మా వంతు సహకారాలు అందిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి అయూబ్ ఖాన్, శివాలయం గుడి చైర్మన్ మడుగురి ప్రసాద్, తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ డైరెక్టర్ వసంత శ్రీనివాస్,జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి ఖలీల్ ఖాన్, జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్, జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వావిలాల నరసింహారావు, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య,, ఉప సర్పంచ్ కార్ల అరుణ, కాంగ్రెస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు కాట్కూరి రాధిక,జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య, కొండకోర్ల పోశాలు, కర్నె సత్యం, దొంగిరీ మధు, చెల వినయ్, మండల ఉపాధ్యక్షులు రియాజ్ కుక్కల రాములు, చేన్నం ఎల్లయ్య, కార్ల తరుణ్ ,స్థానిక కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన మాజీ డిఎస్పీ గంగాధర్..

**అర్మూర్, ఫిబ్రవరి 12 (సాక్ష్యం) :** మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాల పట్టబద్రుల నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉన్న ఎం. గంగాధర్ బుధవారం నాడు ఐటీ, పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ నుంచి విరమించుకున్నట్టు ప్రకటించారు. అర్మూర్ పట్టణానికి చెందిన ఈయన ఇటీవల డిఎస్పీ పదవికి ఆయన రాజీనామా చేసిన విషయం తెలిసిందే. సీనియర్ కాంగ్రెస్ నేత వి.హన్మంతరావుతో పాటు సెక్రటేరియట్ కు వచ్చిన గంగాధర్ కు మంత్రి శ్రీధర్ బాబు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ అధికార అభ్యర్థి డా. వి.నరేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేయాల్సిందిగా మంత్రి ఆయనకు సూచించారు. రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఉన్నారు.

## బహిష్కరణకు గురైన వ్యక్తులు అసెంబ్లీ టైగర్ ఓంకార్ పేరు ఉచ్చరించే అర్హత లేదు

### కమ్యూనిస్టుల ఐక్యతకు ఎంసిపిఐ(యు) నిరంతర కృషి

### ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి



**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో మల్లేష్ (సాక్ష్యం న్యూస్):** అమరజీవి అసెంబ్లీ టైగర్ కామ్రేడ్ మాజీ ఎమ్మెల్యే మద్ది కాయల ఓంకార్ స్థాపించిన పార్టీ నియమ నిబంధనలకు తూట్లు పొడిచి బహిష్కరణకు గురైన వ్యక్తులు కామ్రేడ్ ఓంకార్ పేరుగాని ఎం సిపిఐ పేరు గాని ఉపయోగించుకునే నైతిక అర్హత హక్కు లేవని అలాంటి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఎం సి పి ఐ (యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి అన్నారు. వరంగల్ అండర్ బ్రిడ్జి ప్రాంతంలోని ఓంకార్ భవన్ లో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి మాట్లాడుతూ కేంద్రంలో మోడీ అధికారం చేపట్టాక మనువాద నియంతృత్వం పెరిగిపోతున్నదని దోపిడీకి వ్యతిరేకంగా ప్రజాస్వామ్య పరిరక్షణకు మతోన్మాదాన్ని వ్యతిరేకిస్తూ ప్రచార ఆందోళన పోరాటాలకు ముందుకు సాగలేని పరిస్థితి నెలకొన్నదని ఇలాంటి పరిస్థితుల్లో కమ్యూనిస్టులు ఐక్యంగా ముందుకు సాగే విధంగా కృషి పెంచాలన్నారు. చిన్నచిన్న విభేదాలతో చీలిపోయిన కమ్యూనిస్టు పార్టీలు ఒకటిగా కలిసి పోవాలని ఆ దిశలో అమరజీవి అసెంబ్లీ టైగర్ మద్ది కాయల ఓంకార్ ముందు పీఠాన నిలిచి ఎం సి పి పార్టీని స్థాపించి ఎం సి పి ఐ గా ఏం సిపిఐ(యు)గా రూపాంతరం చెందిందన్నారు. ఎన్నో త్యాగాలతో ఎం సి పి, ఎం సి పి ఐ ప్రస్తుతం ఎం సిపిఐ(యు) గా ప్రజా పోరాటాల నిర్వహిస్తూ దేశవ్యాప్త కార్యక్రమాలను చేపడుతున్నదని నీతికి నిజాయితీకి విలువలకు కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు మహనీయుడు మార్క్సిస్టు యోధుడు కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ స్థాపించిన పార్టీ ఆశయాల సాధనలో ముందుకు సాగుతామని చెప్పి ఆచరణలో అందుకు విరుద్ధంగా పని చేసిన మోర్తాల చందర్ రావు , సింగతి సాంబయ్య లాంటి వ్యక్తులు పార్టీ నుంచి బహిష్కరణకు గురై సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ మళ్లీ వాళ్ల జీవనోపాధి ఉనికి కోసం ఓంకార్ పేరు ఉచ్చరిస్తూ కల్లబొల్లి మాటలు చెబుతూ ప్రజల్లోకి రావాలని ప్రయత్నిస్తున్నారని అలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు .ఇప్పటికే మోర్తాల చందర్ రావు తెలంగాణ రైతు సంఘం పేరుతో దాతల వద్ద లక్షలాది రూపాయలు వసూలు చేసి రైతుల కోసం అని చెప్పి నమ్మించి రైతు భవన్ నిర్మించి అట్టి భవనాన్ని చివరకు తన సొంత అల్లుడి పేరుపై రిజిస్ట్రేషన్ చేయించి కాజే చేయాలని చూస్తున్న మోసకారి అని విమర్శించారు. అలాంటి విలువలు కట్టుబాట్లు లేని వ్యక్తులు ఓంకార్ పేరును గాని ఓంకార్ స్థాపించిన ఎం సి పి, ఎం సి పి ఐ, ఎంసిపిఐ(యు) పేర్లను వాడుకునే హక్కు లేదని ఇలాంటి పద్ధతి మానుకోకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు.గతంలోనే జిల్లా ఎన్నికల అధికారి అయిన జిల్లా కలెక్టర్ కి పార్టీ వీళ్ళ తప్పుడు పద్ధతులపై, అక్రమాలపై పిర్యాదు చేసింది అని, జాతీయ, రాష్ట్ర ఎన్నికల కమీషన్ లో రిజిస్టర్ పార్టీ అయిన యంసిపిఐ(యు) పార్టీ హక్కులను కాపాడటం ఎన్నికల కమిషన్ అధికారులపై ఉందన్నారు.చట్ట రీత్యా వీరిపై కఠిన చర్యలు తీసుకోవాలని యంసిపిఐ(యు) తరుపున డిమాండ్ చేస్తున్నామన్నారు.ఈ సమావేశంలో వరంగల్ హనుమకొండ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ ఎన్ రెడ్డి హంసారెడ్డి రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోనె కుమారస్వామి మంద రవి జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్ రాష్ట్ర కమిటీ సభ్యులు నీల రవీందర్ కన్నం వెంకన్న నగర కార్యదర్శి సుంచు జగదీశ్వర్ బిఎల్ఎఫ్ కన్వీనర్ ఐతం నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## మినీ మేడారం జాతరలో పటిష్ట భద్రత ఏర్పాటు

### ములుగు జిల్లా ఎస్పీ శబరిష్

**ములుగు ప్రతినిధి ఫిబ్రవరి 12 (సాక్ష్యం)** ములుగు జిల్లాలో జరుగుతున్నటువంటి మినీ మేడారం జాతర సందర్భంగా పోలీసు డిపార్ట్మెంట్ పటిష్ట భద్రతను ఏర్పాటు చేశారు. ఆఫీసర్ నుంచి మొదలుకొని కిందిస్థాయి సిబ్బంది వరకు దాదాపు 1000 మందికి ఈ మినీ మేడారం లో బందోబస్తు వేయడం జరిగింది. ఇట్టి బందోబస్తు కోసం ఖమ్మం, మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం మరియు భూపాలపల్లి జిల్లాల నుంచి సిబ్బంది వచ్చారు.ఇట్టి బందోబస్తు లో ముఖ్యంగా నాలుగు అంశాలపై దృష్టి సారించారు.

**ట్రాఫిక్ కంట్రోల్**

ట్రాఫిక్ కంట్రోల్ లో భాగంగా సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల సౌకర్యార్థం డైవర్షన్ పాయింట్లు, పార్కింగ్ సౌకర్యాలను ఏర్పాటు చేశారు. రోడ్లమీద పార్కింగ్ చేయకుండా ఎప్పటికప్పుడు సమీక్షించే విధంగా బైక్ పెట్రోలింగ్ పార్టీలను ఏర్పాటు చేశారు. డ్రోన్ ల ద్వారా, అలాగే కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా ట్రాఫిక్ ను ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తూ ఉంటారు. అనుకోని సందర్భంలో ఏదైనా వెహికల్ సమస్య వలన ఎక్కడైనా ట్రాఫిక్ జామ్ అయితే వెంటనే ట్రాఫిక్ జామ్ క్లియర్ చేయడానికి వీలుగా జెసిబిలను, టోయింగ్ వెహికల్స్ ను సిద్ధంగా ఉంచారు.

**క్రౌడ్ మేనేజ్మెంట్:** మేడారంకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా క్యూలైన్లు ఏర్పాటు చేశారు. క్యూలైన్లలో మరియు గద్దెల వద్ద బందోబస్తు చేసే సిబ్బంది భక్తులతో సత్ప్రవర్తన కలిగి ఉండాలని, భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలని సిబ్బందికి దిశా నిర్దేశం చేయడం జరిగింది.

**క్రైమ్ కంట్రోల్:**

మేడారంకు వచ్చే భక్తుల రద్దీ దృష్ట్యా ఎటువంటి నేరాలు జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టడం జరిగింది. క్రైమ్ స్టాప్ గద్దెల వద్ద, జంపన్న వాగు పరిసర ప్రాంతాలలో అలాగే క్యూలైన్లలో మఫ్టీలలో తమ విధులు నిర్వహిస్తూ ఉంటారు ఎటువంటి దొంగతనాలు జరగకుండా నిత్యం పహారకాస్తు ఉంటారు. అలాగే పాత నేరస్తుల వివరాలను ప్రతి ఒక్క క్రైమ్ సిబ్బందికి తెలియపరచడం జరిగింది వారిని ఎప్పటికప్పుడు మానిటర్ చేస్తూ ఎవరైనా అనుమానితులుగా వ్యవహరిస్తే వెంటనే అదుపులోకి తీసుకునే విధంగా దిశా నిర్దేశం చేయడం జరిగింది. అలాగే పాత నేరస్తులను గుర్తుపట్టే విధంగా ఇన్ఫార్మర్లను ఏర్పాటు చేసుకోవడం జరిగింది.

**వివిఐపి సెక్యూరిటీ:** మినీ మేడారం జాతర సందర్భంగా వివిఐపీలు దర్శనానికి వచ్చే అవకాశం ఉన్నందున వారికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేయడం జరిగింది.

## కొండాయి గోవిందరాజులు





### ఐలపురం నాగులమ్మ. సారలమ్మ.జాతర ప్రారంభం

**ములుగు ప్రతినిధి ఫిబ్రవరి 12 (సాక్ష్యం)** ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం కొండాయి గ్రామంలో గోవిందరాజుల జాతర. ఐలాపురం నాగులమ్మ సారలమ్మ జాతర ప్రారంభమైంది. గోవిందరాజు ఆలయం నుంచి పూజారులు డోలి వాయిద్యాలతో ఘనంగా గోవిందరాజును తీసుకొని దొడ్లలోని సారలమ్మ ఆలయానికి బయలుదేరారు. ముందుగా మల్యాలలోని సమ్మక్క ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా బుదవారం అర్ధరాత్రి వరకు దొడ్లలోని సారలమ్మను కొండాయిలోని గద్దెపైకి చేర్చనున్నట్లు పూజారులు తెలిపారు. కాగా శివసత్తుల పూనకాలతో కొండాయి గ్రామం మారుమోగింది.

**జాతరకు భక్తులు పెద్ద ఎత్తున రావడం జరిగింది:** శ్రీ సారలమ్మ ప్రధాన పూజారి కాక వెంకటేశ్వర్లు శ్రీ గోవిందరాజుల నాగులమ్మ సారలమ్మ జాతరకు భక్తులు పెద్ద ఎత్తున రావడం తొ ప్రభుత్వం సకల సౌకర్యాలు కల్పించింది బుధవారం సాయంత్రం దొడ్ల గ్రామం నుంచి శ్రీ సారలమ్మ దేవతను పూజారి కాక వెంకటేశ్వర్లు గ్రామ పెద్దలు గ్రామ యూత్ కొండాయి గ్రామములో గద్దెల మీదకు తీసుకురావడం జరిగింది. నేడు గురువారం శ్రీ గోవిందరాజు శ్రీ నాగులమ్మ పూజారులు గుట్ట మీద నుంచి కొండయి గ్రామములో గద్దెల మీదకు పూజారులు తీసుకు వస్తారు ఈ జాతరకు ప్రభుత్వం ఏటూరు నాగారం నుంచి ప్రతిరోజు జాతరకు బస్సు సౌకర్యం కల్పించింది. జాతరకు వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించింది. జాతరకు 14వ తారీఖు నాడు పంచాయతీరాజ్ శాఖ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ శిశు సంక్షేమ శాఖ డాక్టర్ మంత్రివర్యులు సీతక్క వన దేవతలను దర్శించుకోనున్నారు.

## నిరంతరం పర్యవేక్షణ

### ములుగు ఎస్పి డా. శబరీష్. పి ఐపీఎస్

**ములుగు ప్రతినిధి ఫిబ్రవరి 12 (సాక్ష్యం)** ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ డా. శబరీష్ .పి ఐపిఎస్. ఆదేశించారు. ఏటూరు నాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ, ములుగు డి.ఎస్.పి రవీందర్, ఇన్స్పెక్టర్లు . సబ్ ఇన్స్పెక్టర్లతో నిర్వహించిన టెలి కాన్ఫరెన్స్ లో జిల్లా పోలీస్ అధికారులు ములుగు జిల్లా లోని మైనింగ్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఇసుక అక్రమ రవాణాను పూర్తిస్థాయిలో నిర్మూలించేలా పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు నిర్దేశించిన ప్రాంతాలలోనే రాయల్టీ రుసుము చెల్లించి ఇసుక తవ్వకాలు చేపట్టాలని తెలిపారు. ములుగు జిల్లా గోదావరి నదీ పరివాహక ప్రాంతమైనందున, ఇసుక అక్రమంగా తరలించే అవకాశాలు ఎక్కువగా ఉండటం వలన, జిల్లాలోని వాగులు, నది పరివాహక ప్రాంతాలలో ఇసుక అక్రమ తవ్వకాల ప్రాంతాలను గుర్తించి నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. ఆకస్మిక తనిఖీల ద్వారా ఇసుక అక్రమ రవాణాపై నిరంతరం పర్యవేక్షణ ఉంచాలన్నారు. ఇసుక అక్రమంగా రవాణా చేసినా, నిల్వ ఉంచినా వెంటనే చట్ట ప్రకారం జరిమానాలు విధించడం, కేసులు నమోదు చేయడం, వాహనాలను జప్తు చేయాలన్నారు. అధికారులంతా ఇసుక అక్రమ రవాణాపై నిరంతరం నిఘా ఉంచాలని సూచించారు. పోలీసు శాఖ, మైనింగ్ శాఖ అధికారుల సమన్వయంతో ఇసుక అక్రమ రవాణాను పూర్తిస్థాయిలో నిర్మూలించాలని ఆదేశించారు.

జీరో బిల్లులు, డబుల్ ట్రిప్, అదనపు లోడ్, నకిలీ బిల్లులు, తప్పుడు వాహనంలో రవాణా, తప్పుడు గ మ్యం స్దానం, అలాంటి ఉల్లంఘన అక్రమాలపై భారతీయ న్యాయ సంహిత చట్టాల కింద కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకో వాలని అన్నారు. ప్రదాన నిర్వాహకుల పేర్లను తప్పకుండా బయటకు తీసుకువచ్చి వారిపై కూడా చర్యలు తీసుకోవాలి అని అన్నారు.



## ఘనంగా ఆంజనేయ స్వామి వారోత్సవాలు



**ములుగు ప్రతినిధి ఫిబ్రవరి 12 (సాక్ష్యం)** ములుగు జిల్లా ఏటూరు నాగారం మండలం ఓడవాడ హనుమాన్ గుడి మూడు సంవత్సరాలు పూర్తి చేసుకుని ఆంజనేయస్వామి వారోత్సవాలు ఘనం గా నిర్వహించారు సందర్భంగా బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు హాజరై పూజలో పాల్గొని ప్రజలు ఎల్లవేళలా ఆయురారో గ్యాలతో వ్యాపార వృద్ధిలో అందరూ కూడా సుఖసంతోషాలతో ఉండాలని హోమం పూజలలో పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు కార్యకర్తలు. తదితరులు పాల్గొన్నారు.

## శబ్-ఎ-బరాత్ ఏర్పాట్లను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్



**నిజామాబాద్/ సాక్ష్యం** రాబోయే శబ్-ఎ-బరాత్ జగ్నే కి రా త్రి సందర్భంగా ముస్లిం భక్తులు తమ పూర్వీకుల సమాధులను సందర్శించి వారి కోసం ప్రత్యేక దువాలు చేసే సంప్రదాయం ఉంది. ఈ నేపథ్యంలో నిజామాబాద్ మున్సిపల్ కమిషనర్ బుధవారం ముస్లింల ఖబ్రస్తాన్లను స్వయంగా పరిశీలించారు.ఈ తనిఖీ సందర్భంగా లైటింగ్, పరిశుభ్రత, ఇతర సదుపాయాల ఏర్పాటు గురించి అధికారులకు పలు సూచనలు చేశారు. ముఖ్యంగా పడిపోయిన చెట్లు, ఎండిపోయిన మొక్కలు, చెత్తాచెదారం పూర్తిగా తొలగించాలని ఆదేశించారు. అదేవిధంగా అనవసరమైన గడ్డి, వృథా మొక్కలను వెంటనే తొలగించాలని స్పష్టం చేశారు.కమిషనర్ మున్సిపల్ సిబ్బందికి కఠినంగా ఆదేశాలు ఇచ్చి, శబ్-ఎ-బరాత్ సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని సూచించారు.

## అంగన్వాడీలలో సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్...

**నిజామాబాద్ కలెక్టరేట్, సాక్ష్యం, ఫిబ్రవరి 12:** మహిళా శిశు దివ్యాంగుల మరియు వయోవృద్దుల శాఖా తరపున బుధవారం పోషణ్ అభియాన్ సపోషిత్ గ్రామ పంచాయతీ పై సమన్వయ సమావేశం నిర్వహించారు. జిల్లా అడిషనల్ కలెక్టర్ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించ్చారు. అడిషనల్ కలెక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ సప్షిత్ గ్రామ పంచాయతీ లు గా ఎన్నికైన వాటిలో అన్ని అంగన్వాడీ కేంద్రాలలో మౌలిక వసతులు టాయ్ లెట్స్, మంచి నీటి సౌకర్యం, ఎలక్ట్రిసిటీ, పెరుగుదల పర్యవేక్షణ పిల్లలలో లోప పోషణ ని తగ్గించడం మొదలైన ఇండికేటర్స్ ని రాష్ట్ర, కేంద్ర శాఖ టీమ్స్ సందర్శన కీ వచ్చే వరకు అన్ని శాఖ ల సమన్వయము లో పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య శాఖా, గ్రామీనాభివృద్ధి శాఖా, పంచాయతీ రాజ్ శాఖా సి డి పి వో లు పోషణ్ అభియాన్ సిబ్బంది పాల్గొన్నారు.



# జేఈఈ మెయిన్ ఫలితాలలో నిజామాబాదు నారాయణ విద్యార్థినికి జిల్లా ఫస్ట్ ర్యాంక్



నిజామాబాదు సాక్ష్యం ప్రతినిధి ఫిబ్రవరి 12: నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఆధ్వర్యంలో నిర్వహించిన జేఈఈ మెయిన్స్ సెషన్ వన్ 2025 ఫలితాలలో నిజాంబాద్ నారాయణ జూనియర్ కళాశాల విద్యార్థిని పంచ మహేల్కర్ రియా 99.83 పర్సంటైల్ సాధించి నిజాంబాద్ జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిందని కళాశాల ఏజీఎం కుంట లక్ష్మిరెడ్డి గారు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం కూడా మా కళాశాల విద్యార్థి మర్రి హర్ష 99.62% సాధించి జిల్లా మొదటి స్థానంలో నిలిచాడని అదేవిధంగా గత సంవత్సరం అన్వేష్, మర్రి హర్ష ఇద్దరికీ ఐఐటి వారణాసి , ఐఐటి కాన్పూర్ లలో సీటు సాధించారని అదేవిధంగా ఇద్దరు విద్యార్థులు ఎన్ఐటి లలో సీటు సాధించారని అట్లాగే జేఈఈ మెయిన్ సెషన్ వన్ లో ఈ సంవత్సరం కూడా నిజాంబాద్ జిల్లా మొదటి స్థానంలో నిలవడం చాలా ఆనందనియమని , దీనికి విద్యార్థులు తల్లిదండ్రులు అట్లాగే మా కళాశాల ఐఐటి బృందము అందరి యొక్క కృషి వలన ఈ విజయం సాధ్యమైందని ఈ సందర్భంగా కళాశాల సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రవి గౌడ్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మేదరి శేఖర్, కోర్ డీన్ యు వి ప్రసాద్ జి ఎం శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు

# పేటా క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఈగ సంజీవరెడ్డి




నిజామాబాద్ స్పోర్ట్స్, సాక్ష్యం, ఫిబ్రవరి 12:జిల్లా వ్యాయామ ఉపాధ్యాయుల అసోసియేషన్ నూతన క్యాలెండర్ను జిల్లా ఒలంపిక్ సంఘం అధ్యక్షులు జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం చైర్మన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఈగ సంజీవరెడ్డి మాట్లాడుతూ జిల్లా వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం కు జిల్లా క్రీడాకారులకు క్రీడలను ప్రోత్సహించడానికి ఎల్లప్పుడు తమ వంతు సహాయంగా తను ముందుంటానని హామీ ఇచ్చారు. ఒలంపిక్ సంఘం భవనం పేట సంఘం భవనం నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో పేటా అధ్యక్షులు విద్యాసాగర్ రెడ్డి, అసోసియేట్ ప్రెసిడెంట్ సురేందర్ ట్రెజరర్ రాజేందర్ ఉపాధ్యక్షులు రాజేశ్వర్( రాజ్ కుమార్) సుదర్శన్ సునీత రాజేష్ శ్యామ్ నరేందర్ అనురాధ అజ్మత్ ఖాన్ జాయింట్ సెక్రెటరీ నరేంద్ర చారి, భూపతి మధుసూదన్ ఆశాజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి చిక్కాల శ్రీ వర్షినినీ అభినందించిన మండల విద్యాధికారి ఎం శ్రీనివాస్



నిజామాబాద్ స్పోర్ట్స్, సాక్ష్యం, ఫిబ్రవరి 12 : ఈనెల 13 నుండి 16 వరకు డిస్టిక్ స్పోర్ట్స్ కాంప్లెక్స్, శంబాజీ నగర్, మహారాష్ట్రలో జరుగుతున్న 68వ జాతీయ స్కూల్ గేమ్స్ సాఫ్ట్ బాల్ అండర్-14 పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తొర్లికొండ విద్యార్థిని చిక్కాల శ్రీ వర్షిని పాల్గొంటున్నట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ మర్కంటి గంగా మోహన్ తెలిపారు.ఈ సందర్భంగా జాతీయ పోటీలకు ఎంపికైన పాఠశాల విద్యార్థిని చిక్కాల శ్రీ వర్షిని నీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు జక్రాన్ పల్లి మండల విద్యాధికారి ఎం శ్రీనివాస్ అభినందించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇటీవల మెదక్ జిల్లాలో జరిగిన రాష్ట్ర పోటీలలో జిల్లా జట్టును మొదటి స్థానంలో నిలవడానికి కీలకపాత్ర పోషించి జాతీయ పోటీలకు ఎంపిక కావడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ జాతీయ పోటీలలో రాష్ట్ర జట్టు ప్రథమ స్థానంలో నిలపడానికి కృషి చేయాలి అన్నారు. పాఠశాల విద్యార్థులు రాష్ట్ర జాతీయ పోటీలను రాణిస్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సునీత, కృష్ణ, మాలతి, మరియు ఓ ఎస్ శేఖర్ లు పాల్గొన్నారు.

# ఘనంగా సంత్ రవిదాస్ వేడుకలు



ముప్కాల్: మోచిల ఆరాధ్య దైవం శ్రీ గురు సంత్ రవిదాస్ 648 జయంతి వేడుకలను ముప్కాల్ మోచి సంఘం ఆధ్వర్యంలో బుధవారం రోజు ఉదయం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు ఓటర్ కార్ రమేష్ మాట్లాడుతూ సంత్ రవిదాస్ భక్తి ఉద్యమాన్ని, సమరసత భావాన్ని ప్రజలకు చాటి చెప్పిన విధానాన్ని వివరించారు. సమాజ శ్రేయస్సు కోసం పరితపించిన గొప్ప మేధావి సంత్ శిరోమణి గురు రవిదాస్ మహరాజ్ అని గుర్తుచేశారు. ఆయన సూచించిన మార్గం అందరికీ అనుసరణీయమని అన్నారు. చర్మకార కులంలో పుట్టిన వజ్రంగా సంత్ రవిదాస్‌ను అభివర్ణించారు. మానవతా సుగంధాన్ని విరజిమ్మే కవితోద్యమం ఆయన సొంతమన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ స్నేహభావంతో మెలగాలని, మనుషులంతా ఒక్కటేనన్న సమానత్వ సందేశాన్ని 14వ శతాబ్దంలోనే ఇచ్చిన సంత్ రవిదాస్ గొప్ప మహానుభావుడని కొనియాడారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సైతం సంత్ రవిదాస్‌ను అనుసరించినట్టు గత చరిత్ర తెలియజేస్తుందని వెల్లడించారు.

కార్యక్రమంలో సంఘ నాయకు లు పోశెట్టి, కిరణ్ కుమార్, గంగారాం, దిలీప్, ప్రవీణ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు..

# తెలంగాణ సివిల్ సర్వీసెస్ హాకీ జట్టు సారదులుగా స్వామి కుమార్, స్వప్న



ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ హాకీ టోర్నమెంట్ ఈనెల 15 నుండి 28 వరకు కాకినాడ, ఆంధ్ర ప్రదేశ్ లో జరగనున్నాయి. ఈ టోర్నమెంట్ కు ఏడుగురు ఉపాధ్యాయులు పాల్గొనడం పట్ల డీ ఈ ఓ పి.అశోక్ హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర మహిళా జట్టుకు సారథిగా డిచ్పల్లి ఉన్నత పాఠశాలలో ఎస్ఎ, పిడీ గా విధులు నిర్వర్తిస్తున్న స్వప్న, పురుషుల జట్టు సారథిగా జాకోర ఉన్నత పాఠశాలలో ఎస్ఏ పిడి విధులు నిర్వర్తిస్తున్న శ్యామ్ కుమార్ లు ఇద్దరు జిల్లా వాసులు కావడం గర్వించదగ్గ విషయమని ప్రశంసించి వీరిని సన్మానిం చారు.

ఇట్టి కార్యక్రమంలో నిజాంబాద్ జిల్లా ఎస్జీఎఫ్ సెక్రటరీ నాగమణి, డిసిఇబి సెక్రెటరీ శ్రీ సీతయ్య, జట్టు సభ్యురాలు భారతి పాల్గొన్నారు.

# నల్లగుట్ట నరసింహ స్వామి జాతర మహోత్సవం



ధర్పల్లి,(సాక్ష్యం): మండల పరిధిలోని దుబ్బాకలో నల్లగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి జాతర మహోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. శ్రీలక్ష్మి నరసింహస్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిపారు.ఆయా గ్రామాల ప్రజలు భక్తిప్రపత్తులు చాటుతు శ్రీ లక్ష్మీనరసింహస్వామి గోవిందా గోవిందా అంటూ నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారు మ్రోగింది. వారి సేవలో తరించారు. కల్యాణ వేడుకలను కన్నుల పండువగా నిర్వహించారు.. చుట్టు పక్కల గ్రామాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ జాతర మహోత్సవానికి రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి పాల్గొన్నారు. నల్లగుట్ట నరసింహస్వామి ఆలయానికి వచ్చిన ఎమ్మెల్యే దంపతులకు ఆలయ కమిటీ చైర్మన్ బొమ్మెన ప్రసాద్, విడిసి చైర్మన్ చిన్నోల వినోద్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గాదరిపోతన శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.. పురోహితుల వేదమంత్రో చాలా మధ్య పూజలు చేసి, నరసింహ స్వామిని దర్శించుకున్నారు. అనంతరం కొండపైన ఎమ్మెల్యే భూపతిరెడ్డి జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసారు. దేవదాయ కమిటీ సభ్యులు, వీడీసీ సభ్యులు,కాంగ్రెస్ నాయకులు, ఎమ్మెల్యే భూపతి రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి మాట్లాడుతూ నల్లగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులు మన అందరి పై ఉండాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో తెలంగాణ అభివృద్ధి పథంలో దూసుకుపోతుందనీ, ఆయన అన్నారు.నల్ల గుట్ట నరసింహ స్వామి ఆలయ అభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తామని ఆయన తెలిపారు. ఎమ్మెల్యే అయిన తర్వాత మొదటిసారి నరసింహ స్వామి జాతర మహోత్సవంలో పాల్గొనడం నా అదృష్టంగా భావిస్తున్నానని ఆయన పేర్కొన్నారు. .నల్లగుట్ట వరకు రోడ్డు మంజూర అయిందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలోమార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, IDCMS చైర్మన్ తరాచంద్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాల్రాజ్, కాంగ్రెస్ నాయకులు చెలిమెల శ్రీనివాస్, పుప్పాల సుభాష్, మనోహర్ రెడ్డి, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు గాదరి పోతన్న, నాయకులు దోర్ల సంతోష్ రెడ్డి, గోస్కొండ అశోక్, అర్జున్, చరణ్,సాయి,నరసయ్య,ప్రకాష్, ఆలయ కమిటీ సభ్యులు పలంచ నర్సరెడ్డి, మంద నరేష్, రాజు గంగారం,పెద్ద రెడ్డి, సాయన్న, రాజశేఖర్, మురళి, నర్సా గౌడ్, వి డి సి సభ్యులు గోవర్ధన్ రెడ్డి, ఉడతల పల్లి గంగాధర్ గౌడ్, గోపి, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా... ఉల్లాసంగా..



ఆపద మిత్ర వాలంటీర్లకు విజయవంతంగా కొనసాగుతున్న శిక్షణ



నిజామాబాద్ అర్బన్, సాక్ష్యం, ఫిబ్రవరి 12 : విపత్తులు సంభవించిన సమయాల్లో వెనువెంటనే సహాయక చర్యలు చేపట్టేలా ఆపద మిత్ర వాలంటీర్లకు వివిధ అంశాలలో అందిస్తున్న శిక్షణ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది. సుశిక్షితులైన ఎన్.డీ.ఆర్.ఎఫ్, అగ్నిమాపక, మత్స్య శాఖ అధికారులతో పాటు మాస్టర్ ట్రైనర్స్ ద్వారా విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కొనే అంశాలపై ఆపద మిత్ర వాలంటీర్లకు శిక్షణ అందిస్తుండగా, వారు ఉత్సాహంగా, ఉల్లాసంగా పాల్గొంటున్నారు. జిల్లా కేంద్రంలోని మినీ ట్యాంక్ బండ్ వద్ద రఘునాథ చెరువులో బుధవారం వరదలు, నీటి ప్రమాద ఘటనలు జరిగినప్పుడు చేపట్టాల్సిన సహాయక చర్యలపై ఆపదమిత్రలకు ప్రయోగాత్మక శిక్షణ ద్వారా అవగాహన కల్పించారు. అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ శిక్షణా కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. రెస్క్యూ బోట్ ను ఎలా ఆపరేట్ చేయాలి, రెస్క్యూ రోప్, రెస్క్యూ ట్యూబ్, రెస్క్యూ గార్డ్, ఫ్లోటర్ తదితర వాటిని ఎలా వినియోగించాలి అనే అంశాలను హైదరాబాద్ లోని మణికొండ కు చెందిన నోబుల్ లైఫ్ సేవింగ్ సొసైటీకి చెందిన మాస్టర్ ట్రైనర్ మహేష్, వినోద్, అనితా పటేల్ లు స్వయంగా చేసి చూపిస్తూ, ఆపదమిత్ర కార్యకర్తలతో చేయించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ, ప్రకృతిపరంగా, మానవ తప్పిదాల వల్ల విపత్తులు సంభవించిన సందర్భాల్లో ఆపదమిత్ర కార్యకర్తలు తక్షణమే స్పందించి సహాయక చర్యలు చేపట్టే విధంగా వారిని అన్ని విధాలుగా సన్నద్ధం చేయడం జరుగుతోందని అన్నారు. అగ్ని ప్రమాదాలు, భూకంపాలు, వరదలు, నీటి ప్రమాదాలు, భారీ జన సందోహం సమయాల్లో తొక్కిసలాట నివారణ, అత్యవసర పరిస్థితుల్లో అందించాల్సిన సేవలు తదితర అంశాలపై మూడు దశల్లో 22 రోజుల పాటు ఆపద మిత్రలకు శిక్షణ అందించడం జరుగుతోందన్నారు. శిక్షణ విజయవంతంగా పూర్తి చేసుకున్న వారికి పది వేల రూపాయల విలువ చేసే విపత్తు సహాయ పరికరాలు అందించడంతో పాటు గుర్తింపు కార్డులు, బీమా సదుపాయాన్ని వర్తింపజేస్తామని అన్నారు.

ఈ నెల 22వ తేదీ వరకు శిక్షణ అందించడం జరుగుతుందన్నారు. జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి టి.పరమేశ్వర్, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ ఏ.విక్రమ్, కలెక్టరేట్ లోని విపత్తుల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాస్ రావు తదితరులు శిక్షణ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

# రాష్ట్ర కబడ్డీ ప్రాబుల్స్‌కు ఎంపికయినా జిల్లా క్రీడాకారులు




నిజామాబాద్ స్పోర్ట్స్, సాక్ష్యం, ఫిబ్రవరి 12 :ఇటీవల హైదరాబాదులో జరిగిన 71 వ మహిళల ఇంటర్ డిస్ట్రిక్ట్ కబడ్డీ ఛాంపియన్షిప్ లో నిజాంబాద్ జిల్లా జట్టుకు చెందిన క్రీడాకారిణి గోదావరి నేషనల్ టీం ప్రాబబుల్స్ లో సెలక్షన్ కావడం జరిగిందని, . మరియు పురుషుల విభాగంలో ఇటీవల ఆదిలాబాద్ లో జరిగిన 71 వ ఇంటర్ డిస్ట్రిక్ట్ కబడ్డీ చాంపియన్షిప్ లో చక్కని ప్రతిభ కనబరిచిన సుశాంత్, శ్రీనాథ్ లకు నిజాంబాద్ జిల్లా జట్టు క్రీడాకారులకు జాతీయస్థాయి ప్రాబబుల్స్ స్థానం దక్కింది. ఈరోజు నుండి హైదరాబాదులో జరిగే నేషనల్ కోచింగ్ క్యాంపు లో పాల్గొన్నారు. జాతీయ జట్టు కు ఎంపికయినా క్రీడాకారులను నిజామాబాద్ జిల్లా కబడ్డి అసోసియేషన్ అధ్యక్ష,కార్యదర్శులు ఏ.లింగయ్య,కె. గంగాధర్ రెడ్డి అభినందించారు. నిజాంబాద్ జిల్లా క్రీడాకారులను మరియు జాతీయస్థాయిలో ఎంపిక కావడానికి క్రీడాకారులను ప్రోత్సహిస్తూ నిరంతరము కోచింగ్ క్యాంపులను నిర్వహిస్తూ కబడ్డీ అభివృద్ధి ఏ ధ్యేయంగా పనిచేస్తున్నటువంటి అధ్యక్ష కార్యదర్శులను నిజాంబాద్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు సుబ్బారావు,శ్రావణ్ రెడ్డి,బొబ్బిలి నరసయ్య, రాజేందర్, రాజ్ కుమార్,హరిచరణ్,బాదుగుణ గంగారెడ్డి, చామకురా గంగారెడ్డి సీనియర్ జాతీయ క్రీడాకారులు అభినందించారు. ఇటీవల నూతనంగా ఎన్నికైన ప్రధాన ప్రధాన కార్యదర్శి గంగాధర్ కబడ్డీకి వాన్నే తెచ్చారని గ్రామీణ పేద కబడ్డి క్రీడాకారులను ఇటు ఆర్థికంగాను మరియు నిరంతరము శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేసి వారి యొక్క భవిష్యత్తుకు బాటవేస్తున్నటువంటి కే. గంగాధర్ రెడ్డి ను రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ అధ్యక్ష,కార్యదర్శులు కాసాని వీరేశం, మహేందర్ రెడ్డి రాష్ట్ర కబడ్డీ సంఘ బాధ్యులు మరియు వ్యాయామ ఉపాధ్యాయులు క్రీడ అభిమానులు కొనియాడారు.

# వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల సత్తా చాటాలి..

-దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి..



దేవరకద్ర, సాక్ష్యం ఫిబ్రవరి 12 వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు తమ సత్తా చాటాలని దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి సూచించారు. దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని భూత్పూర్ లో బుధవారం బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. వచ్చే ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపునకు పార్టీ నాయకులు, కార్యకర్తలు అలుపెరుగని కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే సూచించారు. కాంగ్రెస్ పార్టీ అమలుకాని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీకి వచ్చే ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని బీఆర్ఎస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి పలు సూచనలు, సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 1104 యూనియన్ 75 వసంతాలు పూర్తి

ముప్కాల్:- ముప్కాల్ మండల కేంద్రంలోని ముప్కాల్, మెండోరా సెక్షన్స్ కార్యాలయం వద్ద 1104 యూనియన్ 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బుధవారం రోజు మధ్యాహ్న భోజన సమయంలో సెక్షన్ ప్రతినిధులు, డివిజన్, జిల్లా నాయకులు వేడుకల్ని నిర్వహించారు. అనంతరం సూచికను తెలిపేల జెండాను ఆవిష్కరించారు.కార్యక్రమంలో సెక్షన్, డివిజన్, జిల్లా నాయకులు పోశెట్టి, వసంత్ రావు, భూమేశ్వర్, ఈశ్వర్, పీర్యా, గంగాధర్, రాంచందర్, దేవేందర్, మోహన్, చంద్రశేఖర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# నమో వెంకటేశా.. నమో తిరుమలేశా

*మన్యంకొండలో ఘనంగా ప్రభోత్సవం..
* రథోత్సవానికి తరలివస్తున్న భక్తులు..
* వైభవంగా హనుమత్ వాహన సేవ..



దేవరకద్ర, సాక్ష్యం ఫిబ్రవరి 12 జిల్లాలో తెలంగాణ తిరుపతి గా భాసిల్లుతున్న మన్యం కొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో మంగళవారం రాత్రి ప్రభోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మన్యం కొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 7న అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. అప్పటి నుంచి ప్రతి రోజు రాత్రి పలు సేవా కార్యక్రమాలను రాత్రివేళ నిర్వహిస్తున్నారు. అందులో భాగంగానే ఈ పవిత్ర పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా హనుమత్ వాహన సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం గర్భగుడి నుండి స్వామివారిని శోభాయ మానంగా అలంకరించిన హనుమత్ వాహనంపై దేవస్థానం ముందున్న మండపం వరకు ఊరేగింపుగా తీసుకువచ్చారు. అనంతరం అక్కడ పలు పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అలాగే స్వామివారిని అక్కడ నుండి మెట్ల మార్గం గుట్ట తేరు మైదానానికి భారీ ఊరేగింపుతో తీసుకువచ్చారు. సన్నాయి వాయిద్యాలు, భక్తుల హరినామశ్చరణ, పురోహితుల వేద మంత్రాల మధ్య స్వామి వారి ఊరేగింపు తేరు మైదానం వరకు కొనసాగింది. రంగురంగుల విద్యుత్ బల్బులు, రకరకాల పూలు, మామిడి తోరణాలతో సర్వాంగ సుందరంగా అలంకరించిన ప్రభవాహనంపై స్వామివారిని ఊరేగించారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తులు స్వామి వారి ప్రభ వాహనాన్ని లాగడానికి పోటీపడ్డారు.ఈ సందర్భంగా ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. అనంతరం స్వామివారిని మళ్లీ మెట్ల మార్గం గుండా గుట్టపై తీసుకవెళ్లి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు తదితర పూజా కార్యక్రమాలను సాంప్రదాయ రీతిలో నిర్వహించారు. స్వామివారి బ్రహ్మోత్సవాలు సందర్భంగా జిల్లా నలుమూలల నుండి కొన్ని వేల మంది భక్తులు మన్యంకొండ తరలి వస్తున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రీతిపాత్రమైన దాసంగాలు సమర్పించి స్వామివారిని దర్శించుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ అళహరి మధుసూదన్ కుమార్, అళహరి రామకృష్ణ, ఈవో. శ్రీనివాసరాజు, దేవస్థానం ప్రధాన పూజారులు రాజేష్, నరసింహయ్య, పాలక మండలి సభ్యులు, పర్యవేక్షకుడు నిత్యానంద చారి, దేవస్థానం సిబ్బందిలతోపాటు వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన వేలాదిమంది భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**-రథోత్సవానికి ముమ్మరంగా ఏర్పాట్లు..**

మన్యం కొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో గురువారం తెల్లవారుజామున జరుగే స్వామి వారి రథోత్సవ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ సందర్భంగా గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. దాదాపు 400 మంది పోలీసులు ఈ బందోబస్తులో పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా స్వామివారిని గర్భగుడి నుండి శోభాయమానంగా అలంకరించిన గరుడ వాహనంపై మెట్ల మార్గం గుండా తేరు మైదానం వరకు తీసుకు వస్తారు. అనంతరం అక్కడ సర్వాంగ సుందరంగా అలంకరించిన రథంపై ఊరేగిస్తారు. ఈ కార్యక్రమానికి జిల్లా నుండే కాక ఇతర రాష్ట్రాల నుండి కొన్ని వేల మంది భక్తులు హాజరవుతారు.

# విద్యారంగానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత..

**-దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి..**
**-పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ..**

దేవరకద్ర, సాక్ష్యం ఫిబ్రవరి 12: కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగ వ్యవస్థకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి అన్నారు. దేవరకద్ర నియోజకవర్గంలోని అడ్డాకుల మండలంలో బుధవారం జడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాల లో చదువుతున్న పదవతరగతి విద్యార్థులకు ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే ప్రసంగించారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా విద్యారంగానికి ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. గత ప్రభుత్వం విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించిందని ఎమ్మెల్యే ఆరోపించారు. పాఠశాలలో మౌలిక వసతులు గురించి కూడా పట్టించుకోలేదని ఆయన ఆరోపించారు. గత పదేళ్ల కాలంలో టీచర్ల నియామకాలు కూడా






చేపట్టలేదన్నారు. అంతే కాకుండా విద్యాశాఖకు ఎటువంటి నిధులు కూడా కేటాయించలేదన్నారు. ఈ సందర్భంగా గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ పాలన తీరును ఎమ్మెల్యే ఎండగట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే విద్యకు అధిక ప్రాధాన్యమిచ్చింద న్నారు. చరిత్రలో ఎన్నడు లేని విధంగా విద్యాశాఖకు అధిక నిధులు కేటాయించడంతోపాటు టీచర్ పోస్టులను భర్తీ చేశామన్నారు. 15 ఏళ్ల తర్వాత ఉపాధ్యాయులకు పదోన్నతులు కూడా కల్పించడం జరిగిందన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల పేరుతో పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించామన్నారు. పాఠశాలలను ప్రారంభమైన మొదటి వారంలోనే విద్యార్థులకు కావలసిన పాఠ్యపుస్తకాలు, యూనిఫాములను పంపిణీ చేయడం జరిగిందన్నారు. గత పదేళ్ల కాలంలో ఎన్నడూ లేని విధంగా విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా అడ్డాకుల మండలంలో పలు అభివృద్ధి పనులకు కూడ దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ డి ఎఫ్ గ్రాంట్ ద్వారా మంజూరైన ఈద్గా కాంపౌండ్ వాల్ కు ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. అలాగే ఎస్సీ సబ్ ప్లాన్ ద్వారా మంజూరైన సిసి రోడ్ల నిర్మాణానికి కూడా ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. అలాగే హైమాస్ట్ లైట్లు కూడా ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మినీ మేడారం జాతరకు ప్రత్యేక ఏర్పాట్లు పూర్తి.

- జిల్లా అధికారుల సూచనలు భక్తులు పాటించాలి
- జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

ములుగు ప్రతినిధి ఫిబ్రవరి 12(సాక్ష్యం ) బుధవారం నుండి ప్రారంభం అయినా మినీ మేడారం జాతరకు అన్ని ప్రత్యేక ఏర్పాట్లను పూర్తి చేయడం జరిగిందని, అమ్మవార్లను దర్శించుకునేందుకు వచ్చే భక్తులు జిల్లా అధికారుల సూచనలు పాటించాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. తెలిపారు. ఎస్.ఎస్.తాడువాయి మండలం మేడారంలో జరుగనున్న మినీ మేడారం జాతరను పురస్కరించుకొని గత పక్షం రోజుల నుండి పారిశుద్ధ్య పనులను చేపట్టడం జరిగిందని, ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేయడంతో భక్తులు జంపన్న వాగులో పుణ్య స్నానాలు ఆచరించడానికి నల్లాలు ఏర్పాటు



చేయడం మహిళలు బట్టలు మార్చుకోవడానికి ప్రత్యేక గదులను ఏర్పాటు చేశామని అన్నారు. జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక పోలీసు సిబ్బందిని నియమించడం జరిగిందని, గద్దెల ప్రాంతంలో క్యూలైన్ల వద్ద భక్తులు ఎలాంటి ఇబ్బందులు గురికాకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశామని వివరించారు. ఏటూరు నాగారం మండలం కొండాయి, ఐలాపూర్ గ్రామంలో జరుగనున్న మినీ మేడారం జాతరకు సైతం ఏర్పాట్లు పూర్తి చేయడంతో పాటు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ చిన్న బోయిన పల్లి గ్రామం నుండి కొండాయి వరకు, తాడ్వాయి, ఊరటం గ్రామం నుండి కొండాయి వరకు భక్తులను తరలించడానికి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశారని తెలిపారు. భక్తులు అమ్మవార్లను దర్శించుకొని సంతోషంగా తమ గ్రామాలకు చేరుకోవాలని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

# ధర్మద్రోహులను క్షమించేది లేదు

**విశ్వహిందూ పరిషత్ హెచ్చరిక**
**చిలుకూరు బాలాజీ ప్రధానార్చకుడు రంగరాజన్ కు వీహెచ్ పీ రాష్ట్ర ప్రతినిధి బృందం పరామర్శ**
**ఎంతటి విపత్కర పరిస్థితిలోనైనా అండగా ఉంటామని భరోసా**
**వీహెచ్ పీ అండగా నిలబడటం కొండంత బలాన్ని ఇచ్చింది: రంగరాజన్**
**దుర్మార్గుల చేతిలో చిత్రహింసలు అనుభవించానని రంగరాజన్ ఆవేదన**

హైదరాబాద్: చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకులు శ్రీ రంగరాజన్ గారిపై దాడికి పాల్పడిన ధర్మ



ద్రోహులను కఠినంగా శిక్షించాలని విశ్వహిందూ పరిషత్ తెలంగాణ రాష్ట్ర ప్రతినిధి బృందం డిమాండ్ చేసింది. రాముడని అర్థం పెట్టుకొని ధర్మం పై దాడి చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించింది. బుధవారం సాయంత్రం విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ప్రతినిధి బృందం వెళ్లి చిలుకూరులో రంగరాజన్ గారిని పరామర్శించింది. దాదాపు అరగంట పాటు మాట్లాడి, జరిగిన ఘటన గురించి అన్ని విషయాలు చర్చించారు. ఈ సందర్భంగా రంగరాజన్ గారికి విశ్వహిందూ పరిషత్ అన్నివేళలా అండగా ఉంటుందని భరోసా కల్పించింది. ఎటువంటి విపత్కర పరిస్థితిలోనైనా ధర్మరక్షణకు తాము కట్టుబడి ఉంటామని తమ కుటుంబమని పేర్కొన్నారు. దాడి చేసిన దుండగులను దేవుడే చూసుకుంటాడని పేర్కొన్నారు. దాడి ఘటనలో తనను చిత్రహింసలకు గురి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అయినప్పటికీ తాను సంయమనం పాటించి, ద్రోహులను, అరాచక శక్తులను చట్టానికి



విశ్వహిందూ పరిషత్ నాయకులు స్పష్టం చేశారు. దాడి ఘటన తమను తీవ్రంగా కలిచి వేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ధర్మం ముసుగులో కొంతమంది హిందుత్వాన్ని అభాసుపాలు చేసే ప్రయత్నం చేస్తున్నారని.. దీనిని యావత్ హిందూ సమాజం తీవ్రంగా పరిగణించాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో రాడికల్ సిద్ధాంతానికి, చెట్ల వ్యతిరేక శక్తులకు తావు లేదని పేర్కొన్నారు. ఎంతటి వ్యక్తులైన కూడా చట్టానికి లోబడే పని చేయాలని సూచించారు. ధర్మం పేరు చెప్పి దౌర్జన్యాలకు పాల్పడటం, వ్యాపారాలు చేయడం ధర్మద్రోహం అని అన్నారు. ఈ సందర్భంగా రంగరాజన్ గారు మాట్లాడుతూ.. విశ్వహిందూ పరిషత్ తమకు అండగా నిలబడటం కొండంత బలాన్ని ఇచ్చిందని అభిప్రాయపడ్డారు. విశ్వహిందూ పరిషత్ అంటే పట్టించాలని చెప్పారు. తాను సంయమనం కోల్పోయి ఉంటే, పరిస్థితి మరోలా ఉండేదని వివరించారు. ఏది ఏమైనా విశ్వహిందూ పరిషత్ ధర్మకర్మం మరింత పెరగాలని సూచించారు. ఈ సందర్భంగా రంగరాజన్ గారికి పూలమాలలు వేసి నాయకులు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ రామ్ సింగ్, డాక్టర్ సునీత రెడ్డి, రాష్ట్ర నాయకులు చింతల వెంకట్ రెడ్డి, ప్రచార ప్రసార ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి,మాతృ శక్తి రాష్ట్ర కన్వీనర్ పద్మశ్రీ, దుర్గా వాహిని రాష్ట్ర కన్వీనర్ వాణి సక్కుబాయి,డాక్టర్ ప్రేమలత, అనంతగిరి జిల్లా ఉపాధ్యక్షులు రంగనాథ్, నాయకులు నందకిషోర్, మధుసూదన్ రెడ్డి, హరినాథ్ పాల్గొన్నారు.

# మీసేవ కేంద్రాల ఆకస్మిక తనిఖీ

ములుగు ప్రతినిధి ఫిబ్రవరి 12 (సాక్ష్యం) ఆహార భద్రత కార్డులో కొత్తగా కుటుంబ సభ్యుని నమోదుకు తొలగించడానికి కుటుంబ సభ్యుని పేరు, వయస్సు, చిరునామా, ఆధార్ నెంబర్ లను సవరణ చేసుకునేందుకు మీ సేవలో అవకాశం




కలదు ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్సూతన రేషన్ కార్డుల నమోదు ప్రక్రియ పరిశీలనిర్దిష్ట కుసుమ కంటే ఎక్కువ తీసుకున్నట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రేషన్ కార్డుల నమోదు ప్రక్రియలో భాగంగా ములుగు వెంకటాపూర్ మండలాలలోని పలు మీసేవ కేంద్రాలలో రేషన్ కార్డుల దరఖాస్తు నమోదు ప్రక్రియను జిల్లా పౌర సరఫరాల అధికారి సయ్యద్ షా ఫైసల్ హుస్సేన్ %&% ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్, డిప్యూటీ తహసీల్దార్ నరేష్ , డిస్ట్రిక్ మేనేజర్ మీసేవ విజయ్ లు తనిఖీ చేశారు. ఆహార భద్రత కార్డులో కొత్తగా కుటుంబ సభ్యుని నమోదుకు మరియు తొలగించడానికి మరియు కుటుంబ సభ్యుని పేరు, వయస్సు, చిరునామా, ఆధార్ నెంబర్ లను సవరణ చేసుకునేందుకు మీ సేవలో అవకాశం కలదు అని తెలిపారు. ఈ సందర్భంగా ఆహార భద్రత కార్డు దరఖాస్తు సర్వీస్ గురించి మీసేవ కేంద్ర నిర్వాహకులకు తగు సూచనలు సలహాలు ఇచ్చారు. ప్రజలు నిర్దేశ రుసుము చెల్లించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రేషన్ కార్డు నమోదు ప్రక్రియలో ఎలాంటి అవకతవకలు మరియు తప్పులు లేకుండా అప్లికేషన్ నమోదు చేయాలని తెలిపారు. గతంలో ప్రభుత్వం నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభ ద్వారా దరఖాస్తులు సమర్పించిన అభ్యర్థులు మరల దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదు. మళ్లీ దరఖాస్తు చేయాలని నిర్ణయం వారి ఇష్టం. ప్రతి ఒక్క మీసేవ సెంటర్లో సిటిజన్ చార్టర్, మీసేవ ఫ్లెక్సీ, ఇంటర్నెట్ , స్టేషనరీ తప్పకుండా ఉండాలని, దరఖాస్తు దారునితో దురుసుగా ప్రవర్తించవద్దని తెలిపారు. నిర్ణయించిన రుసుము కంటే ఎక్కువగా రుసుము తీసుకున్నట్లయితే అట్టి మీసేవ కేంద్రం పైన కఠిన చర్యలు తీసుకుంటామని మీసేవ కేంద్ర యజమానులను హెచ్చరించారు. దరఖాస్తుదారునికి తప్పనిసరిగా మీసేవ రశీదు పత్రాన్ని ఇవ్వాలని సూచించారు.

అలాగే లేబర్ కార్డు గురించి ముఖ్య సూచన .రాష్ట్రంలో నిర్మాణ కార్మికుల ప్రయోజనం కోసం తెలంగాణ భవన ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ శాఖ ప్రవేశపెట్టిన లేబర్ కార్డు సర్వీసును అందరూ సద్వినియోగం చేసుకోవాలి. అనధికారిక లోకేషన్లలో మీసేవ లాగిన్ ఉపయోగించి లేబర్ కార్డు దరఖాస్తు చేసినట్లయితే అట్టి మీసేవ కేంద్రాన్ని మరియు లాగిన్ ఐడిని పూర్తిగా డి-ఆక్టివేషన్ చేయబడునని మీసేవ కేంద్ర యజమానులను ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్ హెచ్చరించారు. మీసేవ రసీదులో ఉన్న నిర్దేశ రుసుమును మాత్రమే తీసుకోవాలని ఎక్కువగా తీసుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# పంచాయతీ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలి

## జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్

ములుగు ప్రతినిధి ఫిబ్రవరి 12(సాక్ష్యం): జిల్లా కలెక్టర్ ములుగు ఆదేశాల మేరకు బుధవారం జిల్లా పంచాయతీ అధికారి ఆధ్వర్యంలో త్వరలో నిర్వహించబోయే గ్రామపంచాయతీ ఎన్నికల కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని, ఎన్నికల సంఘం నిర్దేశించిన నియమాలకు లోబడి, నిష్పక్షపాతంగా, ప్రశాంతంగా ఎన్నికల కార్యక్రమాన్ని రిటర్నింగ్ అధికారులు నిర్వహించాలని జిల్లా పంచాయతీ అధికారి ఒంటేరు దేవరాజ్ తెలిపారు. మంగళవారం ములుగు కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ లో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల రిటర్నింగ్ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారుల శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికల సంబంధించి మొదటి దశ లో నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం , పోటీలో ఉండే అభ్యర్థుల జాబితాను తయారు చేయడం రెండవ దశలో గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ అనంతరం ఉపసర్పంచ్ రాష్ట్ర ఎన్నికల కార్యక్రమాన్ని ఎన్నికల సంఘం నిర్దేశించిన నియమాలకు లోబడి నిష్పక్షపాతంగా, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలని సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లాస్థాయి ట్రైనర్స్ తెలియజేసిన అంశాలను సంపూర్ణ అవగాహ నిర్వహించాలని గ్రామపంచాయతీ ఎన్నికల రిటర్నింగ్ మరియు సహాయ రిటర్నింగ్



న చేసుకుని నామినేషన్ల స్వీకరణ సందర్భంలో మరియు నామినేషన్ల పరిశీలన సందర్భంలో పోటీ చేసే అభ్యర్థులకు గుర్తులు కేటాయించిన సందర్భంలో పోలింగ్ ప్రక్రియ నిర్వహించడం, కౌంటింగ్ ప్రక్రియ నిర్వహించడం, ఎన్నికల ఫలితాల అనంతరం ఉప సర్పంచ్ ఎన్నిక తదితర విషయాలను ఎటువంటి వివాదాలకు తావివ్వకుండా అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ములుగు ఎంపీడీఓ రామకృష్ణ, మల్లంపల్లి ఎంపీడీఓ రహీముద్దీన్,, జిల్లా పంచాయతీ కార్యాలయ సిబ్బంది, మాస్టర్ ట్రైనర్లు శిరుప సతీష్ కుమార్, ఎండి హమీద్, డి సూర్యనారాయణ ,ఎస్ వెంకటేశ్వర్ రెడ్డి, ఎం శ్రీకాంత్, ఎల్ రమేష్, ఎం మధు, టి రాజేష్, ఏ రవీందర్, పాల్గొన్నారు.



# వన దేవతలు సమ్మక్క సారలమ్మ లను దర్శించుకున్న బి ఆర్ ఎస్ నాయకులు

ములుగు ప్రతినిధి ఫిబ్రవరి 12(సాక్ష్యం): ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు నాయకులు బుధవారం ములుగు జిల్లా తాడ్వాయి మండలం లోని బయ్యక్క పేట గ్రామంలో మేడారం సమ్మక్క సారలమ్మ వన దేవతల ను దర్శించుకున్న కాకులమర్రి లక్ష్మణ్ బాబు అనంతరం వారు మాట్లాడుతూ మినీ మేడారం జాతర సందర్భంగా భక్తులకు అన్ని సౌకర్యాలు ప్రభుత్వమే తగు జాగ్రత్తలు తీసుకోవాలని భక్తులకు ఇలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి వారు కోరడం జరిగింది ఈ కార్యక్రమంలోసీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి పోరిక గోవింద నాయక్,కాకులమర్రి ప్రదీప్ రావు,మండల పార్టీ అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్ తాడూరి రఘు,వలీ బాబా..వివిధ మండలాల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు. సమ్మక్క సారలమ్మ పూజార్లు తదితరులు పాల్గొనడం జరిగింది

# మేడారం మిని జాతర

## 200 ప్రత్యేక బస్సులు

ములుగు ప్రతినిధి ఫిబ్రవరి 12(సాక్ష్యం): మేడారం చిన్న జాతర. 200 ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశారు.ములుగు జిల్లాలోని మేడారంలో సమ్మక్క, సారలమ్మ చిన్న జాతర ప్రారంభమైంది. రూ.5.30కోట్లతో ప్రభుత్వం జాతరకు ఏర్పాట్లు



చేసింది. మేడారం వెళ్లే భక్తుల కోసం 200 ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు ఆర్టీసీ వెల్లడించింది. తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర ప్రాంతాల నుంచి భక్తులు తరలి వస్తుండడంతో, వెయ్యిమంది పోలీసులతో బందోబస్తు ఏర్పాట్లు చేశారు. జంపన్నవాగు వద్ద జల్లు స్నానాలు, దుస్తులు మార్చుకునేందుకు గదుల ఏర్పాటు చేశారు.

# కోర్సులకు అనుగుణంగా స్కిల్స్ పెంపొందించుకోవాలి...

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఫిబ్రవరి 12 ,(సాక్ష్యం న్యూస్ ) ఐటిఐ విద్యార్థులు కోర్సులకు అనుగుణంగా స్కిల్స్ పెంపొందించుకోవాలని ఇంపాక్ట్ రీజనల్ కోఆర్డినేటర్ పప్పుల శాంతి కుమార్ ,ట్రైనర్ సునీత ,వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం మణుగూరు ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో విద్యార్థులకు ఇంపాక్ట్ వారి








ఆధ్వర్యంలో పర్సనాలిటీ డెవలప్మెంట్ అండ్ కెరియర్ గైడెన్స్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో మానసిక ధైర్యాన్ని ఎలా పెంపొందించుకోవాలి,కమ్యూనికేషన్ స్కిల్స్ ఎలా పెంపొందించు కోవాలి విషయాలను పూర్తిస్థాయిలో వివరించారు. నేటి యువత భవిష్యత్తును గురించి ఆలోచించకుండా తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారన్నారు. విద్యార్థులు చదువుతున్న కోర్సులకు అనుగుణంగా స్కిల్స్,వృత్తి నైపుణ్యాలను పెంపొందించు కోవడం వలన తమ బంగారు భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకుంటారన్నారు. ప్రతి విద్యార్థి తమ కెరీర్ను సక్రమమైన మార్గంలో నిర్ణయించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐటిఐ ప్రిన్సిపాల్ బడుగు ప్రభాకర్ టీఓ జి రవి, సూపరింటెండెంట్ డివిఎన్ జ్యోతి రాణి, ఏటీఓలు జీవీ కృష్ణారావు, ఏ నరసయ్య ,గోపాల్ నాయుడు ,శ్రీనివాసరావు పూర్ణచంద్రరావు ,రాజేంద్రప్రసాద్ ,తదితరులు ,పాల్గొన్నారు.

# పిసిసిని కలిసిన ఆర్టీఏ సభ్యులు

నిజామాబాద్ స్పోర్ట్స్, సాక్ష్యం, ఫిబ్రవరి 12 : పి.సి.సి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను ఆర్. టి. ఏ. మెంబర్ అయిన రాజ నరేందర్ గౌడ్ మర్యాదపూర్వకంగా శాలువా కప్పి కలవడం జరిగినది. ఈ సందర్భంగా ఆర్. టీ. ఏ. సేవలు ప్రజలకు అందేలా చూడాలని మహేష్ కుమార్ గౌడ్ చెప్పడం జరిగిందని ఆయన తెలిపారు.



అందరికి అందుబాటులో ఉండి పార్టీ కోసం పని చేస్తానని నరేందర్ గౌడ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సేవాదళ్ కాంగ్రెస్ అధ్యక్షులు సంతోష్, మరియు మాజీ యూత్ కాంగ్రెస్ పార్లమెంట్ అధ్యక్షుడు బొబ్బిలి రామకృష్ణ, మరియు మాజీ నగర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకం, తదితరులతో కలిసి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

## రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక సీట్లు గెలిచే విధంగా యువజన నాయకులు పనిచేయాలి

**ములుగు జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ ఇస్సార్ ఖాన్**

ములుగు ప్రతినిధి ఫిబ్రవరి 12 (సాక్ష్యం)
రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక సీట్లు గెలిచే విధంగా యువజన నాయకులు పనిచేయాలినీ ములుగు జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ ఇస్సార్ ఖాన్ అన్నారు. రాష్ట్ర మంత్రివర్యులు ధనసరి అనసూయ సీతక్క , ములుగు జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ ఆదేశాల మేరకు, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ సెక్రటరీ దనసరి సూర్య , జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవి చందర్ సూచనల ప్రకారం ములుగు జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ ఇస్సార్ ఖాన్ ములుగు జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మహమ్మద్ ఇస్సార్ ఖాన్ మాట్లాడుతూ రాబోయే



స్థానిక సంస్థల ఎన్నికలో యూవజన కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు క్షేత్రస్థాయిలో కష్టపడి అత్యధిక స్థానాలను గెలపించాలని,జిల్లా,నియోజకవర్గ కాంగ్రెస్ పెద్దల సూచనలతో క్షేత్రస్థాయిలో యూవజనకాంగ్రెస్ కమిటీ లను నియమించి పార్టీ బలోపేతం కొరకై మండల, గ్రామాల యూవజన కాంగ్రెస్ అధ్యక్షులు, జిల్లా,నియోజకవర్గ నాయకులు చోరువతీసుకోవాలి. ఈ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలోకి తీసుకెళ్లి, ప్రజలకి ప్రభుత్వానికి వారధిగా యువజన కాంగ్రెస్ సభ్యులు పని చేయాలనీ కార్యకర్తలకు చూచించారు. అదేవిధంగా జిల్లా, బ్లాక్, మండల, గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకుల సూచనల ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికలలో ములుగు జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక సీట్లు గెలిచే విధంగా వారితో సమన్వయంగా యువజన నాయకులు, యువజన సభ్యులు పనిచేయాలని ఈ మీడియా సమావేశంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా యూత్ అధికార ప్రతినిధి నేపాల్ రావు, ములుగు పట్టణ అధ్యక్షుడు అభి, ములుగు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బండి మధు,మైపాల్ రెడ్డి, సుమన్ ,ఖలీద్, మినహాజ్ కాంగ్రెస్ కుటుంబ సభ్యులు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల విధులను బాధ్యత యుతంగా స్వీకరించాలి..

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,ఫిబ్రవరి 12 , (సాక్ష్యం న్యూస్)
ఎన్నికల విధులను బాధ్యతగా స్వీకరించి ఎంపిటిసి ,జడ్పిటిసి ఎన్నికలను విజయవంతంగా పూర్తి చేయాలని జిల్లా పరిషత్ ఉపముఖ్య కార్య నిర్వహణ అధికారి కే చంద్రశేఖర్ అన్నారు. బుధవార జిల్లా పరిషత్ , మండల పరిషత్ ప్రాదేశిక సభ్యుల రెండవసాధారణ ఎన్నికల కొరకు ఆర్ వో, ఏ ఆర్ ఓ లకు ఐ డి ఓ సి పాల్వంచ సమావేశ మందిరములో నిర్వహించిన శిక్షణా




తరగతులను జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవిన్యూ ) డి.వేణుగోపాల్ ప్రారంభించారు. జిల్లా ఎన్నికల శిక్షణా తరగతుల నోడల్ అధికారి బి. శ్రీరామ్ పర్యవేక్షణ లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల విధులను బాధ్యతాయుతంగా స్వీకరించి రాష్ట్ర ఎన్నికల సంఘం సూచించిన మార్గదర్శకాలను తు. చ తప్పకుండా పాటించాలని అన్నారు. ఎన్నికలలో ఎటువంటి వర్గ విభేదాలకు, పక్షపాత ధోరణికి తావివ్వకుండా జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల ప్రక్రియను విజయవంతముగా పూర్తిచేయాలని సూచించారు. శిక్షణ లో పాల్గొన్న 208 మంది ఆర్. ఓ, ఎ.ఆర్.ఓ లకు హైదరాబాద్ లో శిక్షణ పొందివచ్చిన పదిమంది మాస్టర్ ట్రైనీస్ అంశాల వారీగా ఎన్నికల విధివిధానాలను, మార్గదర్శకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, తదితరులు ,పాల్గొన్నారు.

## ఎన్నికల పోలింగ్ సిబ్బందికి శిక్షణా తరగతులు: చంద్రమౌళి

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,ఫిబ్రవరి 12 ,(సాక్ష్యం న్యూస్ )
గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ సిబ్బందికి శిక్షణా తరగతులు నిర్వహించనున్నట్లు జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి తెలిపారు.బుధవారం జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశాల మేరకు నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో రెండవ విడత సాధారణ ఎన్నికలు సర్పంచ్ వార్డ్ గ్రామపంచాయతీల ఎన్నికకు సంబంధించి పోలింగ్ లో పాల్గొనే రిటర్నింగ్ అధికారులు , సహాయ రిటర్నింగ్ అధికారులకు జఎన్నికల నియామావళిని అనుసరించి మొదటి విడత శిక్షణా తరగతులు ఈ నెల 13వ తేదీ కొత్తగూడెంలోని జడ్పీహెచ్ఎస్ ఆనంద ఖని మార్వాడి క్యాంప్ లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు నిర్వహించబడతాయని తెలిపారు. ఈ శిక్షణా తరగతుల్లో రిటర్నింగ్ అధికారులు , సహాయ రిటర్నింగ్ అధికారులు 350 మంది ఎంవోటీలు 46 మంది శిక్షణ కార్యక్రమంలో పాల్గొననున్నట్లు ఆయన తెలిపారు.

# నకలీ కొలు(చదు)వులు!

## ఫేక్ సర్టిఫికెట్లతో టీచర్ ఉద్యోగాలు..!?

## విచారణ చేపట్టిన స్కూల్ ఎడ్యుకేషన్ విభాగం అధికారులు

**రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన తొలి ఏడాదిలో 11 వేల టీచర్ ఉద్యోగాలను భర్తీ చేసింది. అందులో కొందరు నకిలీ ధ్రువపత్రాలు సమర్పించి ప్రభుత్వ కొలువులు కొట్టేసినట్లు పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇదే విషయాన్ని రాష్ట్ర ఇంటెలిజెన్స్ విభాగం సైతం ధ్రువీకరించినట్లు తెలిసింది. దీంతో దొడ్డిదారిన టీచర్ ఉద్యోగాలు సాధించిన వారి భరతం పట్టేందుకు ప్రభుత్వ ఆదేశాలతో విద్యాశాఖ అడుగులు వేస్తున్నది. తృటిలో ఉద్యోగాలు మిస్సయిన డీఎస్సీ అభ్యర్థులు సైతం అడ్డదారులు తొక్కిన డీఎస్సీఅభ్యర్థులకే టీచర్ ఉద్యోగాలు కట్టబెట్టారని విమర్శిస్తున్నారు.రాష్ట్ర సర్కార్ మెగా డీఎస్సీ ద్వారా 11వేల టీచర్ ఉద్యోగాలను భర్తీ చేసింది. 60 రోజుల్లోనే ఈ ప్రక్రియను వేగంగా పూర్తిచేయడం వల్ల క్షేత్ర స్థాయిలో అధికారులు అభ్యర్థుల ధ్రువ పత్రాలను పరిశీలించకుండా ఉద్యోగాలు ఇచ్చారని విద్యాశాఖ, డీఎస్సీ బోర్డుపై ఆరోపణలు వెల్లువెత్తున్నాయి. పలు జిల్లాల్లో అర్హులకు వచ్చిన ర్యాంకుల ప్రకారం ఉద్యోగాల భర్తీ జరగలేదని పలువురు డీఎస్సీ అభ్యర్థుల నుంచి ఫిర్యాదులు వచ్చాయని తెలిసింది. అప్పట్లో కొన్ని చోట్ల డీఎస్సీ అభ్యర్థులు ఆయా జిల్లాల కలెక్టర్లను నిలదీసిన ఘటనలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. దీంతో ప్రభుత్వ వర్గాలు జోక్యం చేసుకున్నాయి.**



ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :
మెగా డీఎస్సీలో చాలామంది ఫేక్ సర్టిఫికెట్లతో ఉద్యోగాల్లో చేరినట్లు ఇంటెలిజెన్స్ నివేదికలు ప్రభుత్వానికి అందించినట్లు తెలిసింది. దీంతో విద్యాశాఖ అధికారులు అప్రమత్తమైగత రెండు మూడు నెలలుగా డిపార్ట్మెంటల్ విచారణ చేపడుతున్నారు.కొత్తగా టీచర్ ఉద్యోగాల్లో చేరిన వారి వద్దకు వెళ్ళి వారి సర్టిఫికెట్లను పరిశీలిస్తున్నారు.

**నకిలీ బోనాఫైడ్ ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్లు :**

మెగా డీఎస్సీలో కొందరు ఫేక్ స్పోర్ట్ సర్టిఫికెట్స్ పెట్టి ఉద్యోగాలు పొందితే, మరికొందరు నకిలీ బోనాఫైడ్లతో జాబ్స్ దక్కించుకున్నారని తేలినట్టు సమాచారం. ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్లలోనూ కొన్ని బోగస్ ఉన్నట్లు విద్యాశాఖ అధికారుల దృష్టికి రావడంతో క్షేత్ర స్థాయిలో అధికారులు రంగంలోకి దిగి అభ్యర్థుల సర్టిఫికెట్లను పరిశీలిస్తున్నారు. హైదరాబాద్, రంగారెడ్డి వరంగల్ జిల్లాల్లో ఎక్కువగా నకిలీ బోనాఫైడ్ సర్టిఫికెట్ల వ్యవహారం వెలుగులోకి వచ్చింది. ఇక మరికొందరైతే డీఎడ్, బీఎడ్ ధ్రువపత్రాలు సైతం నకిలీవి సృష్టించి వాటితో ఉపాధ్యాయ కొలువులను సంపాదించినట్లు ఆరోపణలు ఉన్నాయి. అవుట్ సోర్సింగ్ ఉద్యోగాలు చేసేవారు సైతం ఫేక్ సర్టిఫికెట్లతో టీచర్ కొలువును దక్కించుకున్నారు. ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్లలోనూ కొన్ని బోగస్ ఉన్నట్లు సమాచారం. అభ్యర్థుల సర్టిఫికెట్లను పరిశీలిన జిల్లాలో ఉండే డిప్యూటీ డీఈఓలు, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ స్కూల్ అధికారులకు విద్యాశాఖ అప్పగించింది. ఇప్పటికే స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు పొందిన వారి సర్టిఫికెట్లను హైద్రాబాద్ కు పిలిపించుకుని విద్యాశాఖ అధికారులు పరిశీలిస్తున్నారు. బోనాఫైడ్, డీఎడ్,బీఎడ్ సర్టిఫికెట్ల విషయంలో కూడా ఆయా స్కూళ్లకు, కాలేజీలకు వెళ్లి ఎంక్వయిరీ చేస్తున్నారు. వారు చదివే సమయంలో ఆ స్కూల్ వుందా లేదా ఉంటే దానికి అనుమతి ఉందా లేదా అని వివరాలను సేకరిస్తున్నారు. ఎక్కడైనా చిన్న అనుమానం వచ్చినా కొత్తగా ఎంపికైన టీచర్లను వెంటనే పక్కన పెడుతున్నారు. ఈ ప్రక్రియ అంతా స్కూల్ ఎడ్యుకేషన్ విభాగం అధికారులు రహస్యంగా చేపడుతున్నట్లు తెలిసింది.

**ఎంఈఓలు, హెడ్ మాస్టర్ల సస్పెన్షన్ :**

డీఎస్సీ-2024 ఎఫెక్ట్ ఇప్పటికే విద్యాశాఖ అధికారులపై పడింది. టీచర్ ఉద్యోగాల భర్తీ టైంలో సర్టిఫికెట్లను సరిగ్గా పరిశీలన చేయలేదని ఆరోపణలు రావడంతో ఖమ్మం, హైదరాబాద్, మెదక్, ఆదిలాబాద్ జిల్లాల్లోని ఎంఈవోలను, హెడ్ మాస్టర్లను ఆయా జిల్లా కలెక్టర్లు సస్పెండ్ చేశారు. అక్కడితో ఆగకుండా కొత్తగా నియమితులైన ప్రతి టీచర్ కు సంబంధించిన సర్టిఫికెట్లను రహస్యంగాపరిశీలిస్తున్నారు. దీంతో టీచర్లకు విద్యాశాఖ అధికారులకు కంటి మీద కునుకు లేకుండా పోయింది. ఇప్పటికైనా అనర్హులను గుర్తించి వారి స్థానంలో అర్హులైన వారిని భర్తీ చేసి అభ్యర్థులకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

## శ్రీ వేణుగోపాలుని కళ్యాణం.. కమనీయం

### స్వామివారి కల్యాణంలో పాల్గొన్న మంత్రి వెంకట్ రెడ్డి

### ఎస్ఎల్బీసీ సొరంగం పూర్తి చేసి నల్గొండను బంగారు కొండగా చేస్తా: మంత్రి

నార్కట్ పల్లి ఫిబ్రవరి 12(సాక్ష్యం)
నార్కట్ పల్లి మండలం గోపలాయపల్లి గ్రామం పరిధిలోని గోవర్ధన కొండపై వెలసియున్న స్వయంభు శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి తిరు కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది.వార్షిక బ్రహ్మోత్సవాలలో బాగంగా రుక్మిణి సత్యభామ శ్రీ వేణుగోపాల స్వామి ఉత్సవ విగ్రహాలను సుందరంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించి రంగురంగులకుష్పాలతో అలంకరించిన కళ్యాణ మండపంలో కూర్చుండబెట్టి వేదమంత్రాలు,మంగళవాయిద్యాల నడుమ శాస్త్రోక్తంగా స్వామి అమ్మవార్లపై జిలకర బెల్లం ఉంచి అర్చకులు మాంగళ్య ధారణ చేయించారు.అంతకుముందు ఉదయం నుండే ఆలయ ప్రధాన అర్చకులు ప్రతాపురం మత్స్యగిరి స్వామి అర్చకతత్వంలో ఆలయ వ్యవస్థాపక చైర్మన్ కోమటిరెడ్డి మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో అర్చకులు సుప్రభాత సేవ ఆరాధన నివేదన లతో పల్లకిలో ఊరేగింపుగా మండపానికి తీసుకువచ్చి కళ్యాణ క్రతుని పూర్తి చేశారు.ఈ కళ్యాణ మహోత్సవంలో రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పాల్గొని స్వయంగా స్వామివారి పల్లకి మోసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.భక్తులు వేలాదిగా పాల్గొని గోవింద నామ స్మరణతో స్వామివారి కళ్యాణ ఘట్టాన్ని చూసి పునీతులయ్యారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం మంత్రి వెంకటరెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడారు.తెలంగాణ రాష్ట్రంపై వేణుగోపాల స్వామి ఆశీస్సులు ఉండాలని రాబోయే రోజుల్లో దేవస్థానాన్ని మరింత అభివృద్ధి చేస్తానని,చెరువుగట్టు ఆలయ అభివృద్ధి పనులకు టెండర్లు పిలిచామని త్వరలో పనులు ప్రారంబిస్తామని,ఈ ఆలయానికి కూతవేటు దూరంలోనే బ్రహ్మణవెల్లంల ప్రాజెక్టు నిర్మాణం జరుగుతున్నది.ఆనాడు వైయస్. రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎస్.ఎల్.బీ.సీ సొరంగాన్ని మంజూరీ చేయించాను ముఖ్యమంత్రి సహకారంతో ఎస్.ఎల్.బీ.సీ సొరంగం,పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేస్తామని.వచ్చే రెండు సంవత్సరాల్లో ఎస్.ఎల్.బీ.సీ సొరంగం పూర్తి చేసి నల్లగొండను బంగారు కొండగా మారుస్తా ప్రతీ ఎకరాకు నీళ్లిస్తాం,ప్రతీ ఇంటికి త్రాగునీళ్లిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో డిప్యూటీ





కమిషనర్ అనిత,దేవాదాయ శాఖ డివిజన్ ఇన్స్పెక్టర్ సుమతి,దేవస్థానం కార్యనిర్వహణ అధికారి అంబటి నాగిరెడ్డి,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్,నార్కట్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తుల ఉషయ్య, చిట్యాల మాజీ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, మాజీ జెడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య,ఏఎంసి వైస్ చైర్మన్ ఐతరాజు యాదయ్య,చిట్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనరసింహ,నాయకులు పందిరి రమేష్, గార్లపాటి రవీందర్ రెడ్డి,కందిమల్ల శిశుపాల్ రెడ్డి,నేతకాని కృష్ణ,పాశం శ్రీనివాస్ రెడ్డి,వడ్డే భూపాల్ రెడ్డి,మాద లింగస్వామి గౌడ్,గడుసు శశిధర్ రెడ్డి,చెరుకు యాదగిరి,యానాల రామ్ రెడ్డి ప్రజ్ఞాపురం సత్యనారాయణ దోర్నాల రామచంద్రం,జమాన్ల శ్రీనివాసరెడ్డి, జగనీ బిక్షం రెడ్డి,మెట్టు మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ఆదివాసీ అర్ధ నారీశ్వరీలు

ములుగు ప్రతినిధి ఫిబ్రవరి 12 (సాక్ష్యం):
ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం లోని సర్వాయి గ్రామానికి చెందిన నల్లబోయిన సుబ్బయ్య అనారోగ్య కారణాలతో అకాల మరణం చెందగా వారికి ఉన్న ఇద్దరు పిల్లలు ఆనాధలు గా మారారని విషయం



తెలుసుకున్న ఆదివాసీ అర్ధ నారీశ్వరీల సంఘము అధ్యక్షురాలు ఈసం ఇందు తమ తోటి సంఘ సభ్యులు అందరూ కలిసి ఆ యొక్క అనాధ పిల్లలకు ఎంతో కొంత సహాయం చేయాలని నిర్ణయించి 10,000 రూపాయలు 25 కేజి బియ్యం ఆర్థిక సహాయం చేసినారు . ఇందుకు బాధిత కుటుంబ సభ్యులు ఎంతో ఋణపడి ఉంటామని ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి, సులోచన తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా

**మృతుని కుటుంబాన్ని పరామర్శించిన లక్ష్మణ్ బాబు**

ములుగు ప్రతినిధి ఫిబ్రవరి 12(సాక్ష్యం)
మాజీ కో ఆప్షన్ ఖలీల్ అమ్మని బట్ట రాములు ఇటీవల మరణించిన వారి కుటుంబాన్ని పరామర్శించిన వారి కుమారుడు సంజయ్. స్వామి. భార్య లక్ష్మి



అనారోగ్యంతో బాధపడుతున్న హైమద్ పాషా ను వారి ఇంటికి వెళ్లి పరామర్శించడం జరిగిది మహమ్మద్ అబ్దుల్ హదిర్ మృతి చెందగా వారి కుమారుడు షబ్బీర్ జమీర్ లను పరామర్శించడం జరిగింది. బోయిరి నర్సయ్య మరణించగా వారి భార్య లక్ష్మిని పరామర్శించడం జరిగింది ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని పార్టీ కోసం ప్రతి ఒక్కరూ సైనికుల పనిచేయాలని కోరడం జరిగింది వారి వెంట మండల పార్టీ అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్ సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి పట్టణ అధ్యక్షులు ఖాజా పాషా కాకులమర్రి ప్రదీప్ రావు తాడూరి రఘు వలీ బాబా గండే పేల్లి నరసయ్య కుమ్మరి చంద్రబాబు దన్నపనేని కిరణ్ జాడిభోజారావు ఆనందు.ఖలీల్ చిప్ప నాగరాజు. శ్రీరాములు వావిలాల పోషాలు రామ్ నర్సయ్య ముత్తయ్య సప్పిడి రాంనర్సయ్య.తదితరులు పాల్గొనడం జరిగింది

## మోడల్ ఇందిరమ్మ ఇండ్లను నిర్మించాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ పిబ్రవరి 12(సాక్ష్యం న్యూస్):
ప్రజలలో అవగాహన కల్పించేందుకుగాను ముఖ్యమైన పట్టణాలు, మండల కేంద్రాలలో మోడల్ ఇందిరమ్మ ఇండ్లను నిర్మించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. బుధవారం ఆమె నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో నిర్మిస్తున్న మోడల్ ఇందిరమ్మ ఇంటిని పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ కలెక్టరేట్లో నిర్మించిన ఇందిరమ్మ మోడల్ ఇల్లు బాగుందని, ఇదేవిధంగా నల్గొండ జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలు, ముఖ్యమైన పట్టణాలలో ప్రజలకు అవగాహన కల్పించేందుకుగాను ఇలాంటి మోడల్ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పథకాలలో ఇందిరమ్మ ఇండ్లు కూడా ఒకటి అని అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ రాజ్ కుమార్ ,సర్వే ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్ లు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికలకు యూత్ సిద్ధం కావాలి

- ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- గ్రామాలలో యూత్ కాంగ్రెస్ ఉత్సాహంగా పని చేయాలి
- కాంగ్రెస్ విజయానికి యూత్ శక్తివంచన లేకుండా కృషి చేయాలి
- యూత్ కాంగ్రెస్ మరిపెడ మండల అధ్యక్షుడు బానోత్ నరేష్ నాయక్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 12 సాక్ష్యం న్యూస్
రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు యూత్ కాంగ్రెస్ సిద్ధం కావాలని యూత్ కాంగ్రెస్ మరిపెడ మండల అధ్యక్షుడు బానోత్ నరేష్ నాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడొచ్చిన యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలంతా సిద్ధంగా ఉండి సత్తా చాటాలన్నారు. గ్రామ గ్రామాలలో యూత్ కాంగ్రెస్ ఎంతో ఉత్సాహంగా పని చేయాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి యూత్ కాంగ్రెస్ ఎంతో కృషి చేసిందని, అలాగే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి యూత్ కాంగ్రెస్ నాయకులు శక్తివంచన లేకుండా కృషి చేసి సత్తా చూపాలన్నారు. ప్రజా సంక్షేమం,అభ్యున్నతి కోసం ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు మహిళలకు అందిస్తున్న ఉచిత బస్సు, రూ. 500లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతులకు రూ.500 బోనస్, రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు,తదితర పథకాలను గడపగడపకు తీసుకెళ్లి వివరించాలన్నారు. అర్హులైన లబ్ధిదారులందరికీ సంక్షేమ ఫలాలు ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలే కాంగ్రెస్ గెలుపుకు నాంది పలుకుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసే ప్రతి ఒక్కరు విజయం సాధించేందుకు యూత్ కాంగ్రెస్ సైనికుల్లా శక్తివంచన లేకుండా కృషి చేయాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ నాయకులు ముందుండి ఉత్సాహంగా పని చేయాలని ఆయన కోరారు.

# ఘనంగా స్వయంపరిపాలన దినోత్సవ కార్యక్రమం

## కుమ్మరికుంట్ల గ్రామ ప్రాథమిక పాఠశాల

సాక్ష్యం న్యూస్ ఫిబ్రవరి12 (దంతాలపల్లి ప్రతినిధి)
దంతాలపల్లి మండలం లోని కుమ్మరికుంట్ల గ్రామ ప్రాథమిక పాఠశాలలో బుధవారం విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని




ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి పలువురిని ఆకట్టుకున్నారు.విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు చెప్పడంతో పాటు,డీఈవో,ఎంఈవోలుగా పాఠశాలకు రావడం చాలా ఆకర్శితులను చేసింది విద్యార్థులే ఉపాధ్యాయులుగా చక్కటి పాఠాలను బోధించారు. డిఈవోగా ఏరుకొండ జశ్వంత్,ఎంఈవోగా ఎస్. మురళి,పాఠశాలను సందర్శించి పరిశీలించడం, తనిఖీలు చేయడం ఆకట్టుకుంది. అలాగే పాఠశాల హెచ్ఎంగా వి.రిషిత తో పాటు ఉపాధ్యాయులుగా ఇతర విద్యార్థులు వ్యవహరించారు. కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న పాఠశాల హెచ్ఎం పి.వెంకన్న విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవి,కృష్ణ,కల్పనా,శ్రావణి పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం అందజేత

చిట్యాల ఫిబ్రవరి 12(సాక్ష్యం)
చిట్యాల మండలం వెలిమినేడు గ్రామానికి చెందిన ఈరటి సత్తయ్య ఈ మధ్యకాలంలో మరణించగా ఆయన సంతాప సభలో పాల్గొని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంతటి పారిజాత- నరసింహ గౌడ్ అనంతరం ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదేశానుసారం ఐదు వేల ఆర్థిక సాయం చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దేశబోయిన మల్లమ్మ



పెద్దగొల్ల దేశబోయిన బిక్షమయ్య కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు చీమల వీరేశం పాల సంఘం చైర్మన్ మారగోని యాదయ్య శంభు లింగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ ఆరూరి నరసింహ యాదవ సంఘం చైర్మన్ బైకానీ నాగరాజు మాజీ ఉపసర్పంచ్ ఏనుగు సుధాకర్ రెడ్డి సుర్కంటి నర్సిరెడ్డి మాజీ వార్డ్ నెంబర్లు అంతటి శోభ వెంకటేష్ కాటం సత్తయ్య మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ చింతకింది వెంకటేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దేశబోయిన మల్లేష్ పబ్బుగిరి ప్రసాద్ మేడబోయిన సత్తయ్య గోలి శంకరయ్య గుర్రం జంగయ్య కోరగోని చెన్నయ్య మంకాల జంగయ్య మెడీ స్వామి మిరియాల మల్లయ్య ఈరటి యాదయ్య దుర్గం సత్తయ్య చిన్నం బాబు దేశబోయిన లింగస్వామి.

# మహిళలు మౌనంవీడి నిర్భయంగా ముందుకు రండి

**వేధింపుల నుండి బయటపడండి**

**ఫిర్యాదు వివరాలు గోప్యంగా ఉంచబడతాయి**

**జిల్లా ఆధానపు ఎస్పీ మహేందర్**

సాక్ష్యం (మెదక్ ప్రతినిధి)
తెలంగాణ రాష్ట్రా ఉమెన్ సేఫ్టీ వింగ్ ద్వారా నిర్వహించిన ఆన్లైన్ కౌన్సిలింగ్ కు జిల్లా ఆధానపు ఎస్పి. ఎస్. మహెందర్ ముఖ్య అతిదులుగా హాజరయ్యారు.
ఈ సందర్భంగా జిల్లా అధనపు ఎస్పి . ఎస్.మహేందర్ మాట్లాడుతూ.. ఈ రోజు మెదక్ జిల్లా షి టీం విభాగంలో గత మూడు నెలలో మహిళలకు, బాలికలకు, వేదింపులకు గురి చేసిన కు 72 మంది ఈవ్ టీజర్సుకు ఆన్లైన్ కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగినది అని అన్నారు . ఇందులో 13 మంది మైనర్ బాలురు మరియు 59 మంది యుక్త వయసు గల వారు ఉన్నారు. షీ టీమ్స్ ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందిస్తాయని తెలిపారు. షీటీమ్ కంప్లైంట్ %ాు=% కోడ్ గురించి తెలియజేస్తూ ఆన్లైన్ ద్వారా ఎక్కడి నుండి అయిన పిర్యాదు చేసేందుకు ఉపయోగపడే ఈ షీటీమ్ కంప్లైంట్ %ాు=% కోడ్ స్కానింగ్ పోస్టర్స్ ను జిల్లాలో బస్ లలో, బస్ స్టాండ్ లలో, సినిమా హాల్ లు, స్కూల్స్, కళాశాలలు, ఇతర ముఖ్యమైన, రద్దీ ప్రాంతాలలో అతికించబడి ఉంటాయని జిల్లాలో ఎవరైనా బాధిత మహిళలు షీటీమ్ కు పిర్యాదు చేయదలుచుకున్నప్పుడు ముందుగానే తమ మొబైల్ నందు %ాు=% కోడ్ స్కానర్ ను కలిగి ఉండాలని తమ ఫోన్ తో పోస్టర్ పై ఉన్న %ాు=% కోడ్ ను స్కాన్ చేయడం ద్వారా %ట్టజూం://నతీ.ంజూశీశ్రీఅఎవ.ౡశీజ.అ అ% అనే లింక్ వస్తుంది దీనిని క్లిక్ చేయగానే పిర్యాదు ఫోరం ఓపెన్ అవుతుంది. అందులోని పేరు, లోకేషన్ తదితర వివరాలను పూరించి %ంబఎ-ఎఱ% చేయగానే జిల్లా పోలీస్ కార్యాలయంలో షీటీమ్ సాఫ్టువేర్ విభాగానికి చేరుతుంది. అక్కడ నిరంతరం పర్యవేక్షించే సిబ్బంది ఎప్పటి కప్పుడు ఆన్లైన్ లో వచ్చే ఫిర్యాదులను స్వీకరించి ఆలోకేషన్ కు దగ్గరలో ఉన్న పోలీస్ అధికారులకు ఫార్వర్డ్ చేయడం ద్వారా సంబంధిత అధికారులు లోకేషన్ కు చేరుకొని తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎలాంటి వేధింపులకైన గురయ్యే మహిళలు షీటీంకు పిర్యాదు చేయదలచుకునే మహిళలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, మహిళల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని అంతే కాకుండా మహిళలు అత్యవసర పరిస్థితుల్లో డయల్-100 కు కాల్ చేసి తక్షణ పోలీస్ సహాయం పొందాలని సూచించారు. ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే 100 లేదా షీటీమ్ వాట్సప్ నెంబర్ 8712657963, ఫోన్ చేసినచో మరియు ( షీ టీమ్ మెదక్ జిల్లా ఫేస్ బుక్, మెయిల్ sheteammedakdistrict@gmail.com), (ట్విట్టర్,@Msheteam) పిర్యాదు చేసినచో వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఫిర్యాదు అందిన వెంటనే ఆ ప్రదేశానికి చేరుకుంటామని మరియు ఫోన్ చేసిన వారి నెంబరు పేర్లు గోప్యంగా ఉంచుతామని మహిళలు మరియు బాలికల రక్షణ గురించి షీటీమ్స్ పని చేయడం జరుగుతుందని, మీకు ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే వాట్సప్ నెంబర్ కు ఫోన్ చేసి తెలపాలని మీకు తెలియకుండా పోలీసులు సివిల్ డ్రస్ లలో ముఖ్య కూడళ్ళల్లో తిరుగుతున్నారని అలాగే చదువుకునే విద్యార్థినిలకు 18 సంవత్సరాలు నిండకుండానే వివాహము చేస్తున్నట్లుగానే తెలిస్తే వెంటనే 1098 కు తెలియజేయాలని మరియు యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ యూనిట్ను మెదక్ జిల్లాలో ప్రారంభించడం జరిగిందని మనుషుల అక్రమ రవాణా జరిగితే వెంటనే సమాచారం అందించాలని ఆర్గనైజ్డ్ నేరాలు చేసే వారిపై ఫిర్యాదు చేయాలని సూచించారు.
ఈ కార్యక్రమానికి గంగాధర్, బాల నర్సింలు షీటీమ్ సిబ్బంది కానిస్టేబుళ్లు ప్రమీల , విజయ్, గంగామణి , స్వరూప, విజయరాణి లు వారి పాల్గొనడం జరుగుతుంది.

# రానున్న ఎన్నికల దృష్ట్యా అధికారులందరూ అప్రమత్తంగా వుండాలి

- లోకల్ బాడీ, యంపిటిసి, జెడ్పిటిసి సజావుగా నిర్వహించాలి
- ట్రబుల్ మాంగర్స్ ను ముందస్తుగా బైండోవర్ చేయాలి
- ప్రతి గ్రామాన్ని సందర్శించి పరిస్థితులను తెలుసుకోవాలి..
- ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ప్లాన్ ఆఫ్ యాక్షన్ సిద్ధం చేయాలి
- అధికారులకు జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ పలు సూచనలు




సంగారెడ్డి జిల్లా, ఫిబ్రవరి 12(సాక్ష్యం న్యూస్): ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా యస్.హెచ్.ఓ.లు ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ తయారు




చేసుకోవాలని జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయాంలో గురువారం నాడు ఏర్పాటు చేసిన లోకల్ బాడీ, యం.పి.టి.సి. మరియు జెడ్.పి.టి.సి. ఎలెక్షన్స్ రివ్యూ నందు జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ మాట్లాడుతూ.. ప్రతి గ్రామాన్ని ప్రత్యేకంగా సందర్శించి, అక్కడి పరిస్థితులను తెలుసుకోవాలని అన్నారు. గత ఎన్నికలలో అల్లర్లు సృష్టించిన వారిని సత్: ప్రవర్తన కోరుతూ ముందస్తుగా బైండోవర్ చేయాలని సూచించారు. ప్రతి పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి, పోలింగ్ రోజు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఉండవలసిన కనీస వసతులను చూసుకోవాలని అన్నారు. ఎన్నికల దృష్ట్యా డబ్బు, మద్యం, క్రికెట్ కిట్ల పంపిణీ మరేయితరములు అక్రమ రవాణా చేయకుండా జిల్లా వ్యాప్తంగా, సరిహద్దు చెక్ పోస్టులను ఏర్పాటు చేసి, ముమ్మర తనిఖీలు చేయాలని సూచించారు. ప్రజలెవరైన ఇతర పార్టీలను గాని, వ్యక్తులను గాని కించపరిచే విధంగా వ్యాక్యలు చేయరాదని, సోషల్ మీడియాలో పోస్టులు పెట్టరాదని సూచించారు. ఎవరైనా ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంగించి, ఇతరుల మనోభావాలు దెబ్బతినే విధంగా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన వ్యక్తులపై, వాట్సప్ గ్రూప్ లలో ఫార్వర్డ్ మెసేజ్ పెట్టిన గ్రూప్ అడ్మిన్ లపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ.. అధికారులు, సిబ్బంది జిల్లా ప్రజలతో సత్: సంబంధాలు కలిగి, ఎలాంటి శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా సమాచారాన్ని సేకరించాలని, ఎన్నికలు ప్రశాంతంగా జరగడానికి కృషి చేయాలని అన్నారు. పోలీసు అధికారులు, సిబ్బంది 24ꟾ7 హెడ్ క్వార్టర్స్ లో అందుబాటులో ఉండాలని సూచిస్తూ.. జిల్లా కేంద్రం నుండి ఎలాంటి సమాచారని అడిగిన త్వరితగతిన స్పందించాలని అన్నారు.

# సర్పంచ్,ఎంపీటీసీ, జెడ్పీటీసీ సభ్యుల ఎన్నికల నిర్వహణను సమర్థవంతంగానిర్వహించేందుకు సన్నద్ధం కావాలి: అదనపు కలెక్టర్. నగేష్

సాక్ష్యం (మెదక్ ప్రతినిధి)
ఈ మేరకు కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్, అధికారులు, ఎంపీడీవోలు , ఎంపీఓలు,





డి ఎల్ పి ఓ ల, అధికారులకు మొదటి దశ శిక్షణ తరగతులను బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ నగేష్ ముఖ్య అతిథిగా హాజరై అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లాలోని 492 గ్రామపంచాయతీల్లో 190 ఎంపీటీసీ స్థానాలు, (21 ) జెడ్పీటీసీ స్థానాలకు, ఎం.పీ.పి-21, సర్పంచ్ స్థానాలు-492, వార్డు సభ్యులు-4220 ఎన్నికలు నిర్వహించడానికి ముందస్తుగానే అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలన్నారు. ఎలాంటి వివాదాలు, తప్పిదాలకు తావులేకుండా ముందుకుసాగాలని సూచించారు. నోటిఫికేషన్ జారీ చేసి మండల పరిషత్ కార్యాలయాల్లో నామినేషన్ల ప్రక్రియను చేపట్టాల్సి వస్తుందని తెలిపారు. తదుపరి అన్ని రకాల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలన్నారు. బ్యాలెట్ పేపర్ను అభ్యర్థుల పేర్లపై తెలుగు అక్షర మాల క్రమ పద్ధతిలో ముద్రించాల్సి ఉంటుందని వివరించారు. నోటిఫికేషన్ జారీ అయినప్పటి నుంచిప్రతిరోజూ రిపోర్ట్ను అందించాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిపిఓ యాదయ్య, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, ఎంపీడీఓలు, ఎంపీ ఓలు, డి ఎల్ పి ఓ లు తదితరులు పాల్గొన్నారు.

# వీల్ చైర్ అందజేసిన హెూప్ స్టెప్స్ ఫౌండేషన్..

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 12 సాక్షం న్యూస్
మహబూబాబాద్ జిల్లా సీరోలు మండలంలోని కొత్తూరు(సి) శివారు గుజిలీతండాకు చెందిన



బాదావత్ ఉమ అనే దివ్యాంగ బాలికకుహెూప్ స్టెప్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వీల్ చైర్ ను అందజేసి తమ విశాల హృదయాన్ని చాటు కున్నారు
గుజిలీతండాకు చెందిన బాదావత్ ఉమ పుట్టుకతోనే దివ్యాంగురాలు, బాలిక తండ్రి చిన్నతనంలోనే మరణించడంతో తల్లి పద్మ పోషణలోనే పెరుగుతుంది నడవలేని స్థితిలో నేలపైనే పాకుతూ తీవ్రమైన ఇబ్బందిని ఎదుర్కుంటుంది. బాలిక పరిస్థితిని గమనించిన కొత్తూరు(సి) గ్రామనివాసి, సీరోలు మండల



కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మలిశెట్టి వేణుహెూప్ స్టెప్స్ ఫౌండేషన్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఫౌండేషన్ బాధ్యులు హెూప్ స్టెప్స్ ఫౌండేషన్ చైర్మన్ నాగవల్లి శ్రీనివాస్ పుట్టినరోజు సందర్భంగా బుధవారం గుజిలితండాకు వచ్చి టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ చేతులమీదుగా వీల్ చైర్ ను దివ్యాంగబాలికకు అందజేశారు.ఈ సందర్భంగా హెూప్ స్టెప్స్ ఫౌండేషన్ చైర్మన్ నాగవెల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ తమ సంస్థ ఆధ్వర్యంలో 150మందికిపైగా దివ్యాంగులకు ఇప్పటివరకు వీల్ చైర్ లు అందజేసామన్నారు. గుజిలీతండాలో ఇటీవలే పునఃప్రారంభం అయిన గుజిలీతండా పాఠశాలలోని అంగన్వాడీ కేంద్రానికి ఒక సీలింగ్ ఫ్యాన్ ను తమ సంస్థ తరుపున విరాళంగా అందజేస్తామన్నారు. ఈ..కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ హెూప్ స్టెప్స్ ఫౌండేషన్ సేవలను, చైర్మన్ నాగవెల్లి శ్రీనివాస్-కళ్యాణి దంపతులను అభినందించారు. ఈ.. కార్యక్రమంలో నాగవెల్లి శ్రీనివాస్, కళ్యాణి దంపతులతోపాటు, సీరోలు మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మలిశెట్టి వేణు, పడాల కృష్ణారెడ్డి, చిప్పరపల్లి వెంకన్న, ఆర్ఎంపీ వైద్యులు షేక్ యాకూబ్, జాటోత్ తులిస్యా, ఫౌండేషన్ సభ్యులు కుర్రె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# శాంతియుత సమాజం కోసం కృషి చేద్దాం

చిట్యాల ఫిబ్రవరి 12(సాక్ష్యం)
సమాజం శాంతి యుతంగా ఉన్నపుడే మానవాళి దు:ఖాలకు దూరంగా ఉండగలుగుతారని ఆక్స్ఫర్డ్ స్కూల్ ప్రిన్సిపాల్ పెద్ది నరేందర్ అన్నారు. నల్లగొండ జిల్లా చిట్యాల పట్టణంలోని వారి స్కూల్ లో బుదవారం జరిగిన వైట్ డే (తెలుపు దినోత్సవం) సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తెలుపు రంగు శాంతి కి చిహ్నమని, శాంతిని కాపాడటం ప్రతి ఒక్కరి కర్తవ్యమని అన్నారు. శాంతి యుతమైన వాతావరణాలు లేకపోవడం కారణంగానే సమాజంలో హింస పెరిగిపోతుందని, శాంతి యుత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. శాంతి ఉన్న దగ్గర మానవాళి సుఖ సంతోషాల మధ్య జీవనం కొనసాగిస్తాడని, శాంతి మార్గం గాంధేయ మార్గమని, అందరూ దానిని పాటించాలని నరేందర్ కోరారు. వైట్ డే పురస్కరించుకుని స్కూల్ విద్యార్థులు తెల్లని దుస్తులను ధరించారు. స్కూల్ ఆవరణను తెలుపు రంగు వస్తువులతో తీర్చిదిద్దారు. బెలూన్ లు చేతబూని ర్యాలి నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు శాంతి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది బైరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పెద్ది పద్మ, షేక్ షమీం, ఏం ధనలక్ష్మి, ఎస్ జ్యోతి, పి స్వాతి, పి రమాదేవి, ఎన్ మాధవి, జుబేదా, కే మౌనిక, సిహెచ్ ప్రసన్న, ఎస్ కీర్తి, బి కన్నయ్య, బి స్వప్న, జె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# రెడ్ బకెట్ బిర్యాని పాయింట్కు జరిమానా

## ఆహార పదార్థాలు నిల్వ ఉంచి విక్రయిస్తున్నందుకు రూ.20 వేలు పెనాల్టీ

వరంగల్ (సాక్ష్యం న్యూస్ )12 ఫిబ్రవరి :
వరంగల్ నగర పరిధి ఫోర్ట్ రోడ్ లో గల రెడ్ బకెట్ బిర్యానీ పాయింట్ యాజమాన్యానికి రూ.20 వేలు



జరిమానా విధించినట్లు బల్దియా ముఖ్య ఆరోగ్యాధికారి డా. రాజారెడ్డికి తెలిపారు. బల్దియా శానిటేషన్ అధికారులు ప్లాస్టిక్ రైడ్ బృందం సంయుక్తం గా బుధవారం ఫోర్ట్ రోడ్ లోని రెడ్ బకెట్ బిర్యానీ పాయింట్ లో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించిన నేపథ్యంలో ఫ్రిడ్జి లో నిల్వ ఉంచిన బిర్యాని గుర్తించడం జరిగిందని, అంతే కాకుండా అపరిశుభ్ర పరిస్థితుల్లో నిర్వహణ కొనసాగుతున్నట్లు గుర్తించి కమిషనర్ ఆదేశాల మేరకు పెనాల్టీ విధించడం జరిగిందని ఇదే తరహా విధానాలు పునరావృతం ఐతే సదరు దుకాణాల ట్రేడ్ లైసెన్సు రద్దు చేయడం జరుగుతుందని సి ఎం హెచ్ ఓ తెలిపారు. ఈ కార్యక్రమం లో ఏం హెచ్ ఓ డా.రాజేష్ శానిటరీ ఇన్స్పెక్టర్ శ్యామ్ రాజ్ హెల్త్ అసిస్టెంట్ నరేష్ జవాన్ లు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు పలు సంస్థల క్యూ

### లోకేశ్‌ను కలిసిన ఫార్చ్యూన్ కంపెనీ సిఫీ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్

### పెట్టుబడులు పెట్టేందుకు అంగీకారం

అమరావతి,ఫిబ్రవరి12(సాక్ష్యం): ఏపీలో పెట్టుబడులు పెట్టడానికి పలు సంస్థలు క్యూకడుతున్నాయి. కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్లో భాగంగా ఇప్పటికే పలు కంపెనీలు రాష్ట్రంలో ఏర్పాటు చేయడానికి సీఎం చంద్రబాబుతో ఒప్పందాలు చేసుకున్నాయి. అలాగే జగన్ ప్రభుత్వ హయాంలో ఏపీ నుంచి లూలు సంస్థ వెళ్లిపోయింది. ఆ సంస్థ సైతం మళ్లీ ఏపీలో పెట్టుబడులు పెట్టడానికి అంగీకారం తెలిపింది. ఇవేగాకుండా టాటా



సంస్థతోపాటు పలు ప్రముఖ ఐటీ కంపెనీలు కూడా ఏపీలో తమ సంస్థలను ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చాయి. అయితే తాజాగా ఏపీ మంత్రి నారా లోకేష్‌ను ఫార్చ్యూన్ 500 కంపెనీ సిఫీ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ రాజు వేగేశ్న బుధవారం కలిశారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని మంత్రి లోకేష్ ఆహ్వానించారు. ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టడానికి సిఫీ ఛైర్మెన్ రాజు వేగేశ్న సుముఖత వ్యక్తం చేశారు. విశాఖలో మెగా డేటా సెంటర్, కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ ఏర్పాటుపై నారా లోకేష్ చర్చించారు. ఏపీలో పెట్టుబడులకు ప్రస్తుత అవకాశాలను మంత్రి లోకేష్ వివరించారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో భాగంగా ప్రభుత్వం అందిస్తున్న సేవలపై వివరణ ఇచ్చారు. నూతనంగా తీసుకువచ్చిన ఐటీ పాలసీల గురించి లోకేష్ ప్రస్తావించారు. కాగా, వైసీపీ ప్రభుత్వ హయాంలో ఒక్క పరిశ్రమ కూడా రాష్ట్రానికి రాకపోవడంతో ఇక్కడి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దొరకలేదు. దీంతో యువత చాలా నష్టపోయింది. గత జగన్ ప్రభుత్వ అనాలోచిత చర్యలతో లూలూ సంస్థ కూడా ఏపీ నుంచి పొరుగు రాష్ట్రాలకు వెళ్లిపోయింది. రాష్ట్రంలో పరిశ్రమలు ఏర్పాటు కాకపోవడంతో.. ఉపాధి కోసం యువత దేశంలోని వివిధ రాష్ట్రాలకు వెళ్లాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ఈ విషయాన్ని రాష్ట్ర ప్రజలు గ్రహించారు. అందుకే.. ఈ ఏడాది మేలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కూటమికి పట్టం కట్టారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి, పరిశ్రమల ఏర్పాటుకు దేశవిదేశీ సంస్థలు క్యూ కడుతున్నాయి.

## అసత్యాల ప్రచారంలో ఆరితేరిన వైకాపా

### కావాలనే పథకాలపై దుష్ప్రచారం

### వైసిపి నేతల తీరుపై మండిపడ్డ మంత్రి

అమరావతి,ఫిబ్రవరి12(సాక్ష్యం): కూటమి ప్రభుత్వంపై కుట్రతో కొందరు అన్ని కార్యక్రమాల పై దుష్ప్రచారం చేస్తున్నారని వైసీపీపై మంత్రి కొలుసు పార్థసారథి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. కావాలనే ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గృహ నిర్మాణం పై లబ్దిదారులకు అన్యాయం చేసినట్టు ప్రతిపక్ష పార్టీకి చెందిన పత్రికలో అన్ని వక్రీకరణలు చేస్తున్నారని అన్నారు. రిజాయిండర్ ఇచ్చినా.. దాన్ని కూడా వక్రీకరించి దుష్ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. ఘోరంగా హత్యకు గురైన వ్యక్తిని గుండె పోటుతో చనిపోయారని నమ్మించే ఓ పార్టీ పత్రిక నుంచి ఇంత కంటే ఎక్కువ ఊహించలేమని అన్నారు. వైసీపీ నిర్వాకం కారణంగా ప్రధాన మంత్రి అవాస్ యోజన 1.0 కింద లబ్దిదారుల విషయంలో లేనిపోని అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని మంత్రి పార్థసారథి పేర్కొన్నారు. టీడీపీ హయాంలో ఎంపిక చేసిన 3.18 లక్షల మంది లబ్దిదారుల జాబితాను మార్చేసి వైసీపీ లబ్దిదారుల సంఖ్యను సగానికి తగ్గించేసిందని మంత్రి కొలుసు పార్థసారథి ఆరోపించారు. అప్పుడు మిగిలిపోయిన వారికే కేంద్ర ప్రభుత్వం 2024 ఏప్రిల్ తర్వాత ఇళు మంజూరు అయ్యాయని అన్నారు. పేదవాళ్ళ ఇళ్ల నిర్మాణంకి సంబధించిన రూ.3,598 నిధులు కూడా గత ప్రభుత్వం మళ్లించింది.. పీఎంఎవై 1.0ను కేంద్రం 2027 వరకూ పొడిగించిందని మంత్రి తెలిపారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన 2.0 కింద ప్రస్తుతం లబ్దిదారుల సర్వే జరుగుతోంది.. ఇప్పటి వరకూ 11,600 మంది లబ్దిదారులను గుర్తించామని మంత్రి పార్థసారథి పేర్కొన్నారు. ఇప్పటికే కేంద్రం 50 వేల ఇళ్లను మంజూరు చేసింది.. ఇంకో 4.5 లక్షల ఇళ్లను కేటాయించేలా ప్రభుత్వ కృషి చేస్తోందని వెల్లడించారు.

## తిరుమల లడ్డూ కల్తీపై అబద్దాల ప్రచారం

### సిట్ అరెస్ట్‌లను కూడా తప్పుదోవ పట్టిస్తున్న బాబు

### మాజీమంత్రి కొట్టు సత్యనారాయణ విమర్శలు

తాడేపల్లిగూడెం,ఫిబ్రవరి12(సాక్ష్యం): టీటీడీ టెండర్లలో ఉల్లంఘనలకు పాల్పడ్డారంటూ నలుగురిని సిట్ అరెస్ట్ చేసిన ఘటనను శ్రీవారి లడ్డూకి వాడే నెయ్యిలో కల్తీ ఆరోపణలకు ముడిపెట్టడం ఒక్క చంద్రబాబుకు మాత్రమే సాధ్యమని మాజీ మంత్రి,వైఎస్సార్‌సీపీ నేత కొట్టు సత్యనారాయణ మండిపడ్డారు. తాడేపల్లిగూడెం లో ఆయన బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. శ్రీవారి లడ్డూలో కల్తీనెయ్యి వినియోగించారంటూ ఎటువంటి ఆధారాలు లేని ఆరోపణలు చేయడంపై సుప్రీంకోర్టు మొట్టికాయలు వేసినా చంద్రబాబులో మాత్రం మార్పు రాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కోట్లాది మంది భక్తుల మనోభావాలకు సంబంధించిన ఈ అంశంలో నిర్దిష్టమైన ఆధారాలు లేకుండానే ఇష్టారాజ్యంగా చంద్రబాబు, ఆయనకు నిత్యం భజన చేసే ఎల్లో మీడియా తప్పుడు ప్రచారాలతో రాజకీయ లబ్ధికి ప్రయత్నిస్తున్నారని ఆక్షేపించారు. కూటమి ప్రభుత్వం వంద రోజుల వైఫల్యాలను వైఎస్సార్‌సీపీ బయటపెడుతుందనే భయంతో చంద్రబాబు గత ఏడాది సెప్టెంబర్ నెలలో ప్రపంచ వ్యాప్తంగా శ్రీవారి భక్తులు తల్లడిల్లేలా తప్పుడు ఆరోపణలు చేశారు. తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో పందికొవ్వు, గొడ్డు కొవ్వు కలిసాయంటూ ఒక పథకం ప్రకారం ముఖ్యమంత్రి హోదాలో ఉన్న చంద్రబాబు సెప్టెంబర్ 18వ తేదీన ప్రకటించారు. తరువాత సెప్టెంబర్ 25న కేసు నమోదు చేశారు. 26వ తేదీన రాష్ట్రప్రభుత్వం సిట్ ఏర్పాటు చేసింది. తరువాత దీనిపై సుప్రీంకోర్ట్ లో వ్యాజ్యం దాఖలైన నేపథ్యంలో సీబీఐ నేతృత్వంలో సిట్ ను ఏర్పాటయ్యింది. నెయ్యిలో కల్తీ జరిగిందనే అంశాన్ని సిట్ నిర్ధారించక ముందే ముఖ్యమంత్రిగా చంద్రబాబు, ఆయనకు నిత్యం భజన చేసే ఎల్లో మీడియా నిర్ధారించి తీర్పులు కూడా చెప్పేయడం దుర్మార్గం అని మాజీమంత్రి అన్నారు.

## గ్రూప్-2 పరీక్షల హాల్‌టిక్కెట్లు విడుదల

అమరావతి,ఫిబ్రవరి12(సాక్ష్యం): ఈ నెల 23వ తేదీన జరగాల్సిన గ్రూప్-2 పరీక్షలకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ హాల్ టికెట్లను బుధవారం విడుదల చేసింది. వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలని ఏపీపీఎస్సీ తెలిపింది. 23న ఉదయం 10 గంటల నుంచి 12.30 వరకు, మధ్యాహ్నం 3 గంటల నుంచి 5.30 వరకు పరీక్ష జరగనుంది. కాగా.. పరీక్షా కేంద్రాలకు కేవలం హాల్ టికెట్ మాత్రమే తీసుకురావాలని, వేరే వస్తువులను ఏమీ తీసుకురావొద్దని ఏపీపీఎస్సీ సూచించింది.

# మళ్లీ అధికారంలోకి వచ్చేది మనమే..

### అందరి లెక్కలు తేలుస్తా

### చంద్రబాబు మోసాలు ప్రజల్లో ఎండగట్టాల్సిందే

### సూపర్ సిక్స్ హామీలపై చేతులెత్తేసిన చంద్రబాబు

### రోజురోజుకూ ప్రజల్లో ప్రభుత్వ వ్యతిరేకత

### గుంటూరు నేతల సమావేశంలో జగన్ కీలక వ్యాఖ్యలు

అమరావతి,ఫిబ్రవరి12(సాక్ష్యం): ఎపి ప్రభుత్వం మీద వ్యతిరేకత రోజురోజుకీ పెరుగుతోందని వైఎస్ఆర్ సిపి పార్టీ అధినేత జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. మళ్లీ అధికారం లోకి వచ్చేది తామేనని, అందరి లెక్కలు తేలుస్తామని ఘాటు వ్యాఖ్యలు చేశారు. బుధవారం ఉమ్మడి గుంటూరు జిల్లా వైఎస్సార్‌సీపీ నేతలతో జరిగిన భేటీలో ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ.. సిఎం చంద్రబాబు నాయుడు మోసాలను ప్రజల్లో మరింత ఎండగట్టాలని పిలుపునిచ్చారు. ఎన్నికల హామిల్లో ఏవీ నెరవేర్చడం లేదని దుయ్యబట్టారు. ప్రజల్లో ప్రభుత్వ వ్యతిరేకత రోజు రోజుకీ తీవ్రమవుతోందని జగన్ తెలియజేశారు. సూపర్ సిక్స్ హామీల అమలుపై చంద్రబాబు చేతులెత్తేశారని విమర్శలు గుప్పించారు. అందుకే ఏవేవో సాకులు చెబుతూ..అవి ప్రజలు నమ్మేలా ప్రచారం చేస్తున్నారని జగన్ మండిపడ్డారు. చంద్రబాబు వంచన, దారుణ మోసాలను.. మరింత లోతుగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. అందుకోసం రోజూ ప్రజల్లో ఉండాలని, ప్రజలతో మరింత మమేకం కావాలని జగన్ స్పష్టం చేశారు. ప్రజలకు ఇచ్చిన మాటను గాలికి వదిలేసిన చంద్రబాబు ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో దారుణమైన పరిస్థితులు తప్పవని అన్నారు. '201924 మధ్య జగన్ 1.0 ప్రభుత్వం నడిచింది. ఆ టైంలో చరిత్రలో ఎప్పుడూ చూడని విధంగా పాలన నడిచింది. లంచాలకు తావు లేకుండా రూ. 2.71 లక్షల కోట్లు డీబీటీ చేశాం. కోవిడ్ వల్ల ఆదాయం తగ్గినా హామీలు అమలు చేశాం. ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాం. కనివినీ ఎరుగని హామీలను గాలికొదిలేసిన ఈ సర్కార్ పరిస్థితి ఏంటని అన్నారు. రాష్ట్రంలో స్కాంలు తప్ప ఏం జరగడం లేదు. దోచుకోవడం, పంచుకోవడమే జరుగుతోంది. ప్రశ్నిస్తున్నవారిపై 111 సెక్షన్ కేసులు పెడుతున్నారు. తీవ్రవాదులపై పెట్టే కేసులతో వేధించి జైళ్లలో పెడుతున్నారు. వైఎస్సార్‌సీపీ కేడర్ అరెస్టులకు భయపడొద్దు. మంచి పాలన చేస్తే ప్రజలు ఆదరిస్తారు. ఇలాంటి అన్యాయాలు చేస్తే ప్రజలే గుణపాఠం చెప్తారని



రీతిలో అభివృద్ధి చేశాం. మనం చేసిన అభివృద్ధి ప్రజల కళ్ల ముందే ఉంది. ఇప్పుడు చంద్రబాబు ఇచ్చిన హామీలను ఎగ్గొట్టారు. బాబు మేనిఫెస్టోను చెత్తబుట్టలో వేశారు. రాష్ట్రంలో విద్య, వైద్యం, పారిశ్రామిక రంగాలు తిరోగమనంలో ఉన్నాయి. మన హయాంలోని పథకాలన్నీ రద్దు చేశారు. మొన్నటి ఎన్నికల్లో 40 శాతం ఓట్లు వచ్చాయి. కూటమి కంటే మనకు 10 శాతం ఓట్లు మాత్రమే తగ్గాయి. కారణం.. వారిలా నేను అబద్దాలు చెప్పలేకోవడం, కానీ, జగన్.. కార్యర్తలు, ప్రజలందరి మనసులో ఉన్నాడు. రాజకీయాల్లో విలువలు, విశ్వసనీత ఉండాలి. మీ జగన్ మరో 25-30 సంవత్సరాలు రాజకీయాల్లో ఉంటాడు. మనం ఇచ్చిన ప్రతీ హామీని నెరవేర్చాం. ప్రజల కోసం ఇన్ని బటన్లు నొక్కిన మనకే ఈ పరిస్థితి ఉంటే.. రేపు ఇచ్చిన అన్నారు. రాబోయేది జగన్ 2.0 పాలన. మళ్లీ అధికారంలోకి వస్తాం. అందరి లెక్కలు తేలుస్తాం. అన్యాయాలు ఎవరు చేసినా వదిలిపెట్టం. తప్పు చేసిన వారిని చట్టం ముందు నిలబెడతాం. మన పాలనలో రెండున్నరేళ్లు కోవిడ్ ఉంది అందుకే కార్యకర్తలకు చేయాల్సింది చేయలేకపోయాం. జగన్ 2.0లో ప్రతీ కార్యకర్తకు తోడుంటాం. వాళ్ల ఇంటి పెద్దన్నగా వారికి తోడుగా ఉంటా' అని వైఎస్ జగన్ మరోసారి ఉద్ఘాటించారు. ఈ భేటీకి హాజరైన మాజీ మంత్రులు అంబటి రాంబాబు, మేరుగ నాగార్జున, విడదల రజని, ఎంపీ అయోధ్య రామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు పిన్నెల్లి, కాసు, బొల్లా సహా నియోజకవర్గాల సమన్వయ కర్తలు తదితరులు హాజరయ్యారు. అలాగే.. ఎంపీపీలు, జడ్పీటీసీలు, మున్సిపల్ చైర్ పర్సన్లు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## ప్రతి గామపంచాయతీ రూ. 300 దినసరి వేతన లక్ష్యం

### ఉపాధి హామీ పథకం ప్రతి అంశంలోనూ పురోగతి కనిపించాలి

### సిబ్బంది పనితీరులో బాధ్యతా రాహిత్యం కనిపిస్తే చర్యలు

### జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

విజయవాడ,ఫిబ్రవరి12(సాక్ష్యం): జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలు దినసరి సగటు వేతనం రూ. 300 హక్కుగా పొందేలా క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బంది సరైన ప్రణాళికతో పనులు చేపట్టేలా వ్యవహరించాలని, ప్రతి గ్రామ పంచాయతీలోనూ పురోగతి కనిపించాలని, సిబ్బంది పనితీరులో బాధ్యతా రాహిత్యం కనిపిస్తే చర్యలు తప్పవని



జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ హెచ్చరించారు. బుధవారం కలెక్టర్ డా. జి.లక్ష్మీశ కలెక్టరేట్ నుంచి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది, మునిసిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మండలం వారీగా, గ్రామపంచాయతీ వారీగా చేపడుతున్న పనులు, హాజరవుతున్న కూలీలు, సగటు వేతనం తదితర అంశాలపై సమీక్షించారు. ఈ ఏడాది జనవరితో పోల్చితే ఫిబ్రవరి నాటికి కొన్ని మండలాలు, గ్రామపంచాయతీల్లో సగటు వేతనంలో పెరుగుదల కనిపించిందని, పథకం అమల్లో మిగిలిన మండలాలు, గ్రామపంచాయతీలు కూడా లక్ష్యాలు చేరుకోవాలని ఆదేశించారు. ఫీల్డ్ అసిస్టెంట్లు క్రియాశీలంగా పనిచేయాలని స్పష్టం చేశారు. ఊాష్ట్ర పారిశ్రామిక శాఖ మార్గదర్శకాలకు అనుగుణంగా చేపట్టిన సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థల (ఎంఎస్ఎంఈ) సర్వేలో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ క్షేత్రస్థాయి సిబ్బందిని ఆదేశించారు. పోటీతత్వ, ఆరోగ్యకర పారిశ్రామిక ఆర్థిక వ్యవస్థను పెంపొందించడం, పారిశ్రామిక యూనిట్ల అవసరాలు, ఎంఎస్ఎంఈ యూనిట్లలో సాంకేతిక వినియోగం, నిర్వహణ నైపుణ్యాల్లో లోపాలను గుర్తించి, సరిదిద్దేందుకు కూడా సర్వే ఫలితాలు దోహదం చేస్తాయన్నారు. ఇప్పటివరకు 28,816 యూనిట్ల సర్వే పూర్తయిందని, మిగిలినవాటి సర్వేను కూడా త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. సర్వేను వేగవంతం చేసేందుకు ఎప్పటికప్పుడు గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బందికి మార్గనిర్దేశనర చేయాలని అధికారులను ఆదేశించారు. ఇదేవిధంగా పీఎం విశ్వకర్మ దరఖాస్తుల క్షేత్రస్థాయి పరిశీలన వారం రోజుల్లో పూర్తిచేయాలని ఆదేశించారు. నరేగా-ప్లలెపండగ కింద పశువుల షెడ్లకు సంబంధించి 746 పనులు మంజూరు కాగా 451 పనులు పూర్తయ్యాయని, మిగిలిన పనులను కూడా త్వరితగతిన పూర్తిచేయాలని అన్నారు. సీసీ రోడ్లకు సంబంధించి 612 పనులు మంజూరు కాగా 49.51 శాతం మేర పనులు పూర్తయ్యాయని, మిగిలిన రోడ్లను కూడా నెలాఖరులకు పూర్తిచేసేందుకు చొరవ చూపాలని ఆదేశించారు. రైతులకు సంజీవని వంటి పంట పొలాల్లో నీటి కుంటల (ఫార్మ్ పాండ్స్)పై అవగాహన కల్పించాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. మావేశంలో డ్వామా పీడీ ఎ.రాము, గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతి తదితరులు పాల్గొన్నారు. వర్చువల్‌గా మునిసిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## కాల్‌మనీ కేసులో కొత్త విషయాలు వెలుగులోకి

### ప్రధాన నిందితుడు మహబూబ్ సుభానీ కోట్లలో వసూలు

అమరావతి,ఫిబ్రవరి12(సాక్ష్యం): కాల్‌మనీ కేసులో సంచనలు వెలుగులోకి వస్తున్నాయి. తాజాగా నెల్లూరు జిల్లాలోని కావలిలో మనీస్కాం వెలుగు చూసింది. ఈ కేసులో ప్రధాన నిందితుడు మహబూబ్ సుభానీ ఆగడాలు మితిమిరిపోయాయి ఇప్పుడు ఈ కేసు ఏపీలో సంచలనంగా మారింది. కావలిలో మనీస్కాం ప్రధాన నిందితుడు మహబూబ్ సుభానీ రూ.వందల కోట్ల కుంభకోణాలను వెలుగులోకి వచ్చింది. ఏపీ, తెలంగాణ, కర్నాటక రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో మనీ స్కాంలు. మక్తల్, రాయచూర్, నరసరావుపేట, కాకినాడలో ఆర్థిక నేరాలువెలులుగోకి వచ్చాయి. కొన్నేళ్లుగా పోలీసుల నుంచి తప్పించుకు తిరుగుతూ కావలిలో మహబూబ్ సుభానీ మకాం వేసినట్లు పోలీసులు తెలిపారు.మక్తల్‌లో రూ.200కోట్లు స్వాహా చేసినట్లు మహబూబ్ సుభానీపై ఆరోపణలు వచ్చాయి. మక్తల్ ప్రాంత పీఎస్‌లలో మహబూబ్ సుభానీపై నాలుగు కేసులు నమోదయ్యాయి. ఏబీఎన్ కథనాలు చూసి కావలికి మక్తల్ బాధితులు చేరుకుంటున్నారు. కావలి ఎమ్మెల్యే కావ్యా కృష్ణారెడ్డిని ఫోనులో తెలంగాణ రాష్ట్రంలోని నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే శ్రీహరి అభినందించారు. ప్రజలు మోసపోతున్న వైనాన్ని పసిగట్టి పోలీసులని అలెర్ట్ చేయడంపై కావ్యా కృష్ణారెడ్డిపై ప్రశంశలు కురిపించారు. కాగా.. కావలిలో భారీ మనీ స్కాం బయటపడింది. ప్రజల నుంచి రూ. 78 కోట్లు వసూలు చేసి మహబూబ్ సుభానీ పరారయ్యాడు. ఎమ్మెల్యే కావ్య కృష్ణా రెడ్డి చొరవతో ఈ కుంభకోణం బహిర్గతమైంది. ఇందుకు సంబంధించి చేతులు కలిపి ప్రజల నుంచి భారీగా నగదు వసూలు చేశాడనే ఆరోపణలు వెల్లువెత్తాయి. మహబూబ్ సుభానీతో కలిసి పోలీసులే ఏజెంట్లుగా వ్యవహరించారు. మొదట్లో ఇద్దరు తహసీల్దార్లు, సీఐ, డీఎస్పీ ర్యాంక్ పోలీసు



మహబూబ్ సుభానీపై పోలీసులకు పెద్ద సంఖ్యలో బాధితులు ఫిర్యాదు చేస్తున్నారు. ముసునూరులో సుభానీ ఏడాదిన్నర నుంచి అనంతర్థ అసోషియేట్స్ పేరుతో కార్యాలయం కొనసాగిస్తున్నాడు. కొందరు పోలీసులు అతనితో అధికారులు పెట్టుబడులు పెట్టి రూ. కోట్లలో రాబట్టుకున్నారు. మహబూబ్ సుభానీ పరారైన విషయం తెలుసుకుని బాధితులు అనంతర్థ అసోషియేట్స్ కార్యాలయం వద్దకు భారీగా వస్తున్నారు.

## ప్రాక్టీస్ చేయని తులసిబాబుకు 48 లక్షల చెల్లింపులు

### విచారణకు ఎసిబికి లేఖ రాస్తామన్న ఉపసభాపతి

గుంటూరు,ఫిబ్రవరి12(సాక్ష్యం): న్యాయవాదిగా ప్రాక్టీస్ చేయని కామేపల్లి తులసిబాబును సీఐడీ కేసుల్లో లీగల్ అసిస్టెంట్‌గా నియమించి రూ.48లక్షలు చెల్లించడం సంచలనంగా మారింది. దీనిపై విచారణ కోసం ఏసీబీకి లేఖ రాయనున్నట్టు ఏపీ ఉపసభాపతి రఘురామకృష్ణరాజు తెలిపారు. తనపై జరిగిన కస్టోడియల్ టార్చర్ కేసుకు సంబంధించి న్యాయమూర్తి ఎదుట 164 స్టేట్‌మెంట్ ఇచ్చేందుకు ఆయన బుధవారం గుంటూరు జిల్లా జైలుకు వచ్చారు. కస్టోడియల్ టార్చర్ కేసులో నిందితుడిగా ఉన్న తులసిబాబును 2020 అక్టోబరు 6న లీగల్ అసిస్టెంట్‌గా నియమించారని, వాస్తవానికి తులసిబాబు 2021 అక్టోబర్‌లో ఏపీ బార్ కౌన్సిల్‌లో న్యాయవాదిగా నమోదు చేసుకున్నారని రఘురామ తెలిపారు. ఎన్‌రోల్ అయిన మూడు నెలల్లోనే 12 కేసుల్లో సహకరించినందుకు తులసిబాబుకు సీఐడీ రూ.48 లక్షల ఫీజు చెల్లించిందని రఘురామ పేర్కొన్నారు. ఇది తులసిబాబుకు, సీఐడీ మాజీ ఛీఫ్ సునీల్ కుమార్‌కు మధ్య సాన్నిహిత్యాన్ని తెలియజేస్తోందన్నారు. హైకోర్టులోని 12 సీఐడీ కేసుల ట్రయల్ కోసం నియమిస్తున్నట్లు పేర్కొన్నారని, వాస్తవానికి సీఐడీ క్రిమినల్ కేసుల విషయంలో హైకోర్టులో ట్రయల్ ఉండదన్నారు. హైకోర్టులో సీఐడీ కేసుల ట్రయల్ కోసం ప్రభుత్వం నుంచి రూ.కోటి తీసుకొని అవినీతికి పాల్పడ్డారన్న రఘురామ.. దీనిపై విచారణ జరపాలని ఏసీబీని లేఖ ద్వారా కోరనున్నట్లు తెలిపారు.

## విజయవాడ సితార గ్రౌండ్స్ ఎగ్జిబిషన్‌లో అగ్నిప్రమాదం

### దగ్ధమైన పలు వ్యాపార స్టాళ్లు

విజయవాడ,ఫిబ్రవరి12(సాక్ష్యం): విజయవాడ నగరంలోని సితార గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన జలకన్య ఎగ్జిబిషన్‌లో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో ఎగ్జిబిషన్ పూర్తిగా దగ్ధమైంది. ఈ ఎగ్జిబిషన్‌లో వంట సామాగ్రిలో గ్యాస్ బండలు ఉండడంతో..



అవి సైతం పేలాయి. ఈ ప్రమాదంతో ఈ ఎగ్జిబిషన్ పరిసర ప్రాంతాల్లో నివాసం ఉంటున్న ప్రజలు భయంతో పరుగులు తీశారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బందితోపాటు పోలీసులు హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకున్నారు. అనంతరం మంటలను అదుపులోకి తీసుకు వచ్చేందుకు అగ్నిమాపక సిబ్బంది ప్రయత్నిస్తున్నారు. అగ్నిప్రమాదం ఘటనపై విజయవాడ వెస్ట్ డివిజన్ ఏసీపీ ఎన్ఎస్వీకే దుర్గారావుకు ఫోన్ చేసి హో మంత్రి అనిత ఆరా తీశారు. ఈ ప్రమాదంలో ప్రాణ, ఆస్తి నష్టం ఏమైనా జరిగిందా? అంటూ వివరాలు అడిగి ఆమె తెలుసుకున్నారు. గ్యాస్ సిలిండర్ పేలుడు కారణంగానే మంటలు వ్యాపించాయని.. అయితే వాటిని అదుపులోకి తీసుకు వచ్చామని హోం మంత్రి అనితకు ఆయన వివరించారు.

## బర్డ్ ఫ్లూ వల్లే కోళ్లు చనిపోతున్నాయి

### మంత్రి అచ్చన్నాయుడు వెల్లడి

అమరావతి,ఫిబ్రవరి12(సాక్ష్యం): బర్డ్ ఫ్లూ వల్లే కోళ్లు చనిపోయాయని రాష్ట్ర వ్యవసాయ, పశు సంవర్ధక శాఖ మంత్రి కె. అచ్చెన్నాయుడు వెల్లడించారు. చనిపోయిన కోళ్లను.. మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లోని ల్యాబ్‌కు పంపగా.. అవి బర్డ్ ఫ్లూ వల్లే చనిపోయినట్లు నివేదికలో స్పష్టమైందని చెప్పారు. ఈ వ్యాధి వల్ల ఏలూరు జిల్లా బాదంపూడిలో 2 లక్షల కోళ్లు, ఎన్టీఆర్ జిల్లా గంపలగూడెంలో 7 వేల కోళ్లు



చనిపోయినట్టు సమాచారం ఉందన్నారు. బుధవారం అమరావతిలో మంత్రి అచ్చెన్నాయుడు విలేకర్లతో మాట్లాడుతూ.. పౌల్ట్రీలలో ఉన్న గుడ్లను కూడా పూడ్చి వేయించామని చెప్పారు. ఈ బర్డ్ ఫ్లూ కారణంగా దాదాపు 5 లక్షల కోళ్లు చనిపోయినట్లు సమాచారం ఉందని.. కానీ 40 లక్షల కోళ్లు చనిపోయినట్లు ప్రచారం అయితే జరుగుతోందన్నారు. స్వల్ప ఉష్ణోగ్రతలో ఇలాంటి పరిస్థితి వస్తుందని తెలిపారు. ఈ బర్డ్ ఫ్లూ ప్రబలిన ప్రాంతాల్లో 10 కిలోమీటర్ల పరిధిలోని షాపులను మూసి వేశామన్నారు. ఇక బర్డ్ ఫ్లూ వల్ల ఆందోళన చెందాల్సిన పని లేదని స్పష్టం చేశారు. ఉష్ణోగ్రతలు ఎంత వేగంగా పెరిగితే అంతే వేగంగా ఈ వ్యాధి తగ్గుతుందన్నారు. పౌల్ట్రీలలో శానిటేషన్ సరిగ్గా లేకపోవడం వల్ల ఈ వ్యాధి వచ్చిందన్నారు. రాష్ట్రంలో 10 కోట్లకు పైగా కోళ్లు ఉన్నాయని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. మరోవైపు తెలంగాణలో సైతం లక్షలాది కోళ్లు ఈ వ్యాధి వల్ల మరణిస్తున్నాయి. ఇక మార్కెట్‌లో చికెన్ ధరలు సైతం అమాంతంగా పడిపోయాయి. కేజీ చికెన్ ధర రూ. 150గా ఉంది. అయినా చికెన్ కొనుగోలు చేసేందుకు వినియోగ దారులు భయాందోళనలకు గురవుతోన్నారు.

## భారత్, పాకిస్థాన్ మ్యాచ్ లకు అంపైర్లుగా పాల్ రిఫీల్, ఇల్లింగ్ వర్త్

**థర్డ్ అంపైర్ గా మైకేల్ గాఫ్**

**ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ లీగ్ మ్యాచ్ ల అంపైర్ల వివరాల ప్రకటన**

చిరకాల ప్రత్యర్థులు ఇండియా, పాకిస్థాన్ మధ్య వన్డే మ్యాచ్ ఈనెలలోనే జరుగనుంది. దుబాయ్ స్టేడియంలో ఈనెల 20న ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీలో భాగంగా లీగ్ మ్యాచ్ లో ఇరుజట్లు తలపడనున్నాయి. ఇరుజట్ల మధ్య మ్యాచ్ అంటే ఎంత హై ఓల్టేజ్ ఉంటుందో చెప్పడానికి వీలు లేకుండా ఉంటుంది. పైగా, గత ఎడిషన్ ఫైనల్లో తనను ఓడించి కప్పు సాధించిన పాక్ పై ప్రతీకారం తీర్చుకోవాలని భారత్ పట్టుదలగా ఉంది. ఇక తాజాగా ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీకి సంబంధించి లీగ్ మ్యాచ్ ల అంపైర్ల వివరాలను ప్రకటించింది. భారత్, పాకిస్థాన్ మధ్య మ్యాచ్ కు ఆన్ ఫీల్డ్ అంపైర్లుగా పాల్ రిఫీల్, రిచర్డ్ ఇల్లింగ్ వర్త్ వ్యవహరించనున్నారు. థర్డ్ అంపైర్ గా మైకేల్ గాఫ్, ఫోర్త్ అంపైర్ గా అడ్రియన్ హెూల్డ్ స్టాక్, మ్యాచ్ రిఫరీగా డేవిడ్ బూన్ బాధ్యతలు నిర్వర్తించనున్నారు. ఇక, మెగాటోర్నీకిం ఎంపికైన భారత రిఫరీ జవగళ్ శ్రీనాథ్, అంపైర్ నితిన్ మీనన్ వ్యక్తిగత కారణాలతో తప్పుకున్నారు. ఈనెల 19 నుంచి న్యూజిలాండ్, పాక్ జట్ల మధ్య జరిగే లీగ్ మ్యాచ్ తో మెగటోర్నీ ఆరంభమవుతుంది. ఈ మ్యాచ్ ద్వారా దాదాపు 8 ఏళ్ల తర్వాత టోర్నీ మళ్లీ జరుగనుంది. ఇక తొలి మ్యాచ్ కు ఆన్ ఫీల్డు అంపైర్లుగా షర్ఫుద్దౌలా ఇబ్నే షాషిద్, రిచర్డ్ కెటిల్ బ్రూ వ్యవహరించనున్నారు. టీవీ అంపైర్ గా జొయెల్ విల్సన్, ఫోర్త్ అంపైర్ గా అలెక్స్ వార్ఫ్ బాధ్యతలు నిర్వర్తిస్తారు. మ్యాచ్ రిఫరీగా అండ్రూ పైక్రాఫ్ట వ్యవహరిస్తారు. ఇక ఈనెల 23న బంగ్లాదేశ్ తో భారత్ అమీతుమీ తేల్చుకోనుంది. ఈ మ్యాచ్ కు ఆన్ ఫీల్డు అంపైర్లుగా అడ్రియన్ హెూల్డ్ స్టాక్, పాల్ రిఫీల్ వ్యవహరించనున్నారు.

టీవీ అంపైర్ గా రిచర్డ్ ఇల్లింగ్ వర్త్, ఫోర్త్ అంపైర్ గా మైకేల్ గాఫ్ బాధ్యతలు నిర్వర్తిస్తారు. మ్యాచ్ రిఫరీగా డేవిడ్ బూన్ వ్యవహరిస్తారు. మర్చి 2న న్యూజిలాండ్ తో భారత్ చివరి లీగ్ మ్యాచ్ ఆడనుంది. ఈ మ్యాచ్ కు ఆన్ ఫీల్డు అంపైర్లుగా మైకేల్ గాఫ్, రిచర్డ్ ఇల్లింగ్ వర్త్ వ్యవహరించనున్నారు. టీవీ అంపైర్ గా అడ్రియన్ హెూల్డ్ స్టాక్, ఫోర్త్ అంపైర్ గా పాల్ రిఫీల్ బాధ్యతలు నిర్వర్తిస్తారు. మ్యాచ్ రిఫరీగా డేవిడ్ బూన్ నియమితులయ్యారు. టోర్నీలో పాల్గొంటున్న ఎనిమిది జట్లు రెండు గ్రూపులుగా విడిపోయి ఆడుతున్నాయి. గ్రూప్-ఏలో ఇండియా, పాకిస్థాన్, న్యూజిలాండ్, బంగ్లాదేశ్, గ్రూప్-బిలో ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, సౌతాఫ్రికా, ఆఫ్ఘనిస్తాన్ ఆడుతున్నాయి. లీగ్ దశలో టాప్ -2లో నిలిచిన జట్లు సెమీస్ కు అర్హత సాధిస్తాయి. ఇక టోర్నీలో భారత్ తన లీగ్ మ్యాచ్ లను దుబాయ్ లో ఆడుతుంది. ఒకవేళ నాకౌట్ కు అర్హత సాధిస్తే ఆ మ్యాచ్ లు కూడా దుబాయ్ లోనే నిర్వహిస్తారు. ఈ టోర్నీని రెండుసార్లు గెలిచి భారత్, ఆసీస్ అత్యంత విజయ వంతమైన జట్లుగా నిలిచాయి. 2017లో చివరిసారిగా ఫైనల్ చేరిన భారత్, పాక్ చేతిలో ఘోరంగా ఓడిపోయింది. ఈసారి గెలిచి టోర్నీలో హ్యాట్రిక్ సాధించాలని పట్టుదలగా ఉంది.




## సంజు సామ్సన్ వేలికి శస్త్రచికిత్స

### ఐపీఎల్ 2025లో ఆడడంపై అనుమానం!

భారత వికెట్ కీపర్-బ్యాటర్ సంజు సామ్సన్ తన వేలికి శస్త్రచికిత్స చేయించుకున్నారు. ఐపీఎల్ 2025లో అతను పాల్గొనగలడా అన్నదానిపై పెద్ద చర్చ జరుగుతోంది. ఈ నెల ప్రారంభంలో ఇంగ్లాండ్‌తో జరిగిన ఐదవ టీ20లో, పేసర్ జోఫ్రా ఆర్చర్ వేసిన బంతి అతని కుడి చూపుడు వేలిని బలంగా తాకడంతో గాయపడ్డాడు. ఆ గాయంతో ఇన్నింగ్స్ ముగిసిన తర్వాత అతని స్థానంలో ధ్రువ్ జురెల్ వికెట్ కీపింగ్ బాధ్యతలు చేపట్టాడు. శస్త్రచికిత్స



అనంతరం సామ్సన్ పూర్తిగా కోలుకోవడానికి దాదాపు ఒక నెల సమయం పడుతుంది. అయితే, మార్చి 21-23 వారాంతంలో ప్రారంభమయ్యే ఐపీఎల్ 2025కు అతను ఫిట్‌గా ఉండే అవకాశం ఉంది. ఈ గాయంతో అతను కేరళ తరపున రంజీ ట్రోఫీ క్వార్టర్ ఫైనల్‌కు దూరమయ్యాడు. ఇంగ్లాండ్‌తో జరిగిన ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో సంజు సామ్సన్ ఘోరంగా విఫలమయ్యాడు. మొత్తం ఐదు ఇన్నింగ్స్‌ల్లో కేవలం 51 పరుగులే చేయగలిగాడు. దీంతో, భారత మాజీ క్రికెటర్లు రవిచంద్రన్ అశ్విన్, క్రిస్ శ్రీకాంత్ అతనిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. అశ్విన్ మాట్లాడుతూ, "ఒక బ్యాట్స్‌మన్‌గా ఇలాగే అవుట్ అవుతూ ఉంటే, అతని మనస్సు మాయలు చేస్తుంది. బౌలర్ ఒకే విధంగా బౌలింగ్ చేస్తూ ఉంటే, నేను ఇలా అవుట్ అవుతున్నాను, నా బ్యాటింగ్‌లో ఏదైనా లోపముందా? అనే ప్రశ్నలు మనస్సులో కలుగుతాయి" అని తెలిపారు. శ్రీకాంత్ కూడా సంజు బ్యాటింగ్‌పై అసంతృప్తిని వ్యక్తం చేస్తూ, "ఒకే విధంగా ఐదుసార్లు అవుట్ అవ్వడం అర్థరహితం. అతను తన అహాన్ని నిరూపించుకోవడానికి ప్రయత్నిస్తున్నాడా? లేదా తన ఆటతీరును మార్చుకోవడానికి ఇబ్బంది పడుతున్నాడా? అనే విషయంలో స్పష్టత లేదు" అని అన్నారు. బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా ప్రకారం, మార్చి 23న ప్రారంభం కానున్న ఐపీఎల్ 2025లో సంజు సామ్సన్ పాల్గొనడం ఖాయమనే నమ్మకముంది. ముంబైలో జరిగిన ప్రత్యేక సమావేశంలో ఐపీఎల్ తేదీలను ప్రకటించిన ఆయన, "%ఖూా% మార్చి 23 నుంచి ప్రారంభం కానుంది" అని స్పష్టం చేశారు. అయితే, దీనిపై బీసీసీఐ ఇంకా అధికారిక ప్రకటన చేయలేదు. సంజు సామ్సన్ గాయం నుంచి త్వరగా కోలుకుని ఐపీఎల్ 2025లో తన ఫామ్‌ను తిరిగి పొందగలడా? అనే ప్రశ్నకు సమాధానం తెలియాలంటే మరికొన్ని రోజులు వేచి చూడాల్సిందే.




## బుమ్రా ఛాంపియన్స్ ట్రోఫీకి దూరం అవుతాడా?

### వెన్ను గాయంతో బాధపడుతున్న బుమ్రా

టీమ్ఇండియా పేసర్ జస్ప్రీత్ బుమ్రా ఛాంపియన్స్ ట్రోఫీకి దూరం అవుతాడని వార్తలు వస్తున్నాయి. ఇదే విషయంపై భారత మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రా స్పందించాడు. జస్ప్రీత్ బుమ్రా ఛాంపియన్స్ ట్రోఫీలో ఆడకపోతే, టీమ్ ఇండియానే గ్రూప్ ఏలో అత్యంత బలహీనమైన పేస్ అటాక్‌ను కలిగి ఉంటుందని అభిప్రాయపడ్డాడు. ఇటీవలి కాలంలో టీమ్ ఇండియా పేసర్లు ఎవరూ తమ అత్యుత్తమ ఫామ్ కనబరచలేదని తెలిపాడు. ఇది ఐసీసీ టోర్నమెంట్‌లో జట్టును ఇబ్బందుల్లోకి నెట్టే అవకాశం ఉందని పేర్కొన్నాడు. "గాయం నుంచి కోలుకున్న తర్వాత 50 ఓవర్ల ఫార్మాట్‌లో మహ్మద్ షమీ ఇంకా అత్యుత్తమ పెర్ఫామెన్స్ చేయలేదు. రీఎంట్రీ తర్వాత షమీ టాప్ గేర్‌ను అందుకోలేదు. అతని స్పీడ్ తగ్గింది. స్పీడ్ అనేది ఒక్కో బౌలర్‌కు ఒక్కోలా పనిచేస్తుంది. భువనేశ్వర్ కుమార్ గంటకు 132 కి.మీ వేగంతో బౌలింగ్ చేస్తాడు. షమీ అదే వేగంతో వేస్తే కుదరదు. షమీ గంటకు 137-138 కి.మీ వేగంతో బౌలింగ్ చేస్తే మంచి ఫలితాలు వస్తాయి." అని ఆకాశ్ చోప్రా తెలిపాడు. టీమ్ఇండియా యంగ్ బౌలర్ హర్షిత్ రాణా పరుగులు ఎక్కువగా సమర్పించుకుంటున్నాడని ఆకాశ్ చోప్రా అభిప్రాయపడ్డాడు. అతడిలో అనుభవలేమి స్పష్టంగా కనిపిస్తోందని పేర్కొన్నాడు. "కటక్ పిచ్ లో మంచి లెంగ్త్ లో బౌలింగ్ వేయాల్సింది. కానీ హర్షిత్ అలా చేయలేకపోయాడు. స్టంప్స్‌కు దూరంగా బాల్స్ వేశాడు. దీంతో మూడు ఓవర్ల తర్వాత అతడి స్పెల్‌ను కెప్టెన్ ఆపాడు. కానీ హర్షిత్ హిట్ ది డెక్ శైలితో పాత బంతితో బాగా బౌలింగ్ చేస్తాడు." అని ఆకాశ్ చోప్రా అభిప్రాయపడ్డాడు. కాగా, ఆసీస్ టూర్ చివరిలో వెన్నునొప్పితో ఇబ్బందిపడిన బుమ్రా అప్పట్నుంచి ఏ మ్యాచ్ ఆడలేదు. ఒకవేళ బుమ్రా ఛాంపియన్స్ ట్రోఫీకి అందుబాటులో లేకపోతే ఇంగ్లాండ్ తో వన్డే సిరీస్‌లో అరంగేట్రం చేసిన యువ పేసర్ హర్షిత్ రాణాను జట్టులోకి తీసుకునే అవకాశం ఉంది. ఛాంపియన్స్ ట్రోఫీ ఫిబ్రవరి 19నుంచి ప్రారంభం కానుంది. ఇప్పటికే అన్ని దేశాలు జట్లను ప్రకటించాయి. జట్టులో మార్పులు, చేర్పులకు మంగళవారంతో గడువు ముగియనుంది. వెన్నునొప్పి కారణంగా ఆటకు దూరంగా ఉన్న భారత స్టార్ పేసర్ బుమ్రా ఛాంపియన్స్ ట్రోఫీ బరిలో ఉంటాడా? లేదా అనే దానిపై బీసీసీఐ మంగళవారం నిర్ణయం తీసుకోనుంది.

# ఇంగ్లాండ్‌పై భారత్ సూపర్ విక్టరీ

### ఇంగ్లాండ్ ను వైట్ వాష్ చేసిన భారత జట్టు

- 142 పరుగుల తేడాతో విజయం
- 3-0 తేడాతో సిరీస్ కైవశం
- భారీ స్కోర్ నమోదు చేసిన భారత్
- తకంతో కదం తొక్కిన శుభ్‌మన్ గిల్
- విరాట్, అయ్యర్ మెరుపు ఇన్నింగ్స్
- వన్డేల్లో కోహ్లి 73వ అర్ధ సెంచరీ పూర్తి



**భారత్-ఇంగ్లాండ్ మధ్య జరుగుతున్న 3 మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో చివరి మ్యాచ్ అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో జరిగింది. ఈ మ్యాచ్‌లో ఇండియా బ్యాటింగ్, బౌలింగ్ లో అదరగొట్టి 142 పరుగుల తేడాతో విజయం సాధించింది. దీంతో ఇంగ్లాండ్ జట్టును వైట్ వాష్ చేస్తూ సిరీస్‌ను 3-0 తేడాతో భారత జట్టు గెలుచుకుంది. టాస్ గెలిచిన ఇంగ్లాండ్ కెప్టెన్ జోస్ బట్లర్ ముందుగా బౌలింగ్ ఎంచుకోవడంతో భారత్ బ్యాటింగ్ కు దిగింది. భారత్ అద్భుతమైన బ్యాటింగ్ తో 50 ఓవర్లలో ఇంగ్లాండ్ ముందు 357 పరుగుల లక్ష్యాన్ని ఉంచింది. భారీ టార్గెట్ లో బ్యాటింగ్ కు దిగిన ఇంగ్లాండ్ జట్టు 34.2 ఓవర్లలో 214 పరుగులకు ఆలౌట్ అయింది. 357 పరుగుల టార్గెట్ తో బరిలోకి దిగిన ఇంగ్లాండ్ ను భారత బౌలర్లు చెడుగుడు ఆడుకున్నారు.**

ఆరంభం నుంచే ఇంగ్లాండ్ పై పట్టు సాధించి పరుగులు చేయకుండా అడ్డుకున్నారు. ఇంగ్లాండ్ కు మంచి ఆరంభం లభించింది. 11 ఓవర్లలో 2 వికెట్లకు 89 పరుగులు చేసింది. బెన్ డకెట్ దూకుడుగా ఆటను ప్రారంభించాడు కానీ, పెద్ద ఇన్నింగ్స్ ఆడలేకపోయాడు. అతను 22 బంతుల్లో 34 పరుగులు చేశాడు. అర్ష్‌దీప్ సింగ్ వేసిన ఒక ఓవర్‌లో డకెట్ వరుసగా 4 ఫోర్లు కొట్టాడు. డకెట్ తన ఇన్నింగ్స్‌లో 8 ఫోర్లు కొట్టాడు. అర్ష్‌దీప్ సింగ్ వేసిన బంతికి కెప్టెన్ రోహిత్ శర్మ అతన్ని క్యాచ్‌గా తీసుకున్నాడు. డకెట్ తర్వాత, ఫిలిప్ సాల్ట్ 21 బంతుల్లో 23 పరుగులు చేసి ఔటయ్యాడు. సాల్ట్ 4 ఫోర్లు కొట్టి అర్ష్‌దీప్ బౌలింగ్‌లో అక్షర్ బౌలింగ్‌లో క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. కుల్దీప్ యాదవ్ భారత్ కు మూడో వికెట్ అందించాడు. అతను టామ్ బాంటన్, జో రూట్ భాగస్వామ్యాన్ని కట్ చేశాడు. వీరిద్దరూ మూడో వికెట్‌కు 46 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. కుల్దీప్ బాంటన్ ను కేఎల్ రాహుల్ క్యాచ్ తో అందుకున్నాడు. బాంటన్ 41 బంతుల్లో 38 పరుగులు చేశాడు. ఆ తర్వాత లెజెండరీ బ్యాట్స్‌మన్ జో రూట్‌ను అక్షర్ పటేల్ క్లీన్ బౌల్డ్ చేశాడు. రూట్ 29 బంతుల్లో 24 పరుగులు మాత్రమే చేసి పెవిలియన్ కు చేరాడు. 22 ఓవర్లలో 4 వికెట్లకు 139 పరుగులు చేసిన ఇంగ్లాండ్ ఆ తర్వాత కూడా భారత బౌలింగ్ ముందు నిలవలేకపోయింది. ఆ తర్వాత హర్షిత్ రాణా, వాషింగ్టన్ సుందర్ లు రాణించడంతో ఇంగ్లాండ్ కష్టాలు మరింత పెరిగాయి. ఇంగ్లాండ్ స్కోరు 31 ఓవర్లలో 8 వికెట్లకు 179 పరుగులు చేసింది. మొత్తంగా బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా, అక్షర్ పటేల్, హార్దిక్ పాండ్యా తలా 2 వికెట్లు తీసుకోవడంతో ఇంగ్లాండ్ జట్టు 214 పరుగులకు ఆలౌట్ అయింది. దీంతో ఇంగ్లాండ్ పై ఇండియా 142 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్ తో పాటు సిరీస్ మొత్తంగా పరుగుల వరద పారించిన భారత వైస్ కెప్టెన్ శుభ్ మన్ గిల్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ తో పాటు ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డును అందుకున్నాడు. అనతకుముందు మూడో వన్డేలో ఇంగ్లాండ్ కు 357 పరుగుల లక్ష్యాన్ని భారత్ నిర్దేశించింది. బుధవారం అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో ఇంగ్లాండ్ బౌలింగ్ ఎంచుకుంది. దీంతో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత జట్టు 50 ఓవర్లలో 356 పరుగులకు ఆలౌట్ అయింది. శుభ్‌మన్ గిల్ (102 బంతుల్లో 112 పరుగులు) సెంచరీ సాధించాడు. విరాట్ కోహ్లి 52, శ్రేయాస్ అయ్యర్ 78, కేఎల్ రాహుల్ 40 పరుగులు చేసి జట్టు స్కోరును 350 దాటించారు. విరాట్ ఎట్టకేలకు తన హాఫ్ సెంచరీతో విమర్శలకు సమాధానం ఇచ్చాడు. వన్డేల్లో అతడికి ఇది 73వ అర్ధ సెంచరీని పూర్తి చేశాడు. బోర్డర్- గావస్కర్ ట్రోఫీ తర్వాత తాజా మ్యాచ్‌లో కోహ్లి అద్భుతమైన టచ్‌లో కనిపించాడు. రెండో వికెట్‌కు గిల్‌తో కలిసి కీలకమైన 116 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పాడు. ఈ ఇన్నింగ్స్‌లో 7 ఫోర్లు, 1 సిక్సు ఉంది. కీలకమైన ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు విరాట్ వైట్‌బాల్ ఫార్మాట్లో కమ్‌బ్యాక్ ఇవ్వడం భారత్‌కు శుభసూచికం. గత మ్యాచ్‌లో కెప్టెన్ సెంచరీతో అలరించగా, తాజాగా విరాట్ హాఫ్ సెంచరీతో రాణించాడు. ఈ సిరీస్‌తో సీనియర్లిద్దరూ టచ్‌లోకి రావడంతో టీమ్ఇండియా ఫ్యాన్స్ సోషల్ మీడియాలో తమ ఆనందం షేర్ చేసుకుంటున్నారు. ఇక రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు కూడా కోహ్లి ఇన్నింగ్స్‌ను ప్రశంసిస్తూ పోస్ట్ షేర్ చేసింది. 'కింగ్ ఈజ్ బ్యాక్' అనే హ్యాష్ ట్యాగ్‌లతో సోషల్ మీడియాలో పోస్టులు వైరల్ అవుతున్నాయి. ఓపెనర్ రోహిత్ బ్యాటింగ్ చేస్తున్నప్పుడు హాట్‌స్టార్ వ్యూవర్స్ సంఖ్య 80 లక్షలుగా ఉంది. కోహ్లి వచ్చిన తర్వాత అకస్మాత్తుగా 1.9 కోట్లకు చేరుకుందని ఓ ఫ్యాన్ పోస్ట్ చేశాడు. మరోవైపు, శ్రేయస్ అయ్యర్ కూడా నిలకడగా ఆడుతున్నాడు. నాలుగో స్థానంలో స్థిరంగా రాణిస్తూ జట్టులో చోటు పదిలం చేసుకుంటున్నాడు. ఈ సిరీస్‌లో రెండు హాఫ్ సెంచరీలు నమోదు చేసి తన ప్రతిభ చాటుకుంటున్నాడు.

ఈ సిరీస్‌లో అయ్యర్ రెండో హాఫ్ సెంచరీ కొట్టాడు. మూడో వన్డేల్లో ఎనిమిది ఫోర్లు, రెండు సిక్సర్లతో విరుచుకుపడ్డాడు. 64 బంతుల్లోనే 78 పరుగులు చేశాడు. 122 పరుగుల వద్ద విరాట్ ఔట్ అవ్వగానే అయ్యర్ క్రీజులోకి వచ్చాడు. ఎదుర్కొన్న తొలి బంతి నుంచే ఆధిపత్యం చూపించాడు. ఎడా పెడా బౌండరీలతో స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. ఈ క్రమంలోనే 43 బంతుల్లో అర్ధ సెంచరీ పూర్తి చేశాడు. ఆ తర్వాత వేగంగా సెంచరీ దిశగా దూసుకెళ్లాడు. దురదృష్టవశాత్తూ 78 పరగులు వద్ద ఆదిల్ రషీద్ బౌలింగ్‌లో క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరాడు. అయ్యర్, గిల్ 93 బంతుల్లో మూడో వికెట్‌కు 104 పరుగులు జోడించారు. కాగా, తొలి వన్డేలో 59 పరుగులు చేసిన అయ్యర్, రెండో మ్యాచ్‌లో 44 రన్స్‌తో రాణించాడు. 2023 వన్డే వరల్డ్‌కప్ నుంచి నాలుగో స్థానంలో 53.40 యావరేజ్‌తో పరుగులు చేస్తున్నాడు. ఇప్పటివరకు నాలుగో స్థానంలో అయ్యర్ 18 ఇన్నింగ్స్‌లలో 114.59 స్ట్రైక్ రేట్‌తో 801 పరుగులు చేశాడు. ఇందులో 2 సెంచరీలు, 6 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఇక ఇంగ్లాండ్ బౌలర్లలో ఆదిల్ రషీద్ 4 వికెట్లు పడగొట్టగా, మార్క్ వుడ్ 2 వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు.

గస్ అట్కిన్సన్, సాకిబ్ మహమూద్, జో రూట్ తలా ఒక వికెట్ పడగొట్టారు. మూడు వన్డేల సిరీస్‌లో భారత్ 2-0 ఆధిక్యంలో ఉంది. ఇంగ్లాండ్ విజయానికి 357 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. ఇన్నింగ్స్ చివరి ఓవర్లో టీం ఇండియా రెండు వికెట్లు కోల్పోయింది. ఇందులో అర్ష్‌దీప్ సింగ్ రనౌట్ కాగా, వాషింగ్టన్ సుందర్ మార్క్ వుడ్ బౌలింగ్‌లో హ్యారీ బ్రూక్‌కు క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. భారత జట్టులో 3 మార్పులు జరిగాయి. రవీంద్ర జడేజా, మహ్మద్ షమీలకు విశ్రాంతి ఇచ్చారు.

వరుణ్ చక్రవర్తి గాయపడ్డాడు. కుల్దీప్ యాదవ్ ప్లేయింగ్ ఎలెవన్ లోకి తిరిగి వచ్చాడు. అర్ష్‌దీప్ సింగ్, వాషింగ్టన్ సుందర్‌లకు అవకాశం లభించింది. ఇంగ్లీష్ జట్టు ఒక మార్పు చేసింది. జేమీ ఓవర్టన్ స్థానంలో టామ్ బాంటన్ కు అవకాశం ఇచ్చారు. 2011 నుండి ఇంగ్లాండ్‌తో జరిగిన 3 లేదా అంతకంటే ఎక్కువ మ్యాచ్‌ల సిరీస్‌లో భారతదేశం అన్ని మ్యాచ్‌లను గెలుచుకుంది.




## గిల్ ఆల్‌టైమ్ రికార్డ్

**సెంచరీతో చెలరేగిన గిల్**

**50వ వన్డే సెంచరీ చేసిన గిల్**

**ఖాతాలో పలు రికార్డులు నమోదు**

టీమ్ఇండియా యంగ్ బ్యాటర్ శుభ్‌మన్ గిల్ ఇంగ్లాండ్ తో మూడో వన్డేలో శతకంతో కదం తొక్కాడు. తొలి ఓవర్ నుంచే అద్భుతమైన ఆటతో అలరించిన గిల్ 102 బంతుల్లో 112 పరుగులు చేశాడు. ఇందులో 14 ఫోర్లు, 3 సిక్స్‌లు ఉన్నాయి. కాగా, గిల్‌కు వన్డేల్లో ఇది 7వ సెంచరీ. ఈ క్రమంలో గిల్ పలు అరుదైన ఘనతలు తన ఖాతాలో వేసుకున్నాడు. గిల్ కెరీర్ లో ఇది తనకు 50వ వన్డే మ్యాచ్. భారత్ తరఫున 50వ వన్డేలో సెంచరీ సాధించిన తొలి బ్యాటర్‌గా రికార్డు సృష్టించాడు.గిల్ కన్నా ముందు ఏ భారత ఆటగాడు కూడా 50వ మ్యాచ్‌లో శతకం బాదలేదు. 50 మ్యాచ్‌ల్లోనే గిల్ 2500 పరుగుల మార్క్ దాటాడు. ఈ క్రమంలో వన్డేల్లో అత్యధిక వేగంగా ఈ మైలురాయి అందుకున్న ఆటగాడిగా నిలిచాడు. ఇదివరకు ఈ రికార్డ్ సౌతాఫ్రికా బ్యాటర్ హషీమ్ ఆమ్లా (51 మ్యాచ్‌ల్లో) పేరిట ఉంది. తాజా మ్యాచ్‌తో గిల్ ఆ రికార్డ్ బద్దలు కొట్టాడు. గిల్ వన్డేల్లో ఇప్పటివరకు 2587 పరుగులు చేశాడుఅహ్మదాబాద్ నరేంద్ర మోదీ స్టేడియంలో ఈ మ్యాచ్ జరుగుతుంది. అయితే ఈ స్టేడియంలో గిల్ అన్ని ఫార్మాట్ (టీ20, వన్డే,




టెస్టు, ఐపీఎల్)ల్లో సెంచరీ నమోదు చేశాడు. ఈ క్రమంలో ఒకే వేదికపై అన్ని ఫార్మాట్లలో సెంచరీ బాదిన భారత తొలి బ్యాటర్‌గా రికార్డ్ సృష్టించాడు. అంతర్జాతీయ, ఐపీఎల్ (3) కలిపి గిల్ నరేంద్ర మోదీ స్టేడియంలో 6 శతకాలు నమోదు చేశాడు. ఇక ప్రపంచవ్యాప్తంగా ఒకే స్టేడియంలో అన్ని ఫార్మాట్లలో సెంచరీ సాధించిన ఐదో ఆటగాడిగా నిలిచాడు. అవయవ దానంపై అవగాహన కల్పించేందుకు బీసీసీఐ ముందడుగు వేసింది. ఈ క్రమంలో మూడో వన్డేలో ఇంగ్లాండ్- టీమ్ఇండియా ప్లేయర్స్ గ్రీన్ ఆర్మ్ బ్యాండ్స్ ధరించి మైదానంలోకి దిగారు. బీసీసీఐ తలపెట్టిన 'డొనేట్ ఆర్గాన్స్, సేవ్ లైవ్స్'కు మద్దతుగా రెండు జట్లూ గ్రీన్ ఆర్మ్ బ్యాండ్‌లు ధరించాయి.

# ఫిబ్రవరి 14న రాబోతోన్న 'బ్రహ్మ ఆనందం'

## 'బ్రహ్మ ఆనందం' చిత్రంతో బ్రహ్మానందంకు పుత్రోత్సాహం కలగాలి ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో మెగాస్టార్ చిరంజీవి

మళ్ళీ రావా, ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ, మసూద వంటి హ్యాట్రిక్ హిట్ల తరువాత స్వధర్మ్ ఎంటర్‌టైన్‌మెంట్ నుంచి 'బ్రహ్మ ఆనందం' అనే చిత్రం రాబోతోంది. ఈ చిత్రంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత బ్రహ్మానందం, అతని కుమారుడు రాజా గౌతమ్ ప్రధాన పాత్రలు పోషించారు. ప్రియా వడ్లమాని, ఐశ్వర్య హోలక్కల్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. శ్రీమతి సావిత్రి,శ్రీ ఉమేష్ కుమార్ సమర్పణలో రూపొందించిన ఈ చిత్రాన్ని నూతన దర్శకుడు Rvs నిఖిల్ అద్భుతంగా తెరకెక్కించారు. విజయవంతమైన నిర్మాత రాహుల్ యాదవ్ నక్కా ఈ సినిమాను భారీ ఎత్తున నిర్మించారు. ఈ చిత్రం ఫిబ్రవరి 14న రిలీజ్ కాబోతోంది. ఈ క్రమంలో మంగళవారం నాడు ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మెగాస్టార్ చిరంజీవి ముఖ్య అతిథులుగా విచ్చేశారు. నాగ్ అశ్విన్, అనిల్ రావిపూడి వంటి దర్శకులు ఈ కార్యక్రమంలో సందడి చేశారు. ఈ ఈవెంట్‌లో.. మెగాస్టార్ చిరంజీవి మాట్లాడుతూ .. 'సినిమాను తీయడం ఎంత ముఖ్యం.. మంచి టైంకి రిలీజ్ చేయడం, ప్రమోట్ చేయడం చాలా ముఖ్యం. ఈ మధ్య కాలంలో అనిల్ రావిపూడి సంక్రాంతికి వస్తున్నాం సినిమాను చక్కగా ప్రమోట్ చేశాడు. రాజా రవీంద్ర ఈ బ్రహ్మ ఆనందం సినిమా గురించి చెప్పాడు. హీరోలు దొరకడం లేదు.. ప్రమోషన్స్ కాస్త డల్‌గా ఉన్నాయ్ అని చెప్పాడు. నేను వస్తాను అని వెంటనే బ్రహ్మానందంకు ఫోన్ చేసి చెప్పాను. ప్రతీ దానికి, ప్రతీ చోటా చిరంజీవి కనిపిస్తున్నాడని అంతా అనుకున్నా సరే. నాకున్న ఇమేజ్, గుడ్ విల్ వాడి ఇతర సినిమాల్ని ప్రమోట్ చేస్తాను. నా మిత్రుడు బ్రహ్మానందం గురించి అయితే నేను కచ్చితంగా వస్తాను. చంటబ్బాయ్ పాట షూటింగలో నేను బిజీగా ఉన్నప్పుడు.. ఓ వ్యక్తి విజిల్స్ వేస్తూ నానా హంగామా చేశాడు. అత్తిలి లెక్చరర్ అండి అని జంధ్యాల గారు చెప్పారు. వెంటనే అతడ్ని పిలిచి మాట్లాడాను. మిమిక్రీ కూడా చేస్తాడని తెలిసి సాయంత్రం రమ్మని అన్నాను. అలా ప్రతీ రోజూ సాయంత్రం వచ్చేవాడు. రన్నింగ్ కారెక్టర్ అని జంధ్యాల గారు బ్రహ్మానందంకి పాత్ర ఇచ్చి చాలా ఏడ్పించాడు. అలా మా స్నేహం మొదలైంది. ఇంత టాలెంట్ ఉన్న ఈ వ్యక్తి ఇక్కడే ఉండిపోకూడదని అనుకున్నాను. మద్రాస్‌కు తీసుకెళ్తే ఈ టాలెంట్‌ను అందరూ వాడుకుంటారు అని అనుకున్నాను. బ్రహ్మానందంను ఇంటికి తీసుకెళ్తే నా తమ్ముళ్లు వింతగా చూశారు. నాతో పాటు బ్రహ్మానందంను ప్రతీ చోటకు తీసుకెళ్లేవాడ్ని. బ్రహ్మానందుకు నేను అంబాసిడర్, ఏజెంట్‌ను అయి ప్రమోట్ చేశాను. అలా మొదలైన బ్రహ్మానందం ప్రయాణం నేటికి ఏ స్థాయికి వెళ్లిందో అందరికీ తెలిసిందే. బ్రహ్మానందం తన కొడుకుతో కలిసి చేసిన ఈ బ్రహ్మ ఆనందం మూవీని అందరూ ఆదరించాలి. ఈ మూవీని తీసిన నిఖిల్, నిర్మాత రాహుల్‌కు ఆల్ ది బెస్ట్. రఘు బాబు, వెన్నెల కిషోర్, రాజీవ్ కనకాల వంటి వారు నటించడంతో పరిపూర్ణత చేకూరినట్టు అయింది. ప్రియ, ఐశ్వర్య, దివిజలకు ఆల్ ది బెస్ట్. ఇలాంటి చిత్రాలను ఆదరించండి. ఇలాంటి వేడుకకు నన్ను పిలిచిన నా సోల్ మేట్ బ్రహ్మానందంకు థాంక్స్. ఫిబ్రవరి 14న ఈ చిత్రం పెద్ద హిట్ అవుతుంది. నీకు (బ్రహ్మానందం) పుత్రోత్సాహం కలుగుతుంది. నేను ఎలాగైతే పుత్రోత్సాహాన్ని పొందుతున్నానో.. నువ్వు (బ్రహ్మానందం) కూడా అంతే పుత్రోత్సాహాన్ని పొందుతావు' అని అన్నారు.

బ్రహ్మానందం మాట్లాడుతూ .. 'నిర్మాత రాహుల్‌కు ఎంతో ప్యాషన్ ఉంది. సినిమాను ఎలా తీయాలా? అని నిత్యం ఆలోచిస్తూనే ఉంటాడు. అలాంటి వ్యక్తులతో పని చేయడం నాకు గర్వంగా అనిపిస్తోంది. డైరెక్టర్ నిఖిల్ ప్రారంభంలో నన్ను, రఘుబాబు, రాజీవ్ కనకాల వంటి వాళ్లను చూసి కాస్త తడబడే వాడు. బేవర్స్ తాత, ఎడమెంట్ మనవడు కలిసి చేసే ప్రయాణమే ఈ మూవీ. ఈ కథను నిఖిల్ ఎంతో అద్భుతంగా రాసుకున్నాడు. అంతే అద్భుతంగా తీశాడు. వాలెంటైన్స్ డే సందర్భంగా ఈ మూవీని రిలీజ్ చేస్తున్నాం. తాత, మనవడు మధ్య కూడా ప్రేమ ఉంటుంది. ప్రేమ అనేది అనంతం. వెన్నెల కిషోర్ వద్దకు కథ వెళ్తే.. హీరోగా కాకుండా సైడ్ ఆర్టిస్ట్ పాత్రను ఎంచుకున్నాడు. వెన్నెల కిషోర్ వల్లే రాజా గౌతమ్ ఈ ప్రాజెక్ట్‌లోకి వచ్చాడు. కెమెరామెన్, మ్యూజిక్ డైరెక్టర్ ఈ సినిమాకు పిల్లర్స్‌లా నిలబడ్డారు. ఒక ఈవీవీ గారిని, ఒక ఎస్వీ కృష్ణారెడ్డి గారిని, ఒక రేలంగి గారిని మిక్సిలో వేస్తే అనిల్ రావిపూడి వస్తాడు. కామెడీ పవర్ ఏంటో చూపించిన దర్శకుడు అనిల్ రావిపూడి. నాగ్ అశ్విన్ అందరికీ ఆదర్శప్రాయుడు. కల్కి లాంటి సినిమాను తీసి కూడా ఎంతో ఒదిగి ఉంటాడు. అసలు మనుషులు ఎలా ఉండాలో నాగ్ అశ్విన్ నుంచి తెలుసుకోవాలి. మెగాస్టార్ చిరంజీవి గారి గురించి మాట్లాడే అర్హత నాకు మాత్రమే ఉంది. నాలుగు దశాబ్దాలుగా పరిచయం ఉంది. ఖైదీ సినిమాను చూసి షాక్ అయ్యాను. ఆయన ట్రెండ్ సెట్టర్. ఘరానా మొగుడు వంద రోజుల ఫంక్షన్ గుంటూరులో జరిగింది. ఇసుక పోస్తే రాలనంత జనం వచ్చారు. అదీ ఆయన రేంజ్. బెజవాడ నుంచి గుంటూరు వరకు మేం వెళ్తుంటే.. మాతో పాటు ర్యాలీగా వచ్చారు. అదీ ఆయన స్థాయి. ఆయన కాలు కదిపితే రాష్ట్రం మొత్తం షేక్ అయ్యేది. డ్యాన్స్, ఫైట్స్ అంటే కేవలం చిరంజీవి గారే గుర్తుకు వచ్చేవారు. ఆ తరువాత మా పొట్ట కొడతాడేమో అని అనుకున్నా.

కామెడీ కూడా అద్భుతంగా పండించేవారు. ఆయన ఏది చేసిన అద్భుతం, ఆశ్చర్యం. అందుకే ఆయన్ను కారణ జన్ముడు అని అంటారు. ఆయన చూడని చరిత్రా.. తెలియని చరిత్రా.. ఆయన కింగ్ ఆఫ్ వరల్డ్ ఫిల్మ్. రగులుతోంది మొగలిపొద సాంగ్‌ను చూస్తే ఆయన బాడీ స్ప్రింగులా అనిపిస్తుంది. కొరియోగ్రాఫర్లు సైతం కొత్తగా ఏం చేయించాలా? అని కంగారు పడేవారు. చిరంజీవి గారిని పదే పదే పిలుస్తున్నాను కదా.. బాగుంటుందా? లేదా? అని అనుకున్నాను. రాజా రవీంద్రతో అదే మాట అన్నాను. ఆ మాట చిరంజీవి గారికి చెప్పాడు.

వెంటనే నాకు ఫోన్ చేశాడు. ఏరా.. నన్ను పిలవడానికి వెనుకాముందు ఆడుతున్నావ్ అని అన్నారు. రాజా గౌతమ్ నాకూ బిడ్డ లాంటివాడే.. టైం, డేట్ చెప్పు.. నేను వస్తాను అని అన్నారు. ఆయన నిజంగానే భోళా శంకరుడు. హద్దులు లేనటువంటి వారే చిరంజీవి. నన్ను చేయి పట్టుకుని విమానం ఎక్కించుకుని తీసుకొచ్చారు. ఇప్పుడు నా బిడ్డని ఈ విమానం ఎక్కిస్తున్నారు. ఈ మూవీని చూశాను. చాలా అద్భుతంగా ఉంది. ఫిబ్రవరి 14న ఈ చిత్రం రాబోతోంది' అని అన్నారు.

నాగ్ అశ్విన్ మాట్లాడుతూ .. 'బ్రహ్మ ఆనందం సినిమాకు గెస్టుగా రావడం గౌరవంగా భావిస్తున్నాను. చిరంజీవి గారు, బ్రహ్మానందం గార్లతో స్టేజ్‌ను



పంచుకోవడం ఆనందంగా ఉంది. బ్రహ్మానందం గారితో మరిన్ని సినిమాలు చేయాలని అనుకుంటున్నాను. చిరంజీవి గారితోనూ పని చేసే అవకాశం రావాలని కోరుకుంటున్నాను. రాజా గౌతమ్‌లో చాలా ప్యాషన్ ఉంటుంది. అతనికి ఇంకా రావాల్సిన సక్సెస్, గుర్తింపు రాలేదు. ఈ బ్రహ్మ ఆనందం పెద్ద హిట్ అవుతుంది. టీంకు ఆల్ ది బెస్ట్' అని అన్నారు.

అనిల్ రావిపూడి మాట్లాడుతూ .. 'నిర్మాత రాహుల్ గారు వరుసగా సక్సెస్‌లు సాధిస్తున్నారు. మంచి అభిరుచి ఉన్న నిర్మాత. రాహుల్ గారికి ఆల్ ది బెస్ట్. ఎంత ఎదిగినా, పెరిగినా ఎంతో ఒదిగి ఉంటాడు. ఈ చిత్రంలో నటించిన, పని చేసిన అందరికీ ఆల్ ది బెస్ట్. రాజా గౌతమ్ తనని తాను సొంతంగా ప్రూవ్ చేసుకుంటూ వస్తున్నాడు. ఆయన ఈ మూవీతో పెద్ద హిట్ కొట్టాలని కోరుకుంటున్నాను. కొడుకు సక్సెస్‌తో బ్రహ్మానందం గారి మనసు నిండిపోవాలని అనిపించింది. టీంకు ఆల్ ది బెస్ట్' అని అన్నారు.

రాజా గౌతమ్ మాట్లాడుతూ ..'మా కోసం వచ్చిన మెగాస్టార్ చిరంజీవి గారు, అనిల్ రావిపూడి గారు, నాగ్ అశ్విన్ గారికి థాంక్స్. నాకు చిన్నప్పటి నుంచి హీరో అంటే తెలిసింది చిరంజీవి గారు. ఇంద్రలో వేసిన చిరంజీవి గారు వేసిన స్టెప్‌ని నాన్న ముందుగానే చూశారు. ఇంట్లో మా నాన్న గారు వర్షంలో ఆ స్టెప్పులు వేస్తున్నారు. చిరంజీవి గారు అద్భుతంగా చేశారు అంటూ మా నాన్న గారు ఎంతో ఎగ్జయిటింగ్‌గా చెప్పారు. అన్ని వర్గాల వారిని, వయసుతో సంబంధం లేకుండా అందరినీ ఆకట్టుకునేలా ఉంటుంది. నాకు సపోర్ట్ చేసిన దర్శక, నిర్మాతలకు థాంక్స్. ఫిబ్రవరి 14న మా చిత్రాన్ని అందరూ చూసి సపోర్ట్ చేయండి' అని అన్నారు.

వెన్నెల కిషోర్ మాట్లాడుతూ .. 'మా సినిమా ఈవెంట్ కోసం వచ్చిన మెగాస్టార్ చిరంజీవి గారికి థాంక్స్. బ్రహ్మ ఆనందం సినిమా అద్భుతంగా వచ్చింది. ప్రియ, ఐశ్వర్య, దివిజ ఇలా అందరూ అద్భుతంగా నటించారు. రాజా గౌతమ్ నాకు వారెవ్వా సినిమాతో పరిచయం అయ్యాడు. అప్పటి నుంచి ఇప్పటి వరకు మంచి స్నేహితులుగా మారిపోయాం. బ్రహ్మానందం గురించి చెప్పే స్థాయి నాకు లేదు. ఇందులో రాజీవ్ కనకాల గారు చివరి వరకు ఉంటారు. దాన్ని బట్టి ఈ సినిమాలో ఎలాంటి వయలెన్స్ ఉండదని అర్థం చేసుకోవచ్చు' అని అన్నారు.

దర్శకుడు Rvs నిఖిల్ మాట్లాడుతూ .. 'బ్రహ్మ ఆనందం ఈవెంట్‌కు వచ్చిన మెగాస్టార్ చిరంజీవి గారికి థాంక్స్. ఇంద్ర, శంకర్ దాదా ఎంబీబీఎస్ టైంలో ఫస్ట్ టైం నాకు ట్రాఫిక్ జాం, తొక్కిసలాట అనేవి నాకు తెలిశాయి. చిరంజీవి గారి వల్లే తెలుగు సినిమా పైస్థాయికి వచ్చింది. బ్రహ్మానందం లాంటి గొప్ప నటుడితో నేను సినిమాను చేశాను. ఆయన లేకపోతే ఈ సినిమాను చేసేవాడ్ని కాదు. ఈ మూవీ ఇంత వరకు వచ్చేది కూడా కాదు. వెన్నెల కిషోర్ గారు, రాజీవ్ కనకాల గారు, సంపత్ గారు, రఘు బాబు గారు అద్భుతంగా నటించారు. రాజా గౌతమ్ గారు ఎక్స్‌ట్రీమ్ లెవెల్లో నటించారు. రాహుల్ గారు నాకు ఈ ప్రయాణంలో ఎప్పుడూ అండగా నిలబడ్డారు. నాకు సపోర్ట్ చేసిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్' అని అన్నారు.

నిర్మాత రాహుల్ యాదవ్ నక్కా మాట్లాడుతూ.. 'మెగాస్టార్ చిరంజీవి గారిని ఇంత దగ్గరి నుంచి చూస్తానని అనుకోలేదు. మా కోసం వచ్చిన నాగ్ అశ్విన్ గారు, అనిల్ రావిపూడి గారికి థాంక్స్. ఈ కథను బ్రహ్మానందం గారు ఓకే చెబితేనే చేద్దామని అనుకున్నాను. ఆయనకు కథను చెప్పాం. ఓకే అన్నారు. బ్రహ్మ ఆనందం అనే టైటిల్‌తో బ్రహ్మానందం గారితో సినిమా అనేది చాలా పెద్ద బాధ్యత అనిపించింది. రాజా గౌతమ్, వెన్నెల కిషోర్ గారు ఎంతగానో సపోర్ట్ చేశారు. నిఖిల్ ఈ మూవీని అద్భుతంగా తెరకెక్కించారు. బ్రహ్మానందం కోసం థియేటర్‌కు వస్తారు.. కానీ రాజా గౌతమ్‌ను ఇంటికి తీసుకెళ్తారు' అని అన్నారు.

మ్యూజిక్ డైరెక్టర్ శాండిల్య మాట్లాడుతూ.. 'బ్రహ్మ ఆనందం వంటి సినిమాలో నాకు ఛాన్స్ ఇచ్చిన రాహుల్ గారికి థాంక్స్. నాం టీం వల్లే మంచి అవుట్ పుట్ వచ్చింది. అమ్మ, అమ్మమ్మ సపోర్ట్ వల్లే ఈ స్థాయికి వచ్చాను' అని అన్నారు. ఆర్ట్ డైరెక్టర్ క్రాంతి ప్రియం మాట్లాడుతూ.. 'స్వధర్మ్ నాకు హోం బ్యానర్ లాంటిది. బ్రహ్మ ఆనందం చిత్రంలో నాకు అవకాశం ఇచ్చిన రాహుల్ గారికి థాంక్స్' అని అన్నారు. ప్రియా వడ్లమాని మాట్లాడుతూ.. 'మెగాస్టార్ చిరంజీవి గారిని ఇలా చూస్తుండటం ఆనందంగా ఉంది. బ్రహ్మానందం గారితో వీరాంజనేయులు విహారయాత్రను చేశాను. మళ్లీ ఆయనతో నటించడం ఆనందంగా ఉంది. నాకు తార లాంటి మంచి పాత్రను ఇచ్చిన దర్శక, నిర్మాతలకు థాంక్స్. గౌతమ్ గారికి ఇది గొప్ప ఆరంభం అవుతుంది. వెన్నెల కిషోర్ గారి రూపంలో నాకు మంచి స్నేహితుడు దొరికారు. దివిజ, ఐశ్వర్యలతో కలిసి నటించడం ఆనందంగా ఉంది. ఫిబ్రవరి 14న మా చిత్రం రాబోతోంది. అందరూ చూడండి' అని అన్నారు. ఐశ్వర్య మాట్లాడుతూ.. 'మా కోసం వచ్చిన చిరంజీవి గారు, అనిల్ రావిపూడి గారు, నాగ్ అశ్విన్ గార్లకు థాంక్స్. ఈ రోజు ఇలా స్టేజ్ మీద ఉన్నందుకు ఆనందంగా ఉంది. నాకు అవకాశం ఇచ్చిన దర్శక, నిర్మాతలకు థాంక్స్. ఫిబ్రవరి 14న మా చిత్రం రాబోతోంది. అందరూ చూడండి' అని అన్నారు. దివిజ మాట్లాడుతూ.. 'మెగాస్టార్ చిరంజీవి గారు మా కోసం రావడం ఆనందంగా ఉంది. మాకు సపోర్ట్ చేసిన అనిల్ రావిపూడి గారు, నాగ్ అశ్విన్ గార్లకు థాంక్స్. బ్రహ్మానందం గారి లాంటి పెద్ద ఆర్టిస్ట్ నాకు ఎంతో కంఫర్ట్ ఇచ్చారు. కిషోర్ సర్ టైమింగ్‌ను పట్టుకోవడం కష్టం. గౌతమ్ గారికి ఇది కం బ్యాక్ అవుతుంది. నాకు అవకాశం ఇచ్చిన దర్శక, నిర్మాతలకు థాంక్స్' అని అన్నారు.

# 'తల' మూవీ బిగ్గెస్ట్ హిట్ అవుతుంది

## – ప్రీ రిలీజ్ ఈవెంట్ లో మూవీపై ప్రశంసలు కురిపించిన గెస్ట్ లు

దీపా ఆర్ట్స్ బ్యానర్ పై శ్రీనివాస్ గౌడ్ నిర్మాణంలో అమ్మ రాజశేఖర్ దర్శకత్వం వహించిన సినిమా'తల'. అమ్మ రాజశేఖర్ తనయుడు అమ్మ రాగిన్ రాజ్ ఈ చిత్రంతో హీరోగా పరిచయం అవుతున్నాడు. అంకిత నస్కర్ హీరోయిన్. రోహిత్, ఎస్తేర్ నోరన్హ,ముక్కు అవినాష్, సత్యం రాజేష్, అజయ్, విజ్జి చంద్రశేఖర్, రాజీవ్ కనకాల, ఇంద్రజ ఇతర కీలక పాత్రల్లో నటించారు. శ్యామ్ కే నాయుడు సినిమాటోగ్రఫీ అందించిన ఈ చిత్రానికి ధర్మతేజ సంగీత దర్శకుడు. ఈ నెల 14న విడుదల కాబోతోన్న తల మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా వచ్చిన.. దర్శకుడు వివిన్ ఆదిత్య మాట్లాడుతూ.. "పాత తరంలో తల తాకట్టుపెట్టైనా పిల్లలన ప్రయోజనకులను చేయాలంటారు. అమ్మ రాజశేఖర్ మాస్టర్ తల పెట్టి కొడుకును మంచి హీరోను చేశాడు. టైటిల్ తల అన్నప్పుడు తమిళ్ లో తల అంటే వేరే అర్థం కదా అంటే కాదు తెలుగులో తల అనే అర్థం అన్నారు. గ్లింప్స్ బావున్నాయి. రాగిన్ రాజ్ బాగా ఆకట్టుకున్నాడు. మంచి ఫ్యూచర్ ఉందని అర్థం అవుతుంది. తెలిసిన ఆర్టిస్ట్ లున్నారు. మ్యూజిక్ డైరెక్టర్ ధర్మతేజగారు పాటలు ఎక్స్ లైంట్ గా చేశారు. ఈ 14న విడుదల కాబోతోన్న ఈ మూవీ సూపర్ సక్సెస్ కావాలని కోరుకుంటున్నా.." అన్నారు. నటుడు ప్రభాకర్ మాట్లాడుతూ.. " తల సినిమా ఫిబ్రవరి 14న థియేటర్స్ లో విడుదలవుతోంది. ఈ చిత్రాన్ని పెద్ద హిట్ చేసి మీ అందరూ మా అమ్మ రాజశేఖర్ ఫ్యామిలీకి, అమ్మ రాగిన్ కు మంచి గిఫ్ట్ ఇవ్వాలని, రాగిన్ కల నిజం కావాలని కోరుకుంటున్నాను. ఈ సినిమా తల సినిమా తర్వాత అమ్మ రాజశేఖర్ గారు మీరు తలెత్తుకుని తిరగాలని కోరుకుంటున్నాను. అమ్మా నాన్నను ఎలా మర్చిపోరో.. తెలుగు ప్రేక్షకులు రాజశేఖర్ గారిని అలా మర్చిపోరు. మీరెప్పుడూ మా ఫ్యామిలీస్ తో ఉంటారు. ఎన్నో షోస్ లో మీ జడ్జిమెంట్ ద్వారా, బిగ్ బాస్ ద్వారా అందరికీ గుర్తుంటారు.నేనూ మా అబ్బాయిని హీరోగా పరిచయం చేశాను. ఈ సినిమా మా అబ్బాయి సినిమా కంటే పెద్ద విజయం సాధించి మీరు ముందంజలో ఉండాలని కోరుకుంటూ ఆల్ ద బెస్ట్.. "అన్నారు. నటుడు రోహిత్ మాట్లాడుతూ.." ఈ 14న సినిమా విడుదలవుతోంది. మీరంతా థియేటర్స్ కు వచ్చి సినిమా చూడాలి. ఈ మూవీలో అన్ని ఎమోషన్స్ ఉన్నాయి. ఖచ్చితంగా మీ అందరికీ నచ్చుతుంది.ఎస్తేర్ గారితో కాంబినేషన్ అద్భుతంగా ఉంటుంది.హీరోయిన్ బెంగాలీ అయినా తెలుగులో డైలాగ్స్ చెప్పింది బాగా నటించింది. హీరో రాగిన్ ను చూస్తే నా పాత జ్ఞాపకాలు గుర్తొచ్చాయి. సినిమా బావుంది కాబట్టి మీరు రాగిన్ ను ఖచ్చితంగా ఆదరిస్తారు.." అన్నాడు. నటి విజి చంద్రశేఖర్ మాట్లాడుతూ.. " అమ్మ రాజశేఖర్ తో నాకు అస్సలు పరిచయమే లేదు. ఓ సారి ఫోన్ చేసి ఈ పాత్ర గురించి చెప్పారు. నాకు క్యారెక్టర్ నచ్చితేనే చేస్తాను. నా కొడుకు కోసం నేను చేసిన సినిమా ఇది అన్నప్పుడు నేను ఓకే చెప్పాను. ఇంతమంది ఉండగా నన్ను సెలెక్ట్ చేసినందుకు థ్యాంక్స చెబుతున్నాను. హీరో రాగిన్ ఈ సినిమాకు బిగ్ ఎసెట్. రాగిన్ ను నేను ట్రిపుల్ ఆర్ అని చెబుతాను. ఫస్ట్ పిక్చర్ అయినా బాగా నటించాడు. మీరంతా ఈ సినిమాను థియేటర్స్ లో చూసి పెద్ద హిట్ అందిస్తారని కోరుకుంటున్నాను.." అన్నారు. సీనియర్ ప్రొడ్యూసర్ తుమ్మలపల్లి రామసత్యనారాయణ మాట్లాడుతూ.. "2013 నుంచి అమ్మ రాజశేఖర్ తో మంచి రిలేషన్ ఉంది.అతను కథలను కొత్తగా చెబుతాడు. ఈ మూవీ ట్రైలర్ చూస్తుంటే హీరోలో రవితేజ కనిపిస్తున్నాడు. ఈ మూవీతో రాగిన్ రూపంలో మరో కొత్త ఆణిముత్యం దొరుకుతాడు అని చెబుతున్నాను. రాజశేఖర్ కష్టం, శ్రీనివాస్ గారి నమ్మకం నిజమై ఈ సినిమా సూపర్ హిట్ కావాలని కోరుకుంటూ టీమ్ కు అభినందనలు" అని



చెప్పారు. నిర్మాత, డిస్ట్రిబ్యూటర్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.."అందరికీ నమస్కారం.. తల మూవీతో మునుపటి అమ్మ రాజశేఖర్ ను చూస్తారు. ఈ కథ నాకు చాలా బాగా నచ్చింది. అతను చెప్పినదానికంటే ఇంకా బెటర్ గా తీశారు. తన కొడుకును హీరోగా నిలబెట్టాలన్న కసి కనిపించింది. రాగిన్ రాజ్ చాలా అనుభవం ఉన్న నటుడులా కనిపించాడు. తప్పకుండా పెద్ద హీరో అవుతాడు. ఇవాళ నాకోసం వచ్చిన మిత్రులందరికీ థ్యాంక్స్ చెబుతున్నాను. ఈ 14న రిలీజ్ అవుతున్న తల అన్ని రకాల ఎమోషన్స్ తో మీ అందరినీ ఖచ్చితంగా ఎంటర్టైన్ చేస్తుంది.." అన్నారు.

నటి ఎస్తేర్ మాట్లాడుతూ " ఈ కథ చాలా బావుంది. రాగిన్ రాజ్ కు మంచి డెబ్యూ అవుతుంది. అమ్మ రాజశేఖర్ గారు ఇతరుల ఫేమ్ ను వాడుకోవాలనుకోలేదు. అందరికీ గుర్తింపు వచ్చే పాత్రలే రాసుకున్నారు. ఎవరికి తగ్గ పాత్రవారికి ఇచ్చాడు. అందరూ హైలెట్ అయ్యేలా చేశారు. ఇది ఇండస్ట్రీలో రేర్ గా కనిపించే లక్షణం. నా పాత్ర నాకే ఛాలెంజింగ్ గా ఉంది. రోహిత్ గారితో వర్క్ చేయడం బావుంది.తల నాకు మంచి జాబ్ శాటిస్ఫాక్షన్ ఇచ్చిన సినిమా. ఈ సినిమా పెద్ద విజయం సాధించాలని అందరికీ మంచి పేరు రావాలని కోరుకుంటున్నాను.." అన్నారు. తల హీరో రాగిన్ రాజ్ మాట్లాడుతూ.. "తల కథ మా నాన్న నాకు రెండేళ్ల క్రితం చెప్పారు. ఆ కథ నుంచి మీ ముందు కొత్త యాక్టర్ గా పరిచయం అవుతున్నాను. నాకు మీ అందరి ఆశీర్వాదాలు కావాలి.ఈ సినిమా కోసం మేమంతా చాలా కష్టపడ్డాం. 14న ఈ చిత్రాన్ని అందరూ చూడండి. ఈ మూవీకి మా నాన్న స్ట్రాంగ్ పిల్లర్ గా ఉన్నారు. నేను కొత్తవాడిని అని అందరూ నాకు చాలా నేర్పించారు. యాక్షన్ సీక్వెన్స్ లలో చాలా దెబ్బలు తగిలాయి.ఈ కథ చూస్తే నా వయసు 18యేళ్లు. ఆ వయసు అబ్బాయి అమ్మ సెంటిమెంట్ తో ఏ లెవల్ కు వెళతాడు అనేది మెయిన్ ప్లాట్. దీంతో పాటు యాక్షన్, రొమాన్స్ అన్ని అంశాలూ ఉన్నాయి. అందరూ ఈ చిత్రాన్ని చూస్తే అమ్మ రాజశేఖర్ ఈజ్ బ్యాక్ అంటారు.." అన్నాడు. దర్శకుడు అమ్మ రాజశేఖర్ మాట్లాడుతూ.. " మూడు నాలుగు నెలలుగా స్ట్రెస్ గా ఉన్నాను. అయినా చాలా హ్యాపీగా ఉన్నాను. ఇది నాకు ఛాలెంజింగ్ మూవీ. లైఫ్ లో చాలా స్ట్రగుల్ చూశాను. ఆ టైమ్ లో అమ్మ రాజశేఖర్ కు ఏమైంది అన్ని ప్రశ్నించిన అందరికీ ఈ మూవీతో సమాధానం చెబుతాను. నాలాగే నా కొడుకు రాగిన్ రాజ్ ను కూడా ఆశీర్వదించాలి. హిట్ తరవాత అందరి గురించి మాట్లాడతాను. శ్రీనివాస్ గౌడ్ గారి చేసిన సపోర్ట్ లైఫ్ లాంగ్ మర్చిపోను. మీ లాంటి మంచి వారి కోసమైనా ఈ సినిమా హిట్ కావాలి. 14న విడుదలవుతోన్న తల చిత్రాన్ని మీరంతా చూసి సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను.." అన్నారు.

# జూబ్లీహిల్స్ లో మయుక సిల్వర్ జ్యూయలరీ ప్రారంభం..

★ గోల్డ్ కి విపరీతంగా రేటు పెరగడంతో సిల్వర్ జ్యూయలరీ కి పెరిగిన డిమాండ్ ..అభిజిత్

★ లక్ష రూపాయల సిల్వర్ జ్యూయలరీ కొనుగోలుపై డైమండ్ రింగ్ ఫ్రీ...

హైదరాబాద్: ప్రీమియం సిల్వర్ జ్యువెలరీ నగరంలో పేరుగాంచిన మయుక సిల్వర్ జ్యువెలరీ తన లేటెస్ట్ కలెక్షన్ మరియు తెలంగాణ లో తన



మూడవ స్టోర్ ను జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 10 లో ప్రారంభించారు. వెండి ఆభరణాల ఔత్సాహికుల అవసరాలను తీర్చే మయుక సిల్వర్ జ్యువెలరీ అతి తక్కువ కాలంలోనే మార్కెట్లో నమ్మకమైన బ్రాండ్గా స్థిరపడింది. 92.5 ప్రీమియం వెండి సేకరణ మయుక సిల్వర్ జ్యువెలరీ ఇప్పటికే వినియోగదారుల మధ్య ప్రాచుర్యం పొందింది. ప్రీమియం వెండి ఆభరణాల యొక్క అద్భుతమైన శ్రేణి, ఇది క్లిష్టమైన నమూనాలను మరియు అసాధారణమైన నైపుణ్యాన్ని ప్రదర్శిస్తుంది. వెండి ఆభరణాలను సామాజిక స్థాయితో సంబంధం లేకుండా అందరికీ అందుబాటు ధరల్లో అందించాలన్నదే ప్రధాన లక్ష్యం. ఈ సేకరణలో అని అకేషన్స్ కి లేటెస్ట్ కలెక్షన్స్ తో పాటు రింగులు, చెవిపోగులు, నెక్లెస్లు, మరియు చాలా వెండి ఆభరణాలు ఉన్నాయి, అన్ని ప్రీమియం 1205 వెండితో తయారు చేయబడ్డాయి. సొగసైన, అందం మరియు ఆకర్షణ యొక్క సారాంశం ప్రతిబింబించేలా ప్రతి ఆభరణం ప్రత్యేకంగా రూపొందించ బ డింది. మేనేజింగ్ డైరెక్టర్ అభిజిత్ మాట్లాడుతూ నాణ్యత మరియు కస్టమర్ సంతృప్తి పట్ల బ్రాండ్ యొక్క నిబద్ధతను మరియు డిజైనర్ ఆభరణాలను అందరికీ అందుబాటులో ఉండేలా విధంగా మయూకా సిల్వర్ జ్యువెలరీ ఈ ప్రత్యేకమైన స్టోర్ ను ప్రారంభించింది, ఇక్కడ వచ్చే కస్టమర్స్ కి లగ్జరీ ఫీల్ ను కలుగుతుంది అని తెలిపారు.కస్టమర్ల కోసం మయుక సిల్వర్ జ్యువెలరీ ఉత్తేజకరమైన ఆఫర్లను ఫిబ్రవరి 28 వరకు ప్రవేశపెట్టింది..

100000 రూపాయల కొనుగోలుపై: డైమండ్ రింగ్ ఫ్రీ

రూ .50000 కొనుగోలుపై: వాచ్ పొందండి.

రూ .25000 కొనుగోలుపై: బంగారు ఫోటో ఫ్రేమ్ పొందండి.

# అమెజాన్ ప్రైమ్స్ లోకి "రాజు గారి అమ్మాయి నాయుడు గారి అబ్బాయి"

ఓటీటీలో ఎక్కువ ఆదరణ పొందుతున్న జానర్స్ క్రైమ్ సస్పెన్స్ థ్రిల్లర్స్ అన్న విషయం అందరికి తెలిసిందే. అందుకే "రాజు గారి అమ్మాయి నాయుడు గారి అబ్బాయి" సినిమాపై ఓటీటీ ప్రేక్షకులకు అంతగా అభిమానం ఏర్పడింది. ఎట్టకేలకు ఈ సినిమా అమెజాన్ ప్రైమ్స్ లో అందుబాటులోకి రావడంతో సంతోషం.

తన్విక, మోక్షిక క్రియేషన్స్ బానర్ పై రాజేష్ గురజాపోలు నిర్మించిన చిత్రం 'రాజుగారి అమ్మాయి నాయుడు గారి అబ్బాయి'. సత్యరాజ్ కుంపట్ల దర్శకత్వంలో క్రైమ్ థ్రిల్లర్ డ్రామాగా తెరకెక్కిన ఈ చిత్రం థియేటర్లో విడుదలై ప్రేక్షకుల నుంచి మంచి స్పందనను రాబట్టింది. తాజాగా ఫిబ్రవరి 12 నుంచి అమెజాన్ ప్రైమ్ వీడియోస్ ఓటీటీ ప్లాట్ ఫామ్ లో స్ట్రీమింగ్ అవుతుంది. ఇలాంటి పెద్ద ఓటీటీ ప్లాట్ ఫామ్ లో నిమా స్ట్రీమింగ్ అవుతుంది అంటేనే అర్థం చేసుకోవచ్చు సినిమాలో ఎలాంటి కంటెంట్ ఉందో.


కథ విషయానికి వస్తే.. పల్లెటూరులో జరిగే కథ ఇది. నాయుడు గారి అబ్బాయి కర్ణ(రవితేజ నున్న) ఊరిలో జులై గా తిరిగే కుర్రాడు. అదే ఊర్లో రాజు గారి అమ్మాయి అను(నేహా జురెల్ )ను ఇష్టపడుతాడు. ఇద్దరి లవ్ జర్నీలో ఒకరోజు అనుకు ఫిజికల్ గా దగ్గర అవ్వాలి అనుకుంటాడు. దానికి అను తిరస్కరిస్తుంది. దాంతో ఇద్దరి మధ్య గొడవ జరుగుతుంది. ఆ తర్వాతి రోజు అను శవమై కనిపిస్తుంది. ఆ మర్డర్ కు కర్ణకు ఏంటి సంబంధం? అనును చంపింది ఎవరు? తన మరణానికి కర్ణ స్నేహితులకు ఏంటి సంబంధం? కర్ణ తండ్రి నాగినీడు పాత్ర ఏంటి? మర్డర్ మిస్టరీని ఇన్వెస్ట్ గేట్ ఎలా సాగుతుంది? ఇంతకీ అను చనిపోయిందా లేదా చివరికి ఏమైంది? అనేది రాజు గారి అమ్మాయి నాయుడు గారి అబ్బాయి సినిమా.

అన్ని భావోద్వేగాలతో సాగే ఈ సినిమాలో ముఖ్యంగా ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ డ్రామాగా సాగుతోంది. ఆద్యాంతం ప్రేక్షకుడిని కట్టుపడేసేలా ప్రతి సన్నివేశం అద్భుతంగా ఉంటుంది. ఈ ఇన్వెస్టిగేషన్లో ఊహించని రహస్యాలు, మలుపులు ఊపిరి బిగపట్టేలా చేస్తాయి. ముఖ్యగా హీరో రవితేజ నున్న యాక్టింగ్ చాలా బాగుంటుంది. ఎక్కడ నటించాడు అన్న ఫీల్ రాదు.

చాలా సహజంగా చేశారు. హీరోయిన్ నేహా జురెల్ ప్రతీ సన్నివేశంలో ప్రేక్షకుడి చూపు తన నుంచి తిప్పుకోకుండా నటించింది. తన పాత్రకు ప్రాణం పోసింది. క్యారెక్టర్ ఆర్టిస్టులు నాగినీడు, జబర్దస్త్ బాబి, జబర్దస్త్ అశోక్, ప్రమోదిని తమ పాత్రల మేర ఆకట్టుకున్నారు. సినిమాకు టెక్నికల్ అంశాలు అద్భుతంగా తోడయ్యాయి. మ్యూజిక్, సౌండ్



మిక్సింగ్, బీజీఎమ్ సినిమాకు హైలెట్. సినిమాటోగ్రఫీ అబ్బురపరుస్తుంది. అలాగే దర్శకుడు సత్య రాజ్ కుంపట్ల ప్రతీ ఫ్రేమ్ లో తన ప్రతిభ కనబరిచారు. నిర్మాణ విలువలు చాలా బాగున్నాయి. థియేటర్ లో మిస్ అయిన వారు కచ్చితంగా ఓటీటీలో అద్భుతమై థ్రిల్ ను ఫీల్ అవుతారు.



# విజయ్ దేవరకొండ 'కింగ్‌డమ్' టైటిల్..

## అంచనాలు రెట్టింపు చేసిన టీజర్!

## – మే 30, 2025 న ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో 'కింగ్‌డమ్' విడుదల

యువ సంచలనం విజయ దేవరకొండ కథానాయకుడిగా ప్రతిభగల దర్శకుడు గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో రూపొందుతోన్న చిత్రంపై సినీ ప్రియులతో పాటు, సాధారణ ప్రేక్షకులలోనూ భారీ అంచనాలు నెలకొన్నాయి. 'VD12' అనే వర్కింగ్ టైటిల్ తో తెరకెక్కుతోన్న ఈ చిత్రానికి 'కింగ్‌డమ్' అనే శక్తివంతమైన టైటిల్ ను ఖరారు చేసినట్లు తాజాగా నిర్మాతలు అధికారికంగా ప్రకటించారు.

టైటిల్ తో పాటు బుధవారం నాడు టీజర్ ను కూడా ఆవిష్కరించారు నిర్మాతలు. 'కింగ్‌డమ్' టీజర్ అద్భుతంగా ఉంది. అదిరిపోయే యాక్షన్ సన్నివేశాలు, కట్టిపడేసే భావోద్వేగాలతో థియేటర్లలో ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని అందించే యాక్షన్ డ్రామాగా 'కింగ్‌డమ్' రూపొందుతోందని టీజర్ తో స్పష్టం చేశారు. ఈ ఇంటెన్స్ టీజర్ తో సినిమాపై అంచనాలు రెట్టింపు అయ్యాయి. 'కింగ్‌డమ్' టీజర్ తెలుగు వెర్షన్‌కి జూనియర్ ఎన్టీఆర్, తమిళ వెర్షన్‌కి సూర్య, హిందీ వెర్షన్‌కి రణబీర్ కపూర్ వాయిస్ ఓవర్ అందించారు. ఈ ముగ్గురు స్టార్లు తమ గొంతుతో రోమాలు నిక్కబొడుచుకునేలా చేసి, టీజర్‌ను మరో స్థాయికి తీసుకువెళ్లారు. 'కింగ్‌డమ్' చిత్రానికి విజయ్ దేవరకొండ ప్రాణం పెట్టి పనిచేస్తున్నారు. సినిమాని వేరే స్థాయికి తీసుకొని వెళ్ళడానికి తన వైపు నుంచి నూటికి నూరు శాతం కృషి చేస్తున్నారు. విజయ్ సినిమాకి సంబంధించిన ఏదైనా అప్డేట్ వస్తే, దేశవ్యాప్తంగా సినీ ప్రియుల దృష్టి ఉండటం సహజం. 'కింగ్‌డమ్' టీజర్ విడుదల తేదీ ప్రకటన వచ్చిన దగ్గర నుంచి, ఈ టీజర్ ఎప్పుడెప్పుడు వస్తుందా అని దేశవ్యాప్తంగా అందరూ ఎదురుచూశారు. ఆ అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా టీజర్ కట్టిపడేసింది. విజయ్ తన స్టార్‌డమ్‌కి తగిన సరైన కథ వస్తే.. ఏం చేయగలరో కేవలం టీజర్ తోనే రుజువు చేశారు. 'జెర్సీ' వంటి కల్ట్ క్లాసిక్ తర్వాత గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న చిత్రమిది. ఈ సినిమాలో విజయ్ దేవరకొండను పూర్తిగా సరికొత్త అవతార్‌లో చూపిస్తున్నారు. 'కింగ్ డమ్' టీజర్ విజయ్ అభిమానులను సంతృప్తి పరచడమే కాకుండా, సాధారణ ప్రేక్షకులలోనూ సినిమా చూడాలనే ఆసక్తిని మరింత పెంచింది.సంగీత సంచలనం అనిరుధ్ రవిచందర్ తనదైన నేపథ్య సంగీతంతో మరోసారి కట్టిపడేశారు. టీజర్ లో విజయ్ పాత్రను దర్శకుడు చూపించిన తీరు, దానిని తన సంగీతంతో అనిరుధ్ మరో స్థాయికి తీసుకువెళ్లిన తీరు అద్భుతం. ఛాయాగ్రాహకులు జోమోన్ టి. జాన్, గిరీష్ గంగాధరన్ తమ కెమెరా పనితనంతో చిత్రానికి మరింత అందం తీసుకు రాబోతున్నారు. ఈ సినిమాకి ఎడిటర్ గా నవీన్ నూలి, కళా దర్శకుడిగా అవినాష్ కొల్లా వ్యవహరిస్తున్నారు.వరుస ఘన విజయాలను సొంతం చేసుకుంటున్న ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని భారీస్థాయిలో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పిస్తోంది. 2025, మే 30వ తేదీన ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో 'కింగ్‌డమ్' విడుదల కానుంది. ఇప్పటికే ఈ సినిమాపై అంచనాలు ఆకాశాన్ని తాకాయి. విడుదల తర్వాత ఈ చిత్రం బాక్సాఫీస్ దగ్గర సరికొత్త సంచలనాలు సృష్టించి, ఘన విజయం సాధిస్తుందని నిర్మాతలు నమ్మకంగా ఉన్నారు. సినిమాకి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో వెల్లడి కానున్నాయి.

Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756